
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 168, పేజీలు : 12 వెల : 6.50


తమిళ మంత్రి, ఎంపి కుమారుని ఇళ్లలో ఇడి తనిఖీలు

మణిపూర్‌లో మళ్లీ కాల్పులు: ఇద్దరు మృతి

9లో



సోమవారం బెంగళూరులో జరిగిన విపక్ష కూటమి సమావేశంలో పాల్గొన్న నేతలు

# ఎన్డీయేను ఓడిస్తాం

అది మా ఏకైక లక్ష్యం

విపక్షనేతల రెండో విడత భేటీకి 50 మంది నేతలు హాజరు

విందు భేటీలో అభిప్రాయ భేదాలకు పరిష్కారం

**బెంగళూరు, జులై 17:** విపక్షాల ఉమ్మడి కార్యాచరణ ప్రధాన అజెండాగా బెంగళూరులో రెండో విడత విపక్ష ఐక్యకూటమి సమావేశం ప్రారంభం అయింది. రెండురోజులపాటు జరిగే ఈ సమావేశానికి సుమారు 26 పార్టీలనుంచి 50 మందివరకూ నాయకులు హాజరయ్యారు. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు సైతం బెంగళూరు సమావేశానికి రావడం పార్టీపరంగా అత్యంత ప్రాధాన్య ≫2

## నేటి ఎన్డీయే సమావేశానికి 38 పార్టీలు

2లో

# గణనీయంగా పెరిగిన ఆదాయం

గత యేడాదితో పోల్చితే 23.74 శాతం వృద్ధి

మైనస్ 5.28 శాతం లిక్కర్ అమ్మకాలు

రాష్ట్రానికి ఆదాయాన్నిచ్చే శాఖలపై సమీక్షించిన సిఎం జగన్



**విజయవాడ,జులై17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఆయా విభాగాల పరిధిలో ఆదాయాలు గణనీయంగా పెరిగాయని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. గతంలో ఆదాయాల పరంగా ఉన్న లీకేజీలను అరికట్టడం వలనే ఇది సాధ్యమైందన్నారు. పారదర్శక విధానాలు, మన ప్రభుత్వం తీసుకుని వచ్చిన సంస్కరణలు కూడా ఆదాయాన్ని పెంచాయన్నారు. రవాణారంగంలో సంస్కరణలు అవసరమన్నారు.ఈ రంగంలో ఆదాయ వృద్ధి పెరగాలన్నారు.ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలపై అధ్యయనం జరగాలన్నారు. వాహనాలపై పన్నుల విషయంలో కొత్త విధానాలను అన్వేషించాలన్నారు.ఇవి కొనుగోలుదారులను ప్రోత్సహించే దిశలో ఉండాలన్నారు.ఆదాయ అర్జనలపై ఈ ఆర్థికసంవత్సరంలో గత మూడు నెలల ప్రగతిపై సీఎం సోమవారం తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో గత నెలవరకు 91శాతం లక్ష్యం చేరిన జీఎస్టీ పన్నుల వసూళ్ళు చేసిన అధికారుల పనితీరు ప్రశంసనీయమన్నారు.జూన్ వరకు రూ.7,653.15కోట్లు జీఎస్టీ పన్నులు వసూళ్ళు అయ్యాయని అధికారులు సీఎంకు సమావేశంలో వివరించారు. గత యేడాదితో పోలిస్తే ఇదేకాలంలో 23.74శాతం జీఎస్టీ వసూళ్ళు పెరిగాయని అధికారులు సీఎం కు వివరించారు.ఈ వృద్ధిపెంచాలని కోరారు. రాష్ట్రంలో మద్యం వినియోగాన్ని బాగా తగ్గించాలన్నారు.నాటు సారా అనే మాట రాకూడదన్నారు.నాటు సారా తయారీ చేస్తున్న కుటుంబాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలు చూపాలన్నారు. ఆయా కార్యక్రమం కింద రూ.16.17 కోట్లు ఇప్పటికే వారి సంక్షేమం కోసం పంపిణీచేసామని అధికారులు సిఎంకు వివ రించారు. వారందరు ఇతర జీవనోపాధి రంగాల్లో ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమాలు నిరంతం కొనసాగించాలన్నారు. ఆయా గ్రామాల్లో నాటుసారా తయారు చేస్తున్న వారిలో చైతన్యం కలిగించాలన్నారు. రీ సర్వే పూర్తి చేసుకున్న గ్రామాల్లో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభఅయ్యాయని అధికారులు సిఎంకు వివ ≫2



సభా హక్కుల కమిటీ

# చైర్మన్‌గా భూమన

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ సభా హక్కుల కమిటీ చైర్మన్‌గా తిరుపతి శాసనసభ్యులు,టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి నియమితులయ్యారు.ఆ మేరకు ఉత్తర్వులు సోమవారం జారీ అయ్యాయి.కరుణాకర్ రెడ్డి వైకాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులు,ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అత్యంతసన్నిహితులు.స్వతహా అభ్యుదయభావాలున్నవ్యక్తి కరుణాకరరెడ్డికి సీఎం జగన్ మలిదశ మంత్రివర్గ విస్తరణలో ≫2

# రాష్ట్ర హక్కులు కాపాడలేని వైఎస్సార్సీ

ఎపిలో విధ్వంసకర పాలనపై పార్లమెంట్‌లో గళమెత్తండి

పోలవరంపై ప్రభుత్వ తప్పిదాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లండి

టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చంద్రబాబు



సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో పార్టీ ఎంపీలతో సమావేశమైన టిడిపి అధినేత చంద్రబాబు

**అమరావతి, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** విభజన చట్టం హామీల అమలు ద్వారా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. 10ఏళ్ల రాష్ట్ర విభజన చట్ట కాలపరిమితి మరికొద్ది నెలల్లో ముగుస్తున్నా, వైకాపా ప్రభుత్వం రాష్ట్రహక్కులు కాపాడలేకపోయిందన్నారు. ఈనెల 20వ తేదీ నుంచి పార్లమెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో పార్టీ ఎంపీలతోచంద్రబాబునాయుడు హైదరాబాద్‌లోని తన నివాసంలో సమావేశమయ్యారు. 31మంది ఎంపిలు ఉండి, కేంద్రం నుంచి రాష్ట్రానికి వీళ్లుఏంసాధించారో ప్రజలకు చెప్పాలన్నారు. ప్రత్యేక హోదాతెస్తానని ఊరూరాతిగిరి ఓట్లువేయుంచుకున్న జగన్‌రెడ్డి ≫2



# జనసేనతో బిజెపి పొత్తు

పార్టీ జాతీయ ఒబిసి అధ్యక్షుడు లక్ష్మణ్

**రేణిగుంట, జూలై 17 ప్రభాతవార్త:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ జనసేనతో పొత్తు పెట్టుకుంటుందని బీజేపీ జాతీయ ఓబీసీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు బీజేపీ ఎన్నికల కమిటీ సభ్యులు డా. కె.లక్ష్మణ్ అన్నారు. తిరుపతి పర్యటనలో భాగంగా సోమవారం రేణిగుంట చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో కాషాయదళం ఘనంగా స్వాగతం పలికింది. పలువురు బీజేపీ నేతలు ఆయనకు పూలమాలలు వేసి శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. విమానాశ్రయ పోర్టు కోలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ జనసేనతో పొత్తు పెట్టుకుంటుందన్నారు. బీజేపీ పార్టీని దక్షిణాది రాష్ట్రాల్లో బలోపేతం చేయడానికి ప్రధాన మంత్రి మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారన్నారు. అందులో భాగంగా సంస్థాగత మార్పులో ≫2







సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము, తదితరులు

# ఎన్డీయేను ఓడిస్తాం

తను సంతరించుకుంది. నిరుద్యోగం, ఉమ్మడి శిక్షాస్మృతి, మణిపూర్ హింస, వంటి అంశాలపై చర్చించడంతోపాటు 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించడం ఏకైక లక్ష్యంగా ఈ భేటీ జరుగుతోంది. గడచిన రెండునెలల్లో రెండోసారి విపక్ష కూటమి సమావేశం అవుతోంది. ఎన్డీయే ఓటమి కర్ణాటకనుంచే ప్రారంభం అవుతున్నదని ఈసందర్భంగా కర్నాటక సీఎం, డిప్యూటీ సిఎంలు సమావేశానికి వచ్చిన నేతల్లో జోష్ నింపింది. బీహార్ సిఎం నితీష్‌కుమార్, ఆర్జేడీ నేత లాలూప్రసాద్‌యాదవ్, హిమాచల్‌సిఎం, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్, బెంగాల్‌సిఎం మమతా బెనర్జీ తదితర ముఖ్య నేతలందరూ పాల్గొన్నారు. అలాగే జమ్ముకాశ్మీర్‌నుంచి ముగ్గురు మాజీ సీఎంలుసైతం సదస్సులో పాలు పంచుకున్నారు. ఎఐసిసి ప్రస్తుత అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేతోపాటు బీహార్‌డిప్యూటీసిఎం తేజస్వియాదవ్, పంజాబ్ సిఎం భగవంత్‌మాన్,జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్; మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్‌థాకరే, యుపి మాజీ సిఎం అఖిలేష్ యాదవ్, సిపిఐ ప్రధాన కార్యదర్శి డిరాజా తదితరులు పాల్గొన్నారు. తొలిసమావేశానికి హాజరయి విపక్ష కూటమికి పలుసూచనలు చేసిన ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ తొలిరోజు సమావేశానికి రాలేదు. అయితే రెండోరోజు సమావేశంలో పాల్గొంటారని ఎఐసిసి వ్యవహారాల ఇన్‌ఛార్జి వేణుగోపాల్ చెప్పారు. ఇలాంటి సమావేశాలు మరిన్ని జరుగుతాయని సీట్ల పంపకం, కేటాయింపు, సమిష్టి ఉమ్మడి కార్యాచరణ, బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారంచేయడం వంటి వాటిపై ఏకాభిప్రాయానికి వచ్చే కృషిజరుగుతుందన్నారు. బెంగళూరుకువచ్చిన నాయకులందరికీ ముందు ప్రత్యేక విందును ఏర్పాటుచేసారు కర్ణాటక నేతలు. ఈసందర్భంగానే సీఎం సిద్దరామయ్య మాట్లాడుతూ కర్ణాటకనుంచే బిజెపి పతనం ప్రారంభం అయిందని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచే సమస్యేలేదంటూ ఢంకా బజాయించి చెప్పారు. ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా మాట్లాడుతూ భావసారూప్యత కలిగిన రాజకీయ పార్టీలన్నీ ఏకం కావడంతో ఇక ముందుముందు బిజెపికి నిద్రలేని రాత్రులే మిగులుతాయని వ్యాఖ్యానించారు. మంగళవారం రెండోరోజు సమావేశం ఉదయం 11 గంటలకే ప్రారంభం అవుతుంది. లోక్‌సభ మెజార్టీ స్థానాల్లో కామన్ విపక్ష అభ్యర్థులను పోటీకి దింపాలన్న ప్రతిపాదనతోపాటు కనీస ఉమ్మడి ప్రణాళిక ముసాయిదాకు ఒక కమిటీని ఏర్పాటుచేయడం, 2024 సార్వత్రిక ఎన్నికలకు విపక్ష కూటమి ప్రధాన అజెండా రూపకల్పన,రాష్ట్రాలవారీగా సీట్ల పంపకాలు, ఇవిఎంలు, ఎన్నికల సంస్కరణలు, అలయన్స్ అధ్యక్షుడు లేదా చీఫ్ పదవికి విపక్షనేతలు ఒక అభ్యర్థిని సూచించడం వంటివి ప్రధాన అజెండాగా నిలిచాయి. సదస్సు ప్రారంభం రోజు ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గే మాట్లాడుతూ 40 మందిపార్టీల మద్దతు ఉందని ప్రకటించుకుంటున్న ఎన్డీఏ అభ్యర్థి ప్రధానిమోడీకి భయపట్టుకుందని, 40 పార్టీల వివరాలు చెప్పాలని పేర్కొన్నారు. గతంలో విపక్షకూటమిపై విమర్శలు చేసిన బిజెపికి ప్రధానికి ఇపుడు ఓటమి భయం పట్టుకుందని, అందుకే హడావిడిగా సమావేశం ఏర్పాటుచేసుకున్నారని చెప్పారు. రెండోవిడత విపక్ష కూటమి సమావేశానికి హాజరైన నాయకులంతా కూడా బిజెపి, ఎన్డీయే వైఖరిని దుయ్యబడుతూ మాట్లాడారు. రెండోరోజు జరిగే సమావేశంలోనే కచ్చితమైన అజెండాను రూపొందించడంతోపాటు పార్టీ భవిష్యత్‌కార్యాచరణను కూడా నిర్ణయిస్తారని పలువురు నాయకులు వెల్లడించారు.

# గణనీయంగా పెరిగిన ఆదాయం

రించారు. వీటి ద్వారా రూ.8.03 కోట్లు ఆదాయం వచ్చిందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. గనులు – ఖనిజాల శాఖ నుంచి గడిచిన మూడేళ్లలో 32శాతం సీఏజీఆర్ సాధ్యమైందని అధికారులు వెల్లడించారు.2018-19లో ఈ శాఖ నుంచి ఆదాయం రూ.1950 కోట్లు వస్తే, 2022-23 నాటికి రూ.4,756 కోట్లు వచ్చిందన్నారు.2724 మైనింగ్ లీజుల్లో 1555 చోట్ల తిరిగి కార్యకలాపాలు ప్రారంభించినట్లు అధికారులు సీఎం జగన్‌కు నివేదించారు.ఈ ఆదాయం మరింత వృద్ధి చేయాలని కోరారు.ఏపీఎండీసీ ఆర్థిక పనితీరు మెరుగుపడిందని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.ఏపీఎండీసీ ఆదాయం 22-23 ఆర్థిక సంవత్సరంలో రూ.1806 కోట్లుకు పెరిగిందని తెలిపారు.2023-24 నాటికి రూ.4వేల కోట్లుకు ఏపీ ఎండీసీ ఆదాయం చేరుతుందని అంచనా అని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఏపీఎండీసీకి మంగంపేట బైరటీస్,సులియారీ బొగ్గుగనుల నుంచి భారీగా ఆదాయం లభిస్తుందని తెలిపారు. సులియారీ నుంచి ఏడాదికి 5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.గతంలో గనుల,ఖనిజాల శాఖ, ఏపీఎండీసీ నుంచి వచ్చే ఆదాయాలకన్నా మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఆదాయం గణనీయంగా పెరగడం ప్రశంసనీయమని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. హోం శాఖ మంత్రి తానేటి వనిత, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, అటవీ పర్యావరణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కుమార్ ప్రసాద్, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి హరీష్‌కుమార్‌గుప్తా,రోడ్లు రవాణా,భవనాల శాఖ కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, రవాణా శాఖ కమీషనర్ మనీష్ కుమార్ సిన్హా,ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్, చీఫ్ కమీషనర్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ ఎం.గిరిజా శంకర్, ప్రొహిబిషన్ అండ్‌ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాదవ్, మున్సిపల్ అడ్మిని స్ట్రేటివ్ కమీషనర్ కోటేశ్వరరావు,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కమీషనర్ రామకృష్ణ, ఏపీ స్టేట్ బెవరేజెస్ కార్పోరేషన్ ఎండీ డీ.వాసుదేవరావు, మైన్స్ డైరెక్టర్ వెంకటరెడ్డి తదితర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర హక్కులు కాపాడలేని వైఎస్సార్సీ

ఈ నాలుగేళ్ల కాలంలో రాష్ట్రానికి కనీసం ఒక్క ప్రాజెక్టు గానీ, ఒక సంస్థను గానీ తెచ్చారా? అని ప్రశ్నించారు. తెదేపా చొరవతో రాష్ట్రంలో ఏర్పాటు అయిన కేంద్ర సంస్థలకు ఈ నాలుగేళ్లలో కనీసం నిధులు కూడ తేలేకపోయారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ప్రాజెక్టులపై ఒక్క ఎంపీ కూడ ఒక్కసారి కూడ కేంద్రానికి విన్నపం చేసిన దాఖలాలు లేవని అన్నారు.. విశాఖ రైల్వేజోన్, మెట్రో, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు సహా ఏ ఒక్క ప్రాజెక్టు విషయంలో కూడ ఒక్కసారి కూడ వైకాపా ప్రభుత్వం కేంద్రం నుంచి ఏమీ తేలేకపోయిందని విమర్శించారు. జగన్ తన కేసుల విషయంలో లాబీయింగ్ కోసమే తన పార్టీ ఎంపీలను వాడుతున్నారు తప్ప,, రాష్ట్ర ప్రయోజనాలపై వారికి కనీస బాధ్యత లేదని అన్నారు.. వైకాపా ప్రభుత్వానికి అప్పులు తెచ్చుకోవటంలోఉన్న శ్రద్ధ హక్కులు సాధించటంలో లేదని అన్నారు. తాము ఎంపిలమన్న విషయం ఎంపిలు ఎప్పుడో మరిచిపోయారని అన్నారు, వాళ్ల ఎంపిలు అని ఇటు రాష్ట్ర ప్రజలూ గుర్తించటం లేదని వారి పనితీరు అంత దారుణంగా ఉందని చంద్రబాబు అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించి ప్రస్తావించాల్సిన సమస్యలపై టిడిపిపిలో చర్చించారు.. రాష్ట్రంలో పూర్తిగా గాడి తప్పిన లా అండ్ ఆర్డర్, విధ్వంసకర పాలనపై పార్లమెంట్‌లోమాట్లాడాలని చంద్రబాబు ఎంపి లకు సూచించారు. స్వయంగా కేంద్ర మంత్రులే రాష్ట్రంలో పరిస్థితులపై ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో.. రాష్ట్ర పరిస్థితులన పార్లమెంట్ వరకు తీసుకువెళ్లాలని సూచించారు. అక్రమ కేసులు, దళిత, గిరిజనులు, బిసి, మైనారిటీ వర్గాలపై జరుగుతున్న దాడులను పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. రాష్ట్రప్రభుత్వం తన అసమర్థత కారణంగా తప్పులమీద తప్పులు చేసి జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరంను ఎలా నాశనం చేసిందో కూడ పార్లమెంట్‌లో లేవనెత్తాలని చంద్రబాబు సూచించారు.. పిపిఎ హెచ్చరికలు, కేంద్రప్రభుత్వ సూచనలు పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రివర్స్ నిర్ణయాల వల్ల పోలవరానికి జరిగిన నష్టాన్ని పార్లమెంట్‌లో చర్చించి సమస్య పరిష్కారానికి కృషిచేయాలనానరు.. అనుసంధానం వల్ల జరిగే లబ్దిని ప్రత్యేకంగా పార్లమెంట్‌లో చర్చించాలని, తెదేపా హయాంలో నదుల అనుసంధానంపై మన ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు, వాటి వల్ల వచ్చే ఫలితాలను కూడ చర్చకు తీసుకురావాలని కోరారు.. కేంద్రం కూడ దేశంలో నదుల అనుసంధానంపై దృష్టిపెట్టాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. పార్లమెంట్‌లోరానున్న బిల్లులపై ఆయా సందర్భాలకు అనుగుణంగా పార్టీలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని పార్టీ ఎంపీలకు చంద్రబాబు తెలిపారు. ఈసమావేశంలో పార్టీ ఎంపీలు రామ్మోహన్‌నాయుడు, గల్లా జయదేవ్, కేశినేని నాని, కనకమే డల రవీంద్రయాదవ్, మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహన్‌రావు ఉన్నారు.



సోమవారం బ్యాంకాక్‌లో బంగ్లా విదేశాంగమంత్రి అబ్దుల్ మోమెన్ బృందంతో భేటీ అయిన భారత విదేశాంగమంత్రి జైశంకర్

# సభా హక్కుల కమిటీ చైర్మన్‌గా భూమన

మంత్రి పదవి లభిస్తోందని భావించారు.స్పీకరు తమ్మినేని సీతారామ్‌కు మంత్రి పదవి ఇస్తే కరుణాకర్‌రెడ్డికి స్పీకరు పదవి ఇస్తారని భావించారు. అది జరుగలేదు. అనంతర పరిణామాల్లో ఆయనకు టీటీడీ చైర్మన్ లేని పక్షంలో కేబినేట్ హోదా కూడిన పదవిని ఇస్తారని భావించారు. ఈ నేపథ్యంలో ఆయనను సభా హక్కుల కమిటీ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. ఇక ప్రివిలేజీ కమిటీ సభ్యులుగా మాజీ డిప్యూటీ స్పీకరు కోన రఘుపతి, భాగ్యలక్ష్మి, సుధాకర్‌బాబు, అబ య్యచౌదరి. చిన్న అప్పలనాయుడు, అనగాని సత్యప్రసాద్‌లు నియమితులయ్యారు. వీరిలో అనగాని సత్య ప్రసాద్ రేపల్లె నుంచి ఎన్నికైన తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యుడు. గత నాలుగేళ్లుగా అసెంబ్లీలో టీడీపీ శాసనసభ్యులతో కలిసి స్పీకరు పోడియం వద్ద ఆందోళన చేయడం ద్వారా అనగాని సత్యప్రసాద్ గుర్తింపు పొందారు. వీటితో పాటు అసెంబ్లీ జాయింట్ కమిటీలను ప్రభుత్వం ప్రకటించింది.

# జనసేనతో బిజెపి పొత్తు

భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులను మార్చిందన్నారు. అటు తెలంగాణలో ఒంటరిగా ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేనతో కలసి పొగా వేయడానికి కృషి చేస్తున్నామన్నారు. మహా సన సంపర్క్ అభియాన్ పథకంలో భాగంగా గత 9 సంవత్సరాల బీజేపీ పాలనలోని అభివృద్ధిని గ్రామ గ్రామాల్లో తెలియజేస్తామన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని గెలిపించకపోయినా మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం టీం ఇండియాలో భాగంగా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. కుల, కుటుంబ, ప్రాంతీయ రాజకీయాలకు స్వస్తి పలకాలన్నారు. తెలుగుదేశంపార్టీతో పొత్తు ఉండదా అని ప్రభాతవార్త ప్రతినిధి ప్రశ్నించగా సమాధానాన్ని సున్నితంగాదాటవేశారు. అన్ని పార్టీలు అంగీకరిస్తే జెమిలి ఎన్నికలు నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. దీని వల్ల ఎన్నికల ఖర్చు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు కోలా ఆనందకుమార్, సామంచి శ్రీనివాస్, బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు బీడీ బాలాజీ, బీజేపీ నేతలు జయరాం, వరప్రసాద్, గురవయ్య యాదవ్, నవీన్, మణి, వాసు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఎన్డీయే సమావేశానికి 38 పార్టీలు

## బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా



**న్యూఢిల్లీ,జూలై 17:** ఎన్డీయే ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న 18వ తేదీ సమావేశానికి మొత్తం 38 పార్టీలు హాజ రవుతున్నాయని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా చెప్పారు. ఏడాదిలోపే లోక్‌సభ ఎన్నిక లకు వెళుతు న్నందున ప్రధాని మోడీ మరోసారి ఈ ఎన్నికల్లో గెలిచేవి ధంగా వ్యూహాలను అమలుచేస్తున్నారు.ఎన్డీయే కీలక సమా వేశంలో నడ్డాతోపాటే ప్రధాని మోడీ కూడా పాల్గొంటారు. ఇందుకోసం అన్ని వర్గాల సమతుల్యతకోసం మొత్తం అన్నిపార్టీలను కూడా సమావేశానికి ఆహ్వానించారు.మోడీతోనే నేరుగా ఈ పార్టీల నాయకులు భేటీ అవుతారు. బిజెపి చీఫ్ నడ్డా సోమవారం పాత్రికే యులతో మాట్లాడుతూ ఎన్డీయే గడచిన తొమ్మిదేళ్లలో ఎంతో వృద్ధిని సాధించిందని చెప్పారు. ప్రధానిమోడీ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలను అన్నివర్గాలు ఆదరిస్తున్నాయని చెప్పారు. ఈ వారాం తంలోనే ఎస్‌బిఎస్‌పి అధినేత సుహేల్‌దేవ్ భారతీయసమాజ్‌పార్టీ అధినేత రాజ్‌భర్‌తాను ఎన్డీయేలో చేరుతు న్నట్లుప్రకటించారు.ఎస్సీ ఎస్టీబిసి వర్గాలను కలుపుకునిపోయే క్రమంలోనే రాజ్‌భర్‌కు ఆహ్వానంపలికినట్లు తెలిపారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:17/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 267148
2nd Prize Rs.7000/- 28786
3rd Prize Rs.3500/-
09999 11063 13374 18442 28212
47241 54105 66646 73312 76485
4th Prize Rs.200/-
2086 2345 3691 3777 3876 5068 5763
5956 9573 9647
5th Prize Rs.100/-
1893 3349 4517 4755 6015 6905 7631
9072 9121 9991
6th Prize Rs.50/-
0054 1440 3248 4783 6138 7678 8956
0124 1513 3296 4784 6140 7693 9089
0275 1514 3339 4809 6141 7758 9096
0320 1596 3371 4817 6188 7878 9160
0339 1631 3445 4850 6538 8246 9271
0343 1643 3637 4888 6626 8298 9381
0366 1763 3782 4958 6881 8418 9643
0512 1915 3904 4964 7059 8482 9727
0671 2044 4048 5098 7132 8598 9879
0855 2182 4079 5115 7206 8635 9946
0990 2462 4222 5334 7221 8713
1030 2504 4393 5428 7318 8716
1240 2727 4460 5601 7396 8724
1272 2914 4705 5958 7435 8878
1412 3049 4738 6136 7619 8904

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 521971
2nd Prize Rs.7000/- 42615
3rd Prize Rs.3500/-
03858 15553 23615 25829 48203
57023 63614 71111 71780 85963
4th Prize Rs.200/-
2992 4172 4382 4628 5650 6915 7334
8139 8630 8718
5th Prize Rs.100/-
0423 0580 0713 1828 2334 4342 4629
5360 5637 8528
6th Prize Rs.50/-
0297 1335 2840 4483 5785 7129 8178
0308 1591 3278 4514 5854 7133 8346
0388 1595 3390 4647 5899 7183 8370
0456 1607 3396 4722 5901 7208 8809
0474 1626 3442 4798 6021 7272 9093
0673 1819 3601 4808 6124 7345 9140
0730 1887 3721 4970 6167 7368 9202
0734 1984 3736 5234 6381 7486 9368
0749 2004 3832 5286 6547 7553 9565
0765 2011 3965 5340 6600 7654 9660
0781 2078 4037 5424 6670 7785
0891 2111 4101 5590 6728 7794
1042 2304 4152 5595 6763 7949
1052 2562 4279 5613 6854 8054
1079 2812 4350 5741 7111 8108

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:17/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 485139
2nd Prize Rs.7000/- 49743
3rd Prize Rs.3500/-
31051 31665 55878 61475 66258
73537 76924 84224 96822 99414
4th Prize Rs.200/-
0017 1201 1510 2824 3300 7558 7850
8674 9435 9646
5th Prize Rs.100/-
2101 2547 2965 3296 3836 4122 4715
5073 8150 9901
6th Prize Rs.50/-
0016 1778 3047 4804 6262 7578 8971
0075 1796 3077 4882 6290 7594 9107
0442 2047 3081 4905 6330 7634 9240
0470 2072 3237 4955 6453 7637 9311
0519 2259 3399 5094 6521 7651 9318
0617 2320 3437 5212 6530 7664 9358
0648 2387 3472 5362 6831 7861 9375
0680 2403 3523 5469 6943 8308 9628
0784 2507 3570 5554 7083 8434 9873
0977 2553 3763 5790 7179 8505 9940
1033 2561 3806 5791 7265 8511
1039 2605 3850 5817 7370 8591
1405 2633 4001 5881 7403 8593
1407 2639 4092 5885 7491 8634
1472 2948 4134 5922 7492 8637

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 415856
2nd Prize Rs.7000/- 72626
3rd Prize Rs.3500/-
06371 09367 23904 44041 52433
71689 76171 77377 84873 93318
4th Prize Rs.200/-
1756 2116 2727 2885 3747 4047 4636
4945 6054 7854
5th Prize Rs.100/-
0691 1701 4501 5166 5247 5698 5842
6451 7009 8064
6th Prize Rs.50/-
0003 1818 3387 5334 6429 7929 8996
0040 2055 3825 5374 6538 7974 9007
0106 2072 3868 5462 6560 8125 9358
0427 2267 3913 5466 6578 8291 9387
0477 2329 4245 5590 6611 8322 9412
0584 2442 4343 5756 6638 8344 9554
0964 2550 4484 5773 6706 8436 9731
1179 2565 4548 5825 6853 8498 9745
1182 2877 4566 5930 6866 8499 9866
1183 2897 4594 5946 6969 8535 9989
1229 2959 4714 6060 7004 8647
1282 3006 4977 6209 7036 8678
1337 3058 5100 6343 7349 8756
1631 3263 5181 6374 7713 8787
1769 3303 5256 6380 7846 8812

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:17/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 843839
2nd Prize Rs.7000/- 33183
3rd Prize Rs.3500/-
08154 08406 20342 31068 48855
52974 58189 58642 70508 90634
4th Prize Rs.200/-
1025 1314 1607 3799 4503 5604 8393
9056 9534 9634
5th Prize Rs.100/-
0060 0666 1709 1732 1968 2625 6788
7980 8394 9221
6th Prize Rs.50/-
0029 1126 2554 4762 5859 7204 8634
0047 1138 2636 4837 6020 7263 8797
0064 1186 2652 4910 6178 7365 8810
0153 1283 3070 4931 6188 7461 9200
0167 1368 3083 4989 6196 7560 9354
0209 1381 3104 5081 6237 7598 9417
0290 1670 3173 5140 6256 7601 9511
0332 1867 3209 5196 6431 7689 9739
0390 1901 3436 5329 6461 7705 9837
0418 1943 3450 5397 6537 7757 9958
0435 2104 3893 5544 6617 7773
0482 2134 3959 5653 7005 8280
0556 2209 4119 5681 7107 8332
0910 2357 4212 5736 7156 8385
0985 2373 4454 5740 7199 8545

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 556717
2nd Prize Rs.7000/- 48582
3rd Prize Rs.3500/-
19640 26500 32286 32362 35463
43468 58294 59846 72077 82161
4th Prize Rs.200/-
1823 2868 3550 4549 5124 5681 5993
7717 8566 9146
5th Prize Rs.100/-
0360 0853 1423 3043 3101 3173 4173
4266 5504 5849
6th Prize Rs.50/-
0057 1505 3619 5514 7383 8374 9561
0084 1646 3680 5938 7485 8431 9578
0157 1903 3730 5956 7564 8446 9609
0176 2143 3764 5981 7584 8536 9664
0256 2156 3859 6072 7682 8649 9713
0367 2375 3879 6244 7695 8709 9766
0780 2431 3979 6254 8007 8764 9813
1047 2489 4101 6340 8045 8824 9884
1122 2739 4319 6455 8051 8880 9962
1134 2778 4404 6561 8080 9078 9982
1234 2969 4650 6909 8103 9255
1242 3115 4714 7015 8173 9336
1430 3231 4912 7121 8233 9363
1437 3389 5366 7266 8243 9464
1450 3602 5383 7356 8253 9499

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:17/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 912357
2nd Prize Rs.7000/- 27367
3rd Prize Rs.3500/-
15019 24764 25854 26315 29483
32840 38505 39999 55573 96220
4th Prize Rs.200/-
0999 1519 3043 4090 4671 4814 6170
7958 9563 9627
5th Prize Rs.100/-
0479 0759 2169 2527 2554 2740 3506
3558 4568 6732
6th Prize Rs.50/-
0043 1066 3166 4327 5775 7242 8562
0151 1108 3196 4332 5957 7321 8729
0160 1127 3267 4360 6042 7325 8964
0229 1163 3478 4783 6086 7662 8968
0309 1173 3499 4908 6393 7923 9263
0314 1321 3514 4955 6513 8018 9347
0408 1474 3555 5009 6520 8027 9415
0500 1494 3803 5011 6533 8069 9475
0698 1509 3806 5179 6706 8122 9583
0786 1667 3830 5180 6823 8178 9674
0870 1672 3887 5189 6948 8213
0879 2120 3989 5367 7082 8381
0885 2797 4248 5539 7126 8425
0920 2882 4287 5653 7135 8520
1002 3039 4318 5708 7207 8558

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 532423
2nd Prize Rs.7000/- 40082
3rd Prize Rs.3500/-
10630 24170 24588 31538 34385
36833 48640 51854 58386 98044
4th Prize Rs.200/-
0180 0615 1937 2441 2606 3815 5463
6376 7525 7939
5th Prize Rs.100/-
0022 0963 3118 5025 5573 6085 6506
8630 9315 9687
6th Prize Rs.50/-
0116 2075 3589 5069 6530 7644 9167
0400 2184 3642 5118 6620 7840 9185
0448 2209 3974 5152 6777 7913 9514
0626 2216 3980 5230 6909 8169 9552
0832 2218 3990 5332 7037 8368 9633
1032 2336 4040 5448 7104 8409 9646
1678 2359 4047 5567 7168 8551 9896
1819 2670 4405 5873 7211 8580 9932
1838 2832 4413 5876 7247 8686 9963
1869 2865 4455 5880 7402 8848 9988
1886 2896 4512 5962 7471 8858
1935 3117 4515 6028 7516 8946
1936 3140 4896 6123 7524 8948
2031 3346 4952 6187 7526 8991
2045 3458 4993 6294 7633 9064

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:17/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 385683
2nd Prize Rs.7000/- 55060
3rd Prize Rs.3500/-
06893 08759 26434 32855 34051
50249 57846 68754 77403 86811
4th Prize Rs.200/-
0647 2684 2975 3755 4332 6152 6448
6942 8744 9241
5th Prize Rs.100/-
0364 0388 0710 0741 4416 5218 5609
5917 7717 7842
6th Prize Rs.50/-
0041 1848 3199 4322 6070 7383 9385
0165 1986 3210 4434 6093 7393 9405
0170 2176 3431 4607 6243 7402 9536
0270 2186 3550 4897 6440 7882 9549
0383 2208 3700 5043 6478 7902 9621
0424 2218 3726 5061 6483 7966 9743
0648 2313 3727 5102 6499 7982 9833
0816 2386 3934 5202 6533 7996 9866
1008 2629 4040 5385 6536 8105 9921
1073 2680 4056 5421 6615 8255 9942
1160 2733 4083 5542 6616 8606
1377 2740 4127 5731 7000 8662
1640 2884 4150 5945 7004 8767
1736 2888 4179 5974 7157 8919
1803 3170 4202 6023 7279 8937

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 434970
2nd Prize Rs.7000/- 10672
3rd Prize Rs.3500/-
07723 13939 30088 66736 67177
70060 78997 89308 93626 99720
4th Prize Rs.200/-
1596 1813 2130 2149 2351 4040 5002
7478 7888 8099
5th Prize Rs.100/-
1506 1671 3374 3392 4592 6005 7730
7828 8092 8925
6th Prize Rs.50/-
0004 1478 2583 4677 6279 7756 8966
0032 1679 2622 4952 6352 7935 9007
0194 1727 2918 5192 6354 7940 9191
0276 1779 2923 5211 6400 8071 9636
0539 1787 2947 5262 6436 8141 9655
0594 1864 3073 5356 6469 8204 9693
0612 1954 3411 5372 6516 8528 9731
0635 2097 3512 5498 6543 8530 9908
0647 2105 3540 5695 6793 8595 9911
0902 2176 3559 5757 6900 8609 9956
0994 2299 3571 5809 7220 8738
1100 2392 3950 5814 7381 8739
1368 2431 4092 5851 7435 8784
1383 2491 4474 6031 7495 8837
1404 2513 4623 6148 7750 8956

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:17/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 831844
2nd Prize Rs.7000/- 86312
3rd Prize Rs.3500/-
18639 31342 42129 42543 53629
64818 75207 75749 86906 97449
4th Prize Rs.200/-
0566 0987 2911 3448 3565 5171 5489
6434 7727 8346
5th Prize Rs.100/-
0425 1073 2686 2981 3472 6152 8857
8869 8998 9089
6th Prize Rs.50/-
0115 1453 2876 4933 6295 6974 9106
0151 1668 3037 4982 6301 7136 9185
0389 1688 3041 5048 6384 7146 9321
0479 1718 3381 5086 6438 7171 9348
0496 1966 3406 5128 6519 7476 9354
0513 2015 3407 5393 6646 7546 9628
0567 2236 3794 5465 6667 7555 9721
0757 2340 3886 5550 6677 7579 9758
0878 2521 3906 5574 6681 7788 9872
0905 2631 3962 5575 6693 8027 9929
0911 2705 4089 5636 6703 8088
1005 2712 4209 5664 6711 8745
1148 2720 4417 5737 6818 8770
1240 2795 4505 5885 6901 8822
1435 2841 4732 5913 6952 9075

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 728305
2nd Prize Rs.7000/- 39359
3rd Prize Rs.3500/-
17109 28752 39721 41125 52718
63136 74557 85511 96418 96758
4th Prize Rs.200/-
0511 0761 0775 1588 2965 3757 6867
6985 7130 7999
5th Prize Rs.100/-
0755 1053 2007 5423 6398 6668 7769
7837 8604 9261
6th Prize Rs.50/-
0229 1971 3654 5810 6814 8152 8892
0295 2019 3655 5921 6893 8262 9019
0422 2064 3838 5961 7004 8343 9231
0582 2140 4071 5994 7058 8365 9242
0695 2259 4149 5996 7097 8379 9340
0721 2312 4226 6087 7100 8383 9422
0850 2492 4232 6092 7152 8437 9452
0980 2513 4448 6246 7184 8514 9651
1046 2543 4558 6249 7331 8545 9680
1132 2596 4790 6334 7359 8569 9727
1146 2721 4836 6545 7443 8600
1220 2840 5083 6569 7490 8670
1348 3064 5089 6654 7598 8703
1473 3112 5191 6784 7624 8704
1572 3501 5480 6787 7824 8721

# ఏపి రాష్ట్ర విద్యాశాఖలో భారీ అవినీతి!



ధర్నాచౌక్‌లో నిరసన చేపడుతున్న కెజిబివి ఉపాధ్యాయులు

**విజయవాడ, జులై 17, ప్రభాతవార్త:** కస్తూర్బా గాంధీ బాలిక (కెజిబివి) విద్యాలయాల్లో ఉపాధ్యాయులు మరియు అధ్యాపకులను తిరిగి విధుల్లో కొనసాగించాలని నూతనంగా యిచ్చిన నోటిఫికేషన్‌లో గతంలో చేసిన గెస్ట్ ఫ్యాకల్టీలను పిజిటి, సిఆర్టీలను కొనసాగిస్తూ కొత్తవారిని మిగిలిన ఖాళీల్లో భర్తీ చేయాలని, గాంధీనగర్ ధర్నాచౌక్‌లో జరిగిన దర్నాలో జై భీమ్ దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు అదాడి మల్లిఖార్జునరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగు, ఇంగ్లీషు ఫ్యాకల్టీలను క్రమబద్దీకరణ చేసి తిరిగి వారి ఉద్యోగాలు వారికి ఇవ్వాలని కెజిబివిలో గెస్ట్ ఫ్యాకల్టీలను కాంట్రాక్ట్ పద్ధతిలో కొనసాగిస్తూ తద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మేమంతా పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లుగా ఏడు సంవత్సరాల క్రితం నోటిఫికేషన్ ద్వారా డెమో వెరిఫికేషన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా పద్ధతి ప్రకారం సెలక్టయి విధుల్లో ఉన్నామని, ఇప్పుడు 1500 నూతన సిబ్బందికి ఉద్యోగాలు ఇస్తున్నట్లు నోటిఫికేషన్లు ప్రకటించారు. ఏడు సంవత్సరాల నుండి మేము పనిచేస్తున్నా పట్టించుకోకుండా, విధుల్లోకి తీసుకోకుండా కొత్త సిబ్బందికి రాత్రికి రాత్రి రిక్రూట్‌మెంట్, అపాయింట్‌మెంట్ జాయినింగ్ ఆర్డర్ చేసి యిచ్చారు. ఇందులో అవినీతి లేదా..? అని విద్యాశాఖ మంత్రిని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ.. ఈ నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రభుత్వం ఈ విషయంపై స్పందించనట్లయితే మేము అమరణ నిరాహార దీక్ష లేదా సిఎం ఇల్లు ముట్టడికి పిలుపునిస్తూ కార్యచరణ చేపడతామని అన్నారు. కార్యక్రమంలో ఎం రాజేశ్వరి నవభారతి రేష్మ స్వప్న కుమారి శ్రీలక్ష్మి సి.అంకమ్మ ఎస్.అనిత పి.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్-5జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై దాఖలైన పిటిషన్‌పై విచారణ 21కి వాయిదా

**విజయవాడ,జూలై 17,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ప్రాంతంలో ఆర్–5 జోన్ పరిధిలోని సీఆర్డీఏ భూముల్లో పేదలకు ఇళ్ళ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణను ఈ నెల 21వ తేదికి వాయిదా వేసింది.ఈ సీఆర్డీఏ పరిధిలోని ఈ భూముల్లో ఇంచుమించు 50వేల మందికి ఏపీ ప్రభుత్వం ఇళ్ళ పట్టాలను ఇచ్చింది.ఈ పట్టాల కేటాయింపుపై కొందరు ఏపీ హైకోర్టు,సుప్రీం కోర్టుల్లో పిటిషన్లు వేసారు.న్యాయస్థానాలు ఈ పిటిషన్‌లను కొట్టివేస్తూ, అక్కడ ఇళ్ళ ఇవ్వడానికి అనుమతినిచ్చిన తరువాతనే నివేశన స్థలాల పట్టాలను ప్రభుత్వం ఇచ్చింది.ఇళ్ళ స్థలాలను ఇచ్చిన పేదలకు ఇళ్ళు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఆ మేరకు సన్నాహకాలను ప్రారంభించింది.ఇళ్ళ నిర్మాణానికి సుప్రీం కోర్టు అనుమతి ఇవ్వలేదని,అయినా ఈ భూములను సీఆర్డీఏకి రైతులు పూర్తిగా బదలాయించలేదని, వాటిని పేదలకు పంచడానికే వీలులేదని,ఇళ్ళ నిర్మాణానికి అనుమతి ఏలా ఇస్తారని ప్రశ్నిస్తూ కొందరు హైకోర్టులో పిటిషన్‌లు వేసారు.సుప్రీం కోర్టు తీర్పు అంశాలను హైకోర్టుకు తెలిపాలని గత విచారణలో హైకోర్టు ప్రభుత్వాన్ని కోరుతూ ఆదేశాలు జారీ చేసింది.ఈ నేపథ్యంలో నేడు హైకోర్టు ఇదే పిటిషన్‌పై విచారణ నిర్వహించింది.

ఈ క్రమంలో సు ప్రీం కోర్టులో ఇళ్ళ స్థలాల కేటాయింపుకు అనుమతినిచ్చారు తప్పించి నిరా ్మణాలకు ఇవ్వలేదంటూ మరో పిటిషన్ హైకోర్టులో దాఖలైంది.దీంతో ఈ పిటిషన్‌పైన కౌంటరు దాఖలు చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈ సందర్భంలో హైకోర్టు పిటిషనరులపై కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది.పేదలు ఇళ్ళు కట్టుకుంటే నష్టమేమిటని ప్రశ్నించింది.అయితే భూములు పూర్తిగా రైతుల నుంచి సీఆర్డీఏకి బదలాయింపు కాలేదని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు.అలా ఏలా జరుగుతుందీ,అయినా ఈ విషయంలో ప్రభుత్వ కౌంటర్‌ను కోరతామని వెల్లడించింది.

## వారం - వర్జ్యం

**18-7-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
పాడ్యమి రా.11-57; పుష్యమి పూర్తి
వర్జ్యం మ.01-12 ల 02-57
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృషభం:** గౌరవ మర్యాదలు లభిస్తాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. రుణాలు తీరుస్తారు.

**సింహం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలు. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**కన్య:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**తుల:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. చిరకాల కోరిక తీరుతుంది.

**వృశ్చికం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. శారీరక, మానసిక వత్తిడి ఉంటుంది.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**కుంభం:** ఉద్యోగులకు బాగుంటుంది. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**మీనం:** అనుకోని వార్తలు వింటారు. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



అంతరిక్ష కక్ష్యలో చంద్రయాన్-3

## రెండవ రైజింగ్ ఆపరేషన్ విజయవంతం

**శ్రీహరికోట (తడ), జూలై 17 ప్రభాతవార్త:** గత శుక్రవారం శ్రీహరికోట నుంచి ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం భూమి చుట్టూ ప్రదక్షణాలు చేస్తోంది. దీనిని ఎప్పటికప్పుడు భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు నియంత్రిస్తున్నారు. ఉపగ్రహంలోని ఇంధనాన్ని మండిస్తూ రైజింగ్ ఆపరేషన్ల ద్వారా అపోజిని పెంచుకుంటూ పోతున్నారు. బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు ఈ ఆపరేషన్లు జరుపుతున్నారు. ఇప్పటికి రెండు ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్లు విజయవంతం కావడంతో ఉపగ్రహం భూమికి దూరంగా, చంద్రునికి దగ్గరవుతోంది. ఇటువంటివి మరిన్ని పూర్తి చేసి ఇస్రో శాస్త్రవేత్తలు చంద్ర కక్ష్యలోకి దగ్గర చేసే ప్రయత్నంలో ఉన్నారు. ప్రస్తుతానికి భూమికి దగ్గరదూరం 223 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 42వేల కిలోమీటర్ల దూరంలో చంద్రయాన్-3 పరిభ్రమిస్తున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మరో ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ మరికొన్ని గంటల్లోనే నిర్వహించే అవకాశం ఉంది.



పిఎస్ఎల్వి రాకెట్

## 26న పిఎస్ఎల్వి సి-56 ప్రయోగం

### ఇది పక్కా కమర్షియల్ రాకెట్

**శ్రీహరికోట (తడ), జూలై 17 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ప్రయోగ విజయం తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు ఉత్సాహంగా మరో రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం మొదటి ప్రయోగ వేదిక ద్వారా ఈ నెల 26న పిఎస్ఎల్వి సి-56 ప్రయోగం జరపనున్నారు. కోర్ అలాన్ తరహాలో స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా ఈ రాకెట్‌ను నిర్మించారు. తక్కువ బరువు గల ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లే రాకెట్లు స్ట్రాపాన్లు లేకపోయినా కక్ష్యకు చేరుకుంటాయి కాబట్టి ఇప్పుడు కూడా ఈ తరహా రాకెట్‌నే రూపొందించారు. ఇది పక్కా కమర్షియల్ రాకెట్ ఇందులో మొత్తం ఏడు పేలోడ్‌లను ప్రయోగిస్తున్నారు. అందులో సింగపూర్‌కు చెందిన 351.9 కిలోల బరువు ఉన్న భూపరిశీలన ఉపగ్రహం డిఎస్-ఎస్ఎఆర్ ప్రధానమైనది. దీనితో పాటు 23.58 కిలోల బరువు ఉన్న ఆర్కేడ్, 23 కిలోల బరువు ఉన్న వెలాక్-ఎఎం, 12.8 కిలోల బరువు ఉన్న ఆర్బ్12, స్టైడర్ ఉపగ్రహాలు ఉన్నాయి. మిగతా మూడు నానో శాటిలైట్లు. వీటి బరువు అన్నీ కలిపి 10 కిలోలు మాత్రమే ఉన్నాయి. అందులో గెలాసియా-2 పేలోడ్ బరువు కేవలం 3.84కిలోలు కాగా, స్కూప్-2 బరువు 4.1 కిలోలుగా ఉంది. ఇక ఈ ప్రయోగంలోనే అతి తక్కువ బరువైన పేలోడ్ నులియన్ 3.05 కిలోలు మాత్రమే ఉంది. ఈ ప్రయోగంలో రాకెట్ లోఎర్త్ ఆర్బిట్‌లో ఉపగ్రహాలను విడిచిపెట్టనుంది. శ్రీహరికోటలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి.

# బిసిల మాటెత్తే కనీస అర్హత చంద్రబాబుకు లేదు

## మంత్రి జోగి రమేష్



**విజయవాడ,జులై17ప్రభాతవార్తప్రతినిధి:** బీసిల మాటెత్తే కనీస అర్హత మాజీ సీఎం చంద్రబాబుకు లేదని ఏపీ గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నప్పుడు మితిమీరిన అహంభావంతో బీసీలపై విరుచుకుని పడిన చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల దగ్గరపడుతున్న తరుణంలో వారి పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు.బీసీల ఆత్మగౌరవాన్ని నిలిపిన ఘనత సీఎం జగన్‌దన్నారు.సామాజికవారికి న్యాయం చేస్తున్నారు. అధికారంలోను,స్థానిక సంస్థల్లోను వారి 50శాతం పైగా ప్రాధాన్యతను కల్పించారన్నారు.ప్రభుత్వంలో 70శాతం వరకు బీసీలకు అవకాశం కల్పించారన్నారు.సంక్షేమాభివృద్ధి పథకాల్లో ప్రాధాన్యతను ఇచ్చారన్నారు.మీడియా సమావేశంలో జోగి రమేష్ మాట్లాడుతూ బీసీల అంటే ఏ మాత్రం గౌరవం లేని చంద్రబాబు గతంలో వారిని ఏ విధంగా అమలు పరిచారో చరిత్ర మరిచిపోదన్నారు.బీసీలు ఆయన ప్రవర్తనను గమనించిన తరువాతే దూరమయన్నారు.ఎన్నికల సమయంలోనే చంద్రబాబుకు బీసీలు గుర్తుకు వస్తారన్నారు. పవన్ కల్యాణ్ తన ఉనికి కోల్పోయి చంద్రబాబు చేతిలో కీలు బొమ్మ మాదిరిగా మారిపోయాడన్నారు.అత్యంత దారుణంగా దిగజారి మహిళలను అవమాన పర్చే దిశకు పవన్ చేరుకున్నాడన్నారు.ప్రపంచం మెచ్చుకుంటున్న వలంటీర్ వ్యవస్థ పవన్ దూషిస్తూ మాట్లాడడంతో దారుణమన్నారు.పవన్ ఇదే రకంగా మాట్లాడుతుంటే ప్రజలకు గట్టి గుణపాఠం చెబుతారన్నారు.అతని,అతని దత్త తండ్రికి వచ్చే ఎన్నికల తరువాత అడ్రసు గల్లంతన్నారు.అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ పేదలకు సెంటు భూమి ఇవ్వలేదన్నారు. జగన్ పేద మనిషి కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని న్యాయ సమస్యలు సృష్టించినా 32లక్షలమంది వరకు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ,అగ్రవర్ణ పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చారన్నారు. వాటిలో ఇళ్ళు కట్టించి ఇస్తున్నారన్నారు.అయిదు లక్షల వరకు ఇళ్ళ నిర్మాణం పూర్తయితే,8లక్షల వరకు ఇళ్ళు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.12లక్షల వరకు ఇళ్ళను ఈ సంవత్సరాంతానికి పేదలకు అప్పగిస్తామన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ళ స్థలాలు రాకుండా చంద్రబాబు బినామీలు అమరావతి రైతుల ముసుగులో అడ్డుకున్నారన్నారు. అయినప్పటికి సీఎం జగన్ హైకోర్టు, సుప్రీం కోర్టు దాకా వెళ్ళి న్యాయపోరాటం చేసారన్నారు. సీఎం జగన్‌ను జనం నమ్మారు.ఆయనను జనాన్ని విశ్వసిస్తున్నారు.వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు.టీడీపీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి అసూయతో అల్లాడిపోతుందన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చంద్రబాబు ఎన్ని కపట వాగ్దానాలు చేసినా జనం నమ్మరన్నారు.టీడీపీ మోసపు వాగ్దానాలను, పొత్తులను నమ్ముకుని ఎన్నికల్లో గెలవాలనుకుంటుందన్నారు.అది జరిగే పని కాదన్నారు.



సోమవారం చెప్పులు చూపిస్తూనే మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అనిత

## మహిళలపై అసభ్యపోస్టులు

# ఇక సహించం

### తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత

### విజయవాడలో చెప్పులు చూపిస్తూ 'తెలుగుమహిళల' ఆందోళన

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక మాధ్యమాల్లో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే ఇకపై సహించేదిలేదని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత హెచ్చరించారు.ఇప్పటి వచ్చినట్లుగా సామాజిక మాధ్యమాలు వస్తున్న ఈ పోస్టులన్నింటి వైకాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలన్నారు.ఈ పోస్టులకు వ్యతిరేకంగా తమ పోరాటం చాలా తీవ్రంగా ఉంటుందన్నారు.తమ సహనాన్ని పరీక్షించాలను కోవడం వారి పతనానికి నాందవుతుందన్నారు. విజయ వాడ నగరంలో సోమవారంవంగలపూడి అనిత ఆధ్వర్యంలో సామాజిక మాధ్య మాల్లో మహిళలను అవమాన పరిచే పోస్టులకు నిరసనగా చెప్పులు చూపిస్తూ ర్యాలీ నిర్వహించారు.మహిళలను కాపాడాలంటూ ఇంద్రకీలాద్రి వద్ద శ్రీకనక దుర్గమ్మ అమ్మవారికి కొబ్బరి కాయలుకొట్టారు.ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లా డుతూ తనతో సహా సామాజిక మాధ్యమాల్లో పలువురు మహిళలపై పేటీఎం బ్యాచ్, వైకాంగ్రెస్ నేతలు చెప్పుకోవడానికి వీలులేనంత అసభ్యమైన, అశ్లీలమైన పోస్టులు పెడుతున్నారన్నారు.వీటిని పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. పోలీ సులు ఇంతదారుణంగా ఒక పక్కకు పనిచేస్తుంటే మహిళలకు రక్షణ ఎక్కడిద న్నారు.అశ్లీల, అసభ్య పోస్టుల విషయం మహిళా కమీషన్ దృష్టికి తీసుకుని వెళ్ళితే కనీసం స్పందించడం లేదన్నారు.ఇటీవల ముఖ్యమంత్రి కుటుంబసభ్యులపై పోస్టింగ్‌లు వస్తే మహిళా కమీషన్ చైర్మన్ పద్మ అల్లాడి పోయారన్నారు.వెంటనే స్పందించి సెమినార్ పెట్టారన్నారు.తమ ఆత్మాభిమానం దెబ్బతీసేలా పోస్టులు వస్తే ఏపీ మహిళా కమీషన్ ఏమీ చేస్తుందన్నారు.రాష్ట్ర మహిళా కమీషన్ కన్నా జాతీయ మహిళా కమీషన్ ఎంతో నిష్పాక్షికంగా వ్యవహరిస్తోందన్నారు.ఈ పోస్టులపై సీఎం జగన్ ఎందుకు స్పందించడం లేదన్నారు.ఆయన ఈ పోస్టుల విషయంలో తన భార్యతో కలిసిపైశాచికానందం పొందుతున్నారన్నారు.తాము ఇక తిరగబడతా మన్నారు. అసభ్యకరమైన పోస్టులు పెట్టిస్తూ దుర్మార్గులను ప్రోత్సహిస్తున్న వారికి వ్యతిరేకంగా ఉద్యమించేందుకు అన్ని మహిళా సంఘాలు కలిసి ముందుకు రావాల న్నారు.ఆచంట సునీత తదితరుల ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జులై 17 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. **విశాఖ-బెనారస్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు :** ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వేశాఖ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం- బెనారస్-విశాఖపట్నంల మధ్య ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి బెనారస్ వెళ్లే నెంబర్ 08588 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19 నుంచి ఆగస్టు 30 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 12:30 గంటలకు బయల్దేరి మరు సటి రోజు సాయంత్రం 4:30 గంటలకు బెనారస్ చేరుకుం టుంది. తిరుగు ప్రయాణంలో బెనారస్ నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 08587 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 20 నుంచి ఆగస్టు 31 వరకు గురువారం సాయంత్రం 6:00 గంటలకు బెనారస్ నుంచి బయల్దేరి మరుసటి రోజు రాత్రి 8:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గమ ధ్యంలో ఈ రైళ్లు-సింహాచలం, కొత్తవలస, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయిగడ్,మునిగుడ, కెసింగ, తిత్లాఘర్, బాలంగీర్, బార్గర్‌రోడ్, సాంబల్పూర్, జర్సుగూడ, రేర్కేలా,హటియ,రాంచీ,మురి, బర్కాకాన,లతేహార్, డల్టోన్ గంజ్, గర్వార్‌రోడ్, డెహ్రీఆన్‌సన్, ససారాం, భాబువా రోడ్,మొఘల్ సరాయ్,వారణాసి రైల్వేస్టేషన్‌లో నిలుస్తాయి. **సికింద్రాబాద్-అర్సికెరల మధ్య:** సికింద్రాబాద్-అర్సికెర- సికింద్రాబాద్‌ల మధ్య ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీ సులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి అర్సికెర వెళ్లే నెంబర్ 07231 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 20 నుంచి సెప్టెంబర్ 28 వరకు ప్రతి గురువారం రాత్రి 8:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 1:00 గంటలకు అర్సికెర చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో అర్సికెర నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07232 ప్రత్యే వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 21 నుంచి సెప్టెంబర్ 29 వరకు ప్రతిశుక్రవారం మధ్యాహ్నం 2:00 గంటలకు అర్సికెర నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8:30 గంటలకు సికింద్రాబాద్ చేరుకుటుంది. మార్గ మధ్యలో ఈ రైళ్లు..షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి, గద్వాల, కర్నూలు, డోన్ (ద్రోణాచలం), అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, చిక్‌బన్వార్, తుంకూర్, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# శ్రీకాళహస్తి కలంకారి కళ మహాద్భుతం: బ్రిటిష్ డిప్యూటీ కమిషనర్

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో కలంకారి కళ మహాద్భుతం అని బ్రిటిష్ డెప్యూటీ కమిషనర్ గ్యారెట్ విన్ ఒవేన్,వరుణమల్లిలు సోమవారం అభివర్ణించారు. భారత దేశంలోని సంప్రదాయ కళల్లో కలంకారి ప్రాధాన్యత గురించి విన్న వారు సోమవారం స్వతహాగా పరిశీలించుటకు వచ్చారు. మొదట వారు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. ఆలయ నిర్మాణం, ఇక్కడి శిల్ప కళ, ఆలయ నిర్వహణ, అమావాస్య సందర్భంగా హాజరైన వేలాది భక్తులను పరిశీలించిన బ్రిటిష్ డెప్యూటీ కమిషనర్ ఆశ్చర్యం వ్యక్తం చేసారు.ఆలయ నిర్మాణానికి సంబంధించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.తరువాత వారు 'కలంకారి కళ' గురించి పరిశీలించాలని కోరారు.

**భానోదయ కలంకారి కళాకేంద్రం సందర్శన:** శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలను దేశ విదేశాల్లో ఇనుమడింపజేస్తున్న సంప్రదాయ కళ కలంకారి. వెజిటబుల్ కలర్స్‌తో రూపొందించే మహాద్భుత చిత్రాలను తిలకించాలని కళ గురించి తెలుసుకోవాలని డెప్యూటీ కమిషనర్ కోరారు. వెంటనే పివిఆర్ గ్రూప్స్ డైరెక్టర్లు ఏర్పాటు చేసారు. ఆలయానికి సమీపంలో ఉన్న భారోదయ కలంకారి కళలో శిక్షణ పొందుతున్న కళాకారులతో మమేకమయ్యారు.ఆలయానికి సమీపంలోని ఆహ్లాదకరమైన జీవనది స్వర్ణముఖి తీరాన వందలాది మందికి శిక్షణ ఇస్తున్న భానోదయకలంకారి కళానిలయాన్ని వారు సందర్శించారు.వారికి ఏర్పాట్లను నారాయణ స్వామి పర్యవేక్షించగా వ్యవస్థాకురాలు పాలూరు పద్మావతి వివరించారు. బ్రిటిష్ కమిషనర్ అక్కడ చిత్రిస్తున్న కళాకారుల కళానైపుణ్యాన్ని పరిశీలించారు. వారితో కళ గురించి అడిగి తెలుసుకున్నారు.వారికి పద్మావతి వెజిటబుల్ కలర్స్ ఎలా మిక్స్ చేసుకుంటారు? చూర్ణం ఎలా తయారు చేస్తారు? తరువాత కళాకారులు చిత్రిస్తున్న 'శ్రీరామపట్టాభిషేకం' దృశ్యాలను చూసిన ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. అలాగే శారీస్‌పై లిఖిస్తున్న నేటి అభిరుచికి తగ్గట్లు రూపొందిస్తున్న కళాఖండాలను వారు పరిశీలించారు. కళ గురించి అడిగి తెలుసుకున్నారు. ఒక కళాఖండం రూపొందించటానికి ఎంత కాలం పడుతుందని అడిగి తెలుసుకున్నారు.అలాగే ఇక్కడి మార్కెటింగ్ సదుపాయాల గురించి వాకబు చేసారు. ధరలు ఎలా ఉంటాయి? అవి గిట్టుబాటు అవుతాయా? లేదా? అని పద్మావతితో అడిగి తెలుసుకున్నారు. భానోదయ కలంకారి మరో నాలుగు చోట్ల కళాకారులను ప్రోత్సహిస్తున్నామని కళలో శిక్షణ ఇస్తున్నామని పద్మావతి వివరించారు.వారి చొరవను డెప్యూటీ కమిషనర్ అభినందించారు.నిరక్షరాస్యులుకూడా అద్భుతంగా కలంకారి కళను నేర్చుకోవటం కనువిందు చేసే విధంగా చిత్రించటంను గమనించిన డెప్యూటీ కమిషనర్ కళాకారులను అభినందించారు. బ్రిటిష్ డెప్యూటీ హై కమిషనర్ గ్యారెట్ విన్ ఒవేన్, భారత డెప్యూటీ హైకమిషనర్ ఖాజామొహిద్దీన్,పివిఆర్ గ్రూప్స్ డైరెక్టర్స్ జనార్ధన్‌రావు జె పవార్, పరమేశ్వరరావు వి.పవార్,రమణస్వామి తదితరులున్నారు.



చీరపై కలంకారి కళను లిఖిస్తున్న కళాకారులను,కళను పరిశీలిస్తున్న బ్రిటిష్ డిప్యూటీ కమిషనర్ గ్యారెట్ విన్ ఒవేన్

## ఆపదమొక్కులవాడికి శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వ రస్వామి ఆలయంలో సోమవారం ఉదయం సాలకట్ల ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పర్వదినం సందర్భంగా శ్రీరంగం నుంచి తీసుకువచ్చిన నాలుగు పట్టువస్త్రాలను ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అలంకరింపజేశారు. మిగిలిన రెండు వస్త్రాలలో ఒకటి దేవదేవుడు ఉత్సవమూర్తి మలయప్పస్వామికి, మరొకటి విశ్వక్సేనులకు అలంకరించారు. ఆణివార ఆస్థానంలో భాగంగా ఉదయం 7గంటల నుంచి 9 గంటల వరకు బంగారువాకిలిలో ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామివారు గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేశారు. అనంతరం ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు,బంగారువాకిలి వద్ద ఆస్థానంలో వేంచేపు చేసిన ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదించారు. ఇక్కడే శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు తలకు స్వామివారి పాదవస్త్రంతో పరివట్టం కట్టుకుని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి "నిత్యైశ్వర్యోభవ" అని స్వామివారిని ఆశీర్వదించారు. అనంతరం వేదోక్తంగా పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి ఆలయ తరపున ఇఒ ఏవి ధర్మారెడ్డి కి వరుస క్రమంలో "లచ్చన" తాళపు చెవి గుత్తిని చేతికి తగిలించి హారతి ,చదనం, తాంబూలం,తీర్థం,శఠారి మర్యాదలు చేశారు. అనంతరం ఆ తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాల చెంత ఉంచడంతో ఆణివార ఆస్థానం ముగిసింది.

## అసెంబ్లీ ఓఎస్‌డి ప్రభాకర్‌కు విశ్వగురు వరల్డ్స్ జీవిత సాఫల్య పురస్కారం



ఓఎస్‌డీ డాక్టర్ ప్రభాకర్

**సచివాలయం, జూలై17, ప్రభాతవార్త:** ప్రముఖ రచయిత ఏపీ అసెంబ్లీ ఓఎస్‌డీ డాక్టర్ ప్రభాకర్‌కు జీవిత సాఫల్య పురస్కారం అందజేస్తున్నట్టు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రభాకర్ సాహిత్య రంగంలో సామాజిక సేవా రంగంలో నాలుగు దశాబ్దాలపాటు అందించిన సేవలకు గాను ఈ పురస్కారం అందిస్తున్నట్టు పేర్కొంది. వైఎస్సార్ జిల్లా పొద్దుటూరులో జన్మించిన ప్రభాకర్ ఎంఎ పట్టభద్రులు, ఏపీ టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో అధికారిగా పనిచేసి రిటైర్డ్ అయిన తర్వాత ప్రస్తుతం ఏపీ అసెంబ్లీ ఛీఫ్ విప్‌కు ఓఎస్‌డీగా పనిచేస్తున్నారు. వీరు ప్రభుత్వ అధికారిగా పనిచేయడమే కాకుండా అనేక గ్రంథాలను రచించారు. అభివృద్ధి-సంక్షేమం, నోమోర్ టీయర్స్, జననం-జీవనం-మరణం, వాయులీన విద్వాంసులు శ్రీ పెద్ద జమాలప్ప వంటి పుస్తకాలను రచించారు. మంచుపల్లకి, రాగం తానం పల్లవి, వీరులు-వైద్యులు- విద్వాం సులు పుస్తకాలు త్వరలో వెలువడనున్నాయి. వీరికి గతంలో సాహితీమిత్ర, ఆంధ్రరత్న, తెలుగురత్న పురస్కారాలతో పాటు ఏసియన్ వేదిక్ కల్చర్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ నంచి గౌరవ డాక్టరేట్ లభించింది. విశ్వగురు ఇంటర్నేషనల్ జీవిత సాఫల్య పురస్కారాన్ని విజయవాడలో జరిగే ఒక కార్యక్రమంలో రాజ్య సభసభ్యులు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి తనయుడు రామనాథ్ ఠాకూర్ చేతుల మీదుగా అందించనున్నట్టు విశ్వగురు వరల్డ్ సంస్థ సిఈవో సత్యవోలు రాంబాబు ఆ ప్రకటనలో తెలిపారు.

# విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధం

### అట్టహాసంగా ఎస్కేయు స్నాతకోత్సవం

### విద్యార్థులు సవాళ్లను స్వీకరించాలి

### రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, సమర్థనం సంస్థ వ్యవస్థాపకుడు మహంతేష్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం

### 58 బంగారు పతకాలు,71 పిహెచ్‌డి పట్టాలను విద్యార్థులకు అందజేసిన గవర్నర్

### 9150 విద్యార్థులకు పట్టాలు అందజేత

**ఎస్కేయూ,జూలై 17,ప్రభాతవార్త:** శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీలో 21వ స్నాతకోత్సవం సోమవారం కన్నులపండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కులపతి హోదాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిధిగా హాజరై అధ్యక్షత వహించారు.విశిష్ట అతిధిగా ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి,జిల్లా కలెక్టర్ యం.గౌతమి,ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి,సెంటర్ యూనివర్శిటీ విసి కోరీ,స్పిరిట్ స్పోర్ట్స్ ఇండియా అవార్డు మరియు దివ్యజ్ఞాన ఎంపవర్మెంట్ అవార్డు గ్రహీత మహంతేష్,జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రంగజనార్థన్,యోగి వేమన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్,జడ్పిచైర్మన్ బోయ గిరిజమ్మ,మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీలో 21వ స్నాతకోత్సవంలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఎస్కేయూ నుండి గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న నేటి ముఖ్య అతిధి,వక్త డాక్టర్ మహంతేష్‌కి అభినందనలు.క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా అధ్యక్షుడిగా అతను దృష్టి లోపం ఉన్న యువ ఆటగాళ్లను క్రికెట్‌ను కెరీర్‌గా కొనసాగించమని ప్రోత్సహించాడు.దేశంలోనే అంధుల క్రికెట్‌కు మరింతగా అభివృద్ధి చెందడానికి మరియు మరింత గుర్తింపు పొందడానికి డాక్టర్ మహంతేష్ కృషి చేస్తున్నాడని కొనియాడారు.డీగ్రీలు పొందుతున్న విద్యార్థులందరికి హృదయపూర్వక అభినందనలు.ఇందుకు మీ కృషి,అంకిత భావం,అంచలంచలమైన నిబద్ధత మీ జీవితంలో ఈ కీలక క్షణానికి మిమ్మల్ని నడిపించాయన్నారు. విద్యార్థులు ఎన్నో రోజులు శ్రమించి సవాళ్లను అధిగమించి,మేధో పరిధులను విస్తరించి విజయవంతంగా పూర్తి చేశారన్నారు. విశ్వవిద్యాలయంలోని గ్రాడ్యుయేషన్‌లో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు,అధ్యాపకులు అడ్మినిస్ట్రేటివ్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.విశ్వవిధ్యాలయంలో మీరు పొందిన జ్ఞానం మరియు నైపుణ్యాలు నిర్దేశించిన ప్రాంతాలను నావిగేట్ చేయడానికి మరియు సమాజంలో సానుకూల ప్రభావాన్ని చూపడానికి మీకు సహాయపడతాయన్నారు.ఈ రోజు మీరు మీ డిగ్రీలను స్వీకరిస్తున్నప్పుడు ఇది మీ అభ్యాస ప్రయాణానికి ముగింపు కాదని,జ్ఞానం కోసం జీవితకాల అన్వేషణకు నాంది అని గుర్తించుకోవాలన్నారు.భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విజయాన్ని కేవలం భౌతిక సంపద లేదా వృత్తిపరమైన విజయాల ద్వారా కొలవబడదు. మీరు ఇతరుల జీవితాలను ఎలా స్పృశిస్తారు,మీ చుట్టూ ఉన్న వారికి ఎలా ఉద్దరిస్తారు,మీరు ఎలా సహకరిస్తారనే దానిపై నిజమైన విజయం ఉంటుంది.మానవాళి పురోగతికి అని అన్నారన్నారు.

**మహంతేష్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన గవర్నర్:** క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా అధ్యక్షులు,స్పిరిట్ స్పోర్ట్స్ ఇండియా అవార్డు గ్రహిత దివ్యజ్ఞాన ఎంపవర్మెంట్ అవార్డు గ్రహిత,సమర్థనం సంస్థ వ్యవస్థాపకుడు మహంతేష్‌కు వర్శిటీ డాక్టరేట్‌ను రాష్ట్ర గౌవర్నర్ అందజేశారు. శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీలో 21వ స్నాతకోత్సవం సందర్భంగా ఎస్కేయూ పరిధిలో 2022 సంవత్సరంలో డిగ్రీలో పూర్తి చేసుకున్న 9150 మందికి పట్టాలను అందజేశారు. పీజీ,ఎంఫిల్,పిహెచ్డీ పూర్తి చేసిన 1143 మందికి పట్టాలను అందజేశారు.



సోమవారం శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీలో 21వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తున్న ఎపి గవర్నర్ అబ్దుల్ నజీర్

# ఆదివారం అమావాస్య: భోళాశంకరుని దర్శనానికి నిరీక్షణ

## రికార్డు స్థాయిలో 8వేల రాహుకేతుదోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడు తుంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది. రెప్పపాటు శివయ్య దర్శనం కోసం భక్తులు తహ తహలాడారు. కనీసం క్యూలైన్లో ప్రవేశిస్తే 4గంటలు పట్టింది. స్థానికులకు కూడా ప్రవేశించలేని దుస్థితి చోటు చేసుకుంది. సాధారణంగా ఇక్కడి ఆలయంలో అభిషేకాలకు పది మందిని మాత్రమే అనుమతించాలి. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా వచ్చిన భక్తులను సంతృప్తి పరచుటకు పాలకులు అధికారులు చొరవచూపు తున్నారు.ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల అభిషేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 8 వేలు దాటాయంటే ఇక రద్దీ అర్థమౌతుంది. సోమవారం ఉదయంనుంచి సాయంత్రం వరకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కంచుగడప వద్ద తిష్టవేసి దళారుల ఆట కట్టించారు.ఆలయంలో రోజురోజుకు దళారుల దందాలు, ఆగడాలు మితిమీరిపోతున్నట్లు గుర్తించి కట్టడికి చర్యలు తీసుకున్నారు.అమావాస్య సందర్భంగా ఆలయ ఇఓ కె వి సాగర్‌బాబు ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.

**ఇఓ వ్యక్తిగత పర్యవేక్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని ముందుగానే గుర్తించిన ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు,డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమీక్షించుకున్నారు. ఎవరు పిఆర్‌ఓ కార్యాలయం, ఎవరు దళారులో అర్థం కాని పరిస్తితి, ఈ నేపథ్యంలో ఆదివారం అమావాస్య కావటంతో ఇక్కడ భక్తుల రద్దీని గుర్తించి పొద్దుపొడవక ముందే ఇద్దరు ఇద్దరు అధికారులు క్యూలైన్ల వద్ద దర్శనం ఇచ్చారు. క్యూలైన్లలోభక్తులు ఇబ్బంది పడకుండా ఇఓ సాగర్‌బాబు, ఆయన సహచరులు ఇటు అటు తిరుగుతూ భక్తులను సత్వరంగా దర్శనాలకు పంపారు.ఇక ఇఓ సుమారు 4 గంటల పాటు కంచుగడప వద్ద నిల్చొని క్రమబద్ధీకరించారు. ముఖ్యంగా ఆయన కంచుగడప వద్ద నిల్చొని 'దళారుల ఆట కట్టించారని' చెప్పవచ్చు. ఇఓ అక్కడ నిలబడటంతో సెక్యూరిటీ, హోంగార్డులు ధైర్యంగా దళారులను ప్రవేశించకుండా విధులు నిర్వహించారు.అధికారులు అందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు ఎండలను సైతం లెక్క చేయక వేల మంది పూజలు జరిపించుకున్నారంటే రద్దీ అర్థమౌతుంది.

**వేసవి, వరుస సెలవులతో పెరిగిన రద్దీ:** అమావాస్య వరుస సెలవులతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ భారత దేశం నుంచే కాకుండా ఉత్తర భారత దేశం నుంచి కూడా భక్తులు సునామిలా వచ్చారు.అయితే క్యూలైన్లలోకి వచ్చిన వారు నిరాశ పడకుండా ఇఓ పసి బిడ్డలకు పాలు, వృద్దులు,మధ్యవయస్కులకు మజ్జిగ అందించారు. అంతేకాక వృద్దులు, గర్భిణీ మహిళలకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి ఆ క్యూలైన్ నుంచి అనుమతించారు. శీఘ్ర దర్శనం జరిపించి ప్రశంసలందుకున్నారు.అలాగే ఆలయ సిబ్బంది సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్‌ఇన్స్పెక్టర్లు హరియాదవ్,సుదర్శనం నాయుడు,ఎస్‌పిఎస్ సిబ్బంది, సెక్యూటిరి సిబ్బంది సహకరించారు.



కంచుగడప వద్ద ధర్మకర్తల మండలి చైర్మెన్, ఇఓ,డిప్యూటీ ఇఓ పరిశీలిస్తున్న దృశ్యం


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పశుసంవర్ధక శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
No.AHF02-COOR0EXB/1/2023-P&E SEC-DAH, తేది: 17.07.2023
పశుసంవర్ధక శాఖ, ఆంధ్రప్రదేశ్ వారు స్వాతంత్ర్య దినోత్సవం-2023 సందర్భముగా శకటము తయారుచేసి ప్రదర్శించడం కొరకు అధీకృత ఏజెన్సీ ఎంపిక గురించి ఇ-టెండర్లు కోరడమైనది. టెండర్ డాక్యుమెంట్ ఆన్‌లైన్‌లో తెరుచు తేది: 18.07.2023 వివరాలు: https://tenders.apeprocurement.gov.in. ఫోన్: 9963994094.
DIPR.No.10211/CL/Advt/1/1/2022-23, తేది: 17.07.2023 సం/- డైరెక్టర్

KAKINADA MUNICIPAL CORPORATION
e-PROCUREMENT NOTIFICATION
Roc No.19565/2023/E2, Dated: 17-07-2023
Tenders invited through ap e procurement platform for 09 works with an estimated contract value of Rs.9,87,37,350/- from the eligible contractors in the following manner.
Five Works for an amount of Rs.4,01,62,696/-
Last date and time for downloading bid documents: 28.07.2023 upto 02-00 PM
Last date and time for submission of bids: 28.07.2023 upto 02-30 PM
Four Works for an amount of Rs.5,85,74,654/-
Last date and time for downloading bid documents: 08.08.2023 upto 02-00 PM
Last date and time for submission of bids: 08.08.2023 upto 02-30 PM
Tender Inviting Authority: Commissioner, Municipal Corporation, Kakinada, Mail: Call Centre Phone: 0884-2357722
Further details can be seen at 'e' procurement market place @ www.apeprocurement.gov.in
Yours faithfully,
Sd/- Dr. R. Mahesh Kumar, IAS,
Commissioner,
Municipal Corporation,
Kakinada

వార్త

సముద్రం తన తీరాన్నిదాటి ఎరగదు,
మనిషి జీవన మరణాలు దాటి ఎరగడు.
- గుంటూరు శేషేంద్రశర్మ

# పతనం అంచున ప్రజారోగ్యం!

జనారోగ్యమే జాతిమహాభాగ్యమే ఆశయంగా అహర్నిశలు కృషిచేస్తున్నామని దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యవ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని చెప్పొచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా అందరికి వైద్యం అనేది కనుచూపుమేరలో కన్పించడం లేదు. ఇన్నేళ్ల తర్వాత కూడా భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలేచెబుతున్నాయి. మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా ప్రజారోగ్యాన్ని పతనం అంచుకు తీసుకుపోతున్నాయి. నాణ్యతలేని మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. భారత దేశంలో నకిలీ మందుల వ్యాపారం విలువ పదిహేను నుంచి ఇరవై వేలకోట్లవరకు ఉండవచ్చునని అనధికార అంచనా. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న నకిలీ మందులను మార్కెట్లో ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ఈ నకిలీ మందుల వ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభంకాకపోయినా రాను రాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. గతంలో ఒకసారి ముంబాయిలో ఒక ఆస్పత్రిలో మానిటాల్ అనే మెదడువాపు వ్యాధికి వాడే మందులో కల్తీ జరగడంతో ఏకంగా పద్నాలుగు మంది మరణించారు. ఆనాటి ప్రభుత్వం జస్టిస్‌లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధాల విభాగాలు లొసుగులను, వైఫల్యాలను ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలను, ప్రతిపాదనలను, సిఫార్సులను పాలకులు పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడివైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీ మళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగిపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యం దెబ్బతినడమేకాక ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నాడు. అసలు వైద్యఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం వల్లనే ఈపరిస్థితులు దాపురిస్తున్నాయి. మొన్న కరోనా విస్తరించి లక్షలాది మందిని గడగడలాడిస్తున్నప్పుడు కూడా నకిలీ,నాసిరకం విజృంభించాయి. ఆ సమయంలో భారత దేశ ఆరోగ్యవ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా, బలహీనంగా ఉందో బయటపడింది. మందులు, డాక్టర్లు అటుంచి కనీసం మౌలికవసతులు కూడా లేవనే విషయం వెలుగు చూసింది. దాహం వేసినప్పుడు బావితవ్వుకున్నట్లు కరోనా విజృంభించి వేలాదిమందిని అస్వస్థపాలు చేసిన తర్వాత కానీ పాలకులు కళ్లు తెరవలేదు. అసలు అంత మంది రోగులకు వెంటిలేటర్లు, మాస్క్‌లు లాంటి కనీస అత్యవసరాలు కూడా తీర్చలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉన్న వెంటిలేటర్లకు అధికంగా ఎనభైశాతంపైగా కావాలని వైద్యవర్గాలే అంచనా వేశాయి. అప్పటికప్పుడు ఆస్పత్రి నిర్మాణం, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారు చేయడంలో నిమగ్నం కావాల్సివచ్చింది. చివరకు ప్రాణాపాయస్థితిలో ఉన్న రోగులకు ఆక్సిజన్ అందించలేకపోవడంతో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. దేశవ్యాప్తంగాదారిద్ర్య రేఖకు దిగువనున్న కోట్లాది బడుగువర్గాలకు వైద్యం అందుబాటులో లేదనే చెప్పొచ్చు. నేటికీ గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హత, అనుభవం లేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం వైద్యుల్లా చెలామణి అవుతున్న వారిలో 18.8 శాతం మందికి మాత్రమే పూర్తి అర్హతఉన్నట్లు వెలుగుచూసింది. అలాగే అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగ విధానాల్లోని వైద్యులతో కలిపి భారత్‌లో లక్ష జనాభాకు కేవలం ఎనభై మందివరకే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టా కలిగిన వారు లక్షకు ముప్పైఆరు మంది మాత్రమే. ప్రమాణాల ప్రకారం వైద్యుల రోగనిష్పత్తి ప్రతి వెయ్యిమంది రోగులకు ఒక డాక్టర్ ఉండాలి. కానీ భారత్‌లో లక్ష మందికి ఒక డాక్టర్ కూడా లేదు. ఇక రోగనిర్ధారణ పరీక్షా కేంద్రాల వ్యవహారం ఒక మిథ్యగా తయారైంది. ఎలాంటి అనుమతులు పొందకుండా దేశవ్యాప్తంగా పరీక్షాకేంద్రాలు లక్షల సంఖ్యలో నడుస్తున్నాయి. వీటిని క్రమబద్ధీకరణ చేసేందుకు నిర్దిష్టమైన చట్టరూప కల్పనకు చేస్తున్న ప్రయత్నాలు దశాబ్దాల తరబడి పెండింగులో పెట్టారు. వ్యాధిని సకాలంలో గుర్తించడం జరగకపోతే జబ్బుముదిరి ప్రాణాలను బలితీసుకుంటాయనేది అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్‌లో అకాల మరణాలకు చాలావరకు సాంక్రమితేతర వ్యాధులే కారణమవుతున్నాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించింది. మరొకపక్క వాతావరణంలో వచ్చిన మార్పులు, సీజన్‌మారిన తర్వాత వచ్చేవ్యాధులు డెంగ్యు, చికెన్ గున్యా, మలేరియా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలు ప్రజారోగ్యంపై దాడిచేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ వర్షాకాలంలో ప్రజారోగ్యానికి అత్యంత క్లిష్టపరిస్థితులు ఏర్పడబోతున్నట్లు వైద్యరంగనిపుణులే అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు,
వర్తమానాన్ని ఆలోచించని వాడు,
భవిష్యత్తుపై ఆశ లేనివాడు
మనిషిగా మనలేడు.



పెంట్రో

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం
ఈ రెండింటి మధ్య ఎగిరిపడే
ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

# ప్రజావాక్కు



## పాలనా వైఫల్యం

ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుని రెక్కీ నిర్వహించి మరీ కిరాతకంగా హత్యచేశారంటే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా దిగజారిపోయిందని చెప్పవచ్చు అదీ విద్యామంత్రి సొంత జిల్లాలో రోజూహత్యలు, అత్యాచారాలు, కిడ్నాప్‌లు పత్రికల్లో పతాక శీర్షికల్లో వస్తున్నాయి. అయినా పాలకులు తమకు బాధ్యత లేదన్నట్లు అమాయకంగా నటిస్తున్నారు. పోలీసులు సైతం ఏదో పాతకక్షలు అంటూ ముక్తాయిస్తున్నారు. కేసుల నమోదు తీరు చూస్తుంటే ఏ ఒక్కరికీ న్యాయస్థానంలో శిక్షపడే పరిస్థితి లేదు. పాలనాయంత్రాంగం మొత్తం భ్రష్టు పట్టిపోయింది. ఐ.ఎ.ఎస్, ఐపిఎస్అధికారులు సైతంన్యాయస్థానాల ముందు తలలు వంచడానికి సిగ్గుపడటంలేదు. ప్రజలు రాష్ట్రం వదిలిపోవాల్సిందే. అన్న భావనకు వస్తున్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## రాజ్యాంగ ఉల్లంఘనలకు జవాబుదారీ ఎవరు?

రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా ఇసుక మాఫియా చెలరేగిపోతున్నది. నదీగర్భం నుంచి రేపన్నది లేదన్నట్లు తవ్వుకుపోతున్నారు. ఇందుకు అధికారపార్టీ నాయకులే సూత్రధారులు, పాత్రధారులు. ఇకరెవెన్యూ పోలీసుశాఖల తీరు చెప్పేదేముంది? ఎవరి వాటావారికి! ఇలా అక్రమంగా తవ్వుకుపోయే వాళ్లకుపోలీసు సిబ్బందే పహారా కాయడం పత్రికల్లో చూశాం. వాటాల్లో తేడాలువచ్చి నేతల మధ్య తగవులు, నిత్యకృత్యమైపోయాయి. ఈదోపిడీలో ఇరుక్కుపోయి, డబ్బురాక ఆత్మహత్యలుచేసుకున్నవారు సైతంఉన్నారు. ఈ నేపథ్యంలో గత మార్చి మాసంలో జాతీయహరిత ట్రిబ్యునల్ ఇసుక అక్రమ తవ్వకాలపై నిషేధం విధిస్తే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం, సుప్రీంకోర్టు కూడా సమర్థించడం తాజా పరిణామం.

-జి.కృష్ణ, కృష్ణాజిల్లా

## వరదభయం లేనిది అమరావతికే?

ఈసంవత్సరం వర్షాకాలం ఆరంభంలోనే దేశ రాజధాని ఢిల్లీని వరదలు ముంచెత్తాయి. ప్రముఖ నగరాలు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌వంటి నగరాల్లోకూడా వర్షం/వరదల బెడద అంతా ఇంతా కాదు. మరి అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిన తర్వాత8సంవత్సరాలుగా ఎటువంటివరద తాకిడి చూడలేదు. నిజానికి అమరావతి అన్ని విధాలా మన రాష్ట్రరాజధానికి తగిన ప్రాంతం. అమరావతికి ప్రత్యామ్నాయం లేదు. పాలకులు ఇప్పటికైనా తమ సంకుచిత ఆలోచనలకు స్వస్తి చెప్పి అమరావతిని మాస్టర్‌ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## వరదల బీభత్సం

దేశంలో కొన్నిరాష్ట్రాలు వర్షాభావంతో సతమతమవుతుంటే ఉత్తరాది రాష్ట్రాలు కొన్నిరికార్డుస్థాయి వర్షాలు, వరదలతో విలవిల్లాడు తున్నాయి. వారం రోజుల వ్యవధిలో లక్షలకోట్ల ఆస్తి నష్టం తోగజగజవణుకుతున్నాయి. హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, జమ్మూకాశ్మీర్, రాజస్థాన్ భారీవర్షాలతో అతలాకుతలమయ్యాయి. జనజీవనం స్తంభించిపోయి 120 మందికిపైగా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం 2013 ఉత్తరాఖండ్ ఆకస్మిక వరదలు తరువాత ప్రతియేటా ఏదోఒక చోట ఇలాంటి ప్రకృతివైపరీత్యాల తీవ్రతను దేశం చవిచూస్తోంది. పర్యావరణ అసమతుల్యత, విధ్వంసకర అభివృద్ధి కారణంగా ఇటువంటి పరిస్థితులు తలెత్తుతున్నాయి. రియల్ ఎస్టేట్‌వ్యాపారం విస్తరించి, పట్టణాలు, నగరాల్లోని నీటి ప్రవాహ మార్గాలు పెద్దఎత్తున ఆక్రమణకు గురయ్యాయి. వీటిని తక్షణం తొలగించకపోతే భవిష్యత్తులో మహానగరాలు తరచుగా ముంపునకు గురవుతాయని పర్యావరణ వేత్తలు చేస్తున్న హెచ్చరికలు మన పాలకులకు చెవికెక్కడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## వికలాంగులకు ప్రత్యేక శాఖ

తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగుల వివిధ సమస్యలపై అధికారులకు ఇచ్చినదరఖాస్తులు వివిధశాఖల్లో కొన్ని సంవత్సరాలుగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటున్నాయి. న్యాయంకోసం పోలీసుస్టేషన్‌లో రెవెన్యూశాఖలో చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటున్నాయి. 2016వికలాంగులచట్టం సెక్షన్ 92 ప్రకారం వివక్షత చూపుతున్న అధికారులపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలి. ఆచట్టంపై అన్నిశాఖల అధికారులకు అవగాహన కల్పించాలి. వీరి దరఖాస్తులు వెంటనే పరిష్కరించే వి ధంగా తగిన చర్యలుతీసుకోవాలి. ఆఫీసులచుట్టూ వికలాంగులు అనేక సార్లు తిరగలేకపోతున్నారు. వారి దరఖాస్తులు పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

## యువతకు ఉపాధి కల్పించండి!

ఏ రాజకీయ పార్టీ అయినా హామీలు ఇచ్చేముందు దేశ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, అన్ని కోణాల్లో ఆలోచించి ఒక నిర్ణయంతీసుకోవాలి. ఇచ్చేహామీలు ఆచరణయోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులున్నాయా? ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటి? తదితర అంశాలను నిపుణులతో చర్చించి హామీలివ్వాలి. ఈ విషయంపైరాజకీయపార్టీ నేతలందరూ బాగా ఆలోచించి యువతకు ఉపాధి కల్పించడంలో శ్రద్ధ చూపాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కోరలు చాస్తున్న కరవు ఛాయలు

**మొన్నటిదాకా కరోనా విజృంభణతో ప్రజలు అతలాకుతలమైనారు. ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నవేళ మరోరూపంలో కరవు మేఘాలు కమ్ముకుంటున్నాయి. ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండడం ఎంతో అవసరం. అలా కాకుండా ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తే ఆహార, ఆర్థికసంక్షోభంవైపు దారితీస్తుంది. ప్రభుత్వాలకు స్థితప్రజ్ఞత, ముందుచూపు ఎంతో అవసరం. 'చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదు' బతకడం అంటే మనం మాత్రమే జీవించడం కాదు. రైతులు ఏడ్చిన రాజ్యం పొడుగెల్లదు. ఇది రైతుల ఒక్కరి సమస్య మాత్రమే కాదు యావత్ భారతజాతి సమస్యగా భావించాలి.**



మేకిరి దామోదర్

అన్నదాత ఇంట్లో సిరులు కురిపిస్తూ దేశం, రాష్ట్రం అన్నపూర్ణగా వెలుగొందేలా చేసే వానాకాలం సీజన్‌లో మనదేశంలో ఉత్తరాదిన అతివృష్టి, దక్షిణాదిన అనావృష్టి తాండవించే ఛాయలు కమ్ముకున్నాయి. ఈ సీజన్లో వాతావరణ పరిస్థితులు, అడపాదడపా పడే వర్షాలతో రాష్ట్రంలో పంటల సాగు చేయడంలో అనూహ్యపరిణామాలు కొనసాగుతున్నాయి. జూన్, జులైనెలలో నేటికీ వర్షాలు లేకపోవడంతో విత్తనాలు వేసినా మొలకెత్తకపోవడం, అక్కడక్కడ మొలకెత్తినవి వర్షాలు లేక ఎండిపోవడం జరుగుతుంది. వరినారు పోసిన తర్వాత ఎండిపోవడంతో రైతులు మళ్లీమళ్లీ విత్తనాలు, వరినార్లు పోయాల్సివస్తుంది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 36 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు అయ్యాయని తెలుస్తోంది. అందులో సుమారు నాలుగు లక్షలకుపైగా ఎకరాల్లో దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అందులో సుమారు నాలుగు లక్షలకుపైగా ఎకరాల్లో దెబ్బతిన్నట్లు తెలుస్తుంది. అందులో వరి రెండు లక్షల ఎకరాలు, పత్తి లక్షన్నర ఎకరాలు, మొక్కజొన్న, కంది ఇతర పంటలు కలిసి మరో 50వేల ఎకరాలలో మూడుసార్లు విత్తనాలు వేయడం గమనార్హం. వర్షాకాలం సీజన్లో అరకొర వర్షపాతంతో రైతులు వారి పొలాల్లో మూడుసార్లు విత్తనాలు నాటినవి తడి లేక మొలకెత్తకపోవడంతో రైతులకు ఆర్థిక భారం పెరిగిపోతుంది. ఇప్పటికీ వానలులేక పంటల సాగుకు తీవ్ర ఆలస్యం అవుతుంది. దీనితో రైతులు ప్రతిరోజు విత్తనాలు నాటి మేఘాలవైపు చూస్తున్నారు. ప్రతిరోజు వాతావరణం మేఘావృతం అవ్వడం. ఉక్కపోతగా ఉంటుంది కానీ వర్షం మాత్రం పడడం లేదు. ఆకాశం మేఘావృతం కావడమే తప్ప భారీ వర్షాల జాడే లేదు. ఇలా మన రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో రాష్ట్ర రైతాంగం బెంబేలెత్తిపోతున్నారు. వర్షం కురవకపోగా, వర్షాకాల సీజన్ దాటిపోతున్న తరుణంలో కరవు ఛాయలు కమ్ముకుంటున్నాయని ఆవేదన చెందుతున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే కరవును ఎదుర్కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడానికి సంసిద్ధం కావాల్సిఉంది. కరవు అంచనా, వర్షాపాతం ఆధారంగా కరవును అంచనా వేస్తారు. దానికి కొన్ని ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. అది ఇలా లెక్కిస్తారు. వరుసగా ఇరవై ఒక్క రోజులు వర్షం పడకపోతే కరవు ఛాయలు నెలకొన్నట్లుగా భావిస్తారు. అలాగే ఇరవై ఒక్క రోజుల నుండి 28 రోజులు వర్షం కురవకపోతే కరవు కింద అంచనా వేస్తారు. ఇక పోతే 28 నుంచి 43రోజులు వాన రాకపోతే 'తీవ్రమైన కరవు'గా



నిర్ణయిస్తారు. అలాగే పడాల్సిన దానికన్నా 19శాతం లోపు వర్షపాతం తక్కువ పడితే 'లోటు' వర్షపాతంగా, 35 శాతం లోపు పడితే 'కరవు' ప్రాంతంగా 35పైన పడితే 'తీవ్రమైన కరవు'గా భావిస్తారు. వర్షం పడాల్సిన దానికంటే 25 శాతంలోపు ఉన్న జిల్లాలు మనరాష్ట్రంలో ఇప్పుడు 30జిల్లాలు ఉన్నాయి. 51 శాతం నుంచి 75 శాతం ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్‌లో పడింది. వర్షపాతం మొత్తం 119.0 ఎంఎంకుగాను 66.9శాతం పడింది. దీనికి గానులోటు 44 శాతం తక్కువగా ఉంది. 20 శాతంలోపు జిల్లాలు సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణ ఖేడ్, నల్గొండ, నాగర్‌కర్నూలు జిల్లాలు ఉన్నాయి. ప్రభుత్వ గణాంకాల మేరకు వానాకాలంలో 1.34 కోట్ల ఎకరాల్లో పంటలు వేయాలి. కానీ వర్షాభావంతో సాగు విస్తీర్ణం తగ్గినట్లు తెలుస్తుంది. ఈ పరిస్థితులు ఇలానే మరోపదిరోజులు కొనసాగితే వరి మినహా తక్కువ కాలంలో పండే మెట్టపంటల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలి. ఆ వైపుగా రైతులను చైతన్యపరచాల్సి ఉందని వ్యవసాయశాఖ నిపుణులు సూచిస్తున్నారు. ఇలాంటి కరవు పరిస్థితుల నుండి ప్రభుత్వాలు గుణపాఠం నేర్చుకొని ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు వానాకాలం కంటే ముందే మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. కొద్దిపాటి వర్షం పడినప్పటికీ ఆ నీరును వృథా కాకుండా చివరి ఆయుకట్టు వరకు సాగునీరు వెళ్లేలా ప్రణాళికలు విధి విధానాలు అమలు జరపాల్సి ఉంది. రుతుపవనాల రాక ఆలస్యంతోపాటు ఎల్‌నినో వాతావరణ పోకడ ప్రభావంతో మనదేశంలో 70 శాతం వర్షపాతానికి కారణమయ్యే నైరుతి రుతుపవనాలను దెబ్బతీసినట్లు తెలుస్తుంది. వర్షాలు తగ్గడానికి దీని ప్రభావం కావచ్చు అని అంచనా వేస్తున్నారు. దీనితో ఆహార ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం ఉంటుంది. దీని మూలంగా పంటల దిగుబడులు తగ్గితే నిత్యవసరాలకు కొరత ఏర్పడవచ్చు. ఫలితంగా ధరలు పెరగవచ్చు అని తెలుస్తుంది. ఈ ప్రత్యేక అసాధారణ, వాతావరణ పరిస్థితులు, కరవు పరిణామాల నుండి రైతాంగాన్ని, ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖలను వెంటనే అప్రమత్తపరిచి తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, కరవు కోరల నుండి రైతాంగాన్ని, ప్రజలను కాపాడాలి. వెంటనే రాష్ట్రం ఈ ప్రత్యేక నివేదికలు కేంద్రానికి పంపిస్తూ, రాజకీయాలకతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే విపత్తునుండి ప్రజలను కాపాడాల్సిఉంది. మొన్నటిదాకా కరోనా విజృంభణతో ప్రజలు అతలాకుతలమైనారు. ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న వేళ మరోరూపంలో కరవు మేఘాలు కమ్ముకుంటున్నాయి. ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండడం ఎంతో అవసరం. అలా కాకుండా ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తే ఆహార, ఆర్థికసంక్షోభంవైపు దారి తీస్తుంది. ప్రభుత్వాలకు స్థితప్రజ్ఞత, ముందుచూపు ఎంతో అవసరం. 'చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదు' బతకడం అంటే మనం మాత్రమే జీవించడం కాదు. రైతులు ఏడ్చిన రాజ్యం పొడుగెల్లదు. ఇది రైతుల ఒక్కరి సమస్య మాత్రమే కాదు యావత్ భారతజాతి సమస్యగా భావించాలి. ●

# అధ్యక్ష మార్పుతో పార్టీకి జరిగే మేలు ఎంత?

డాక్టర్ తిరుణహరిశేషు

ఎన్నికలు జరగబోతున్న రాష్ట్రాలలో బిజెపి పార్టీ చేపట్టిన సంస్థాగత మార్పుల్లో భాగంగా తెలుగు రాష్ట్రాల పార్టీ అధ్యక్షులను మార్చివేయడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిపోయింది. ఎలాంటి ముందస్తు సంకేతాలు లేకుండా భారతీయజనతాపార్టీ ఎందుకు ఈ మార్పులు చేసిందనే దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ రాష్ట్ర పర్యటన ఖరారుఅయిన తరువాత హడావుడిగా రాష్ట్ర అధ్యక్షుడైన బండి సంజయ్ కుమార్‌ని మార్చి కేంద్ర మంత్రిగా ఉన్న గంగారపు కిషన్‌రెడ్డికి నాలుగోసారి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. మంత్రి పదవిని వదులుకోవడానికి కిషన్‌రెడ్డి, అధ్యక్ష బాధ్యతలను వదులుకోవడానికి బండి సంజయ్ సుముఖంగా లేని సందర్భంలోకూడా బిజెపి అధిష్టానం ఈమార్పులు చేపట్టడం మరొక ఐదునెలలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో అధ్యక్షమార్పు బిజెపికి నష్టం చేస్తుందా లేక ఎంత మేరకు కలిసివస్తుంది అనేఅంశంపై విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. బండిసంజయ్ రెండు సంవత్సరాల క్రితం రాష్ట్ర శాఖ బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన ఉప ఎన్నికలలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అనుకూలమైన ఫలితాలనే సాధించింది. అయితే బండి సంజయ్ దూకుడు పార్టీ బలంగా ఎదగడానికి దోహదపడింది. కానీ పార్టీని సమిష్టిగా నడిపించడంలో పాత కొత్త నాయకుల మధ్య సమన్వయం సాధించడంలో బండి సంజయ్ వైఫల్యం, ఎన్నికలకు ముందు కొత్తవారిని పార్టీలో చేర్చుకోవడంలో చొరవ చూపకపోవడం, పార్టీలో గ్రూపు రాజకీయాలను అదుపు చేయలేకపోవడం లాంటి అంశాలు ఎన్నికలలో పార్టీని గెలిపించలేవని బిజెపి అధిష్టానం భావించడంతో ఎన్నికలకి ముందు బండిసంజయ్‌ని మార్చినట్లుగా కనిపిస్తుంది. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ఒకసారి అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన కిషన్‌రెడ్డి అనుభవం వివాదరహిత వ్యక్తిత్వం పార్టీని ఎన్నికలలో గెలిపించడానికి సమిష్టి నాయకత్వం అందించగలరని బిజెపి భావించడంతో బండిసంజయ్ స్థానంలో కిషన్‌రెడ్డిని అధ్యక్షుడిగా నియమించారనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. గత కొంతకాలంగా దేశంలోని రాజకీయపార్టీలు సామాజిక సమీకరణాలను సంక్షేమ పథకాలను గెలుపుమంత్రులుగా భావిస్తున్నాయి. ముఖ్యంగా భారతీయ జనతాపార్టీ వివిధ రాష్ట్రాలలో అనేక ఎన్నికలలో గెలుపుకోసం సోషల్ ఇంజినీరింగ్ పొలిటికల్ ఇంజినీరింగ్‌పోల్ మేనేజ్‌మెంట్‌లాంటి వ్యూహాలతోసత్ఫలితాలు సాధించింది. అయితే ఇప్పుడు తెలగాణ రాష్ట్రంలో బిజెపి చేపట్టిన సంస్థాగత మార్పులలో సామాజిక సమీకరణాలను పెద్దపీట వేసి ఎన్నికలలో లబ్ధిపొందాలని చేసిన ప్రయత్నంగా కనబడుతుంది. కిషన్‌రెడ్డికి అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడం రాష్ట్రంలోని బలమైన సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వటమే కాదు ఆ సామాజిక వర్గంపూర్తిగా కాంగ్రెస్‌వైపు వెళ్లకుండా అడ్డుకట్టవేయడంలో భాగంగానే భావించాలి. అలాగే ఈటెల రాజేందర్‌కి ఎలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా నియమించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఒకఅతిపెద్ద బలహీనవర్గాలకు చెందిన సామాజికవర్గానికి ఇచ్చిన అవకాశంగా ప్రచారం చేసుకుని ఆయా వర్గాల ఓట్లను పొందే ఎత్తుగడ బిజెపి వేసింది అనే చెప్పాలి. కేంద్రమంత్రివర్గ విస్తరణ ద్వారారాష్ట్రంలోని మిగతా సామాజికవర్గాలకు అవకాశాలు ఇవ్వడం ద్వారా ఆయా సామాజిక వర్గాలను సంతృప్తిపరిచి ఎన్నికలలో మెరుగైన ఫలితాలు సాధించాలని బిజెపి సోషల్ ఇంజినీరింగ్ చేస్తున్నట్లుగా కనపడుతుంది. బిజెపి తెలుగు రాష్ట్రాలలో అనుసరించబోయే రాజకీయవ్యూహంలో భాగంగానే రాష్ట్రఅధ్యక్ష బాధ్యతల నుండి బండి సంజయ్‌ని తప్పించారనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. దక్షిణాది రాష్ట్రాలలో ఇప్పటికి కర్ణాటకలో అధికారంకోల్పోవడం బిజెపి నేతలను ఆందోళనకు గురిచేస్తుంది. కర్ణాటక తరువాత బలంగా ఉన్న తెలంగాణలో కూడా మెరుగైన ఫలితాలు సాధించలేకపోతే దక్షిణాదిలో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతాయి. మొత్తం ఆరు దక్షిణాది రాష్ట్రాలలో కేరళ తమిళనాడు ఆంధ్రప్రదేశ్‌లో బిజెపికి ప్రాతినిధ్యమే లేదు. కర్ణాటక తెలంగాణలో మాత్రమే బిజెపి ప్రాతినిధ్యం ఉన్నది. దక్షిణాది రాష్ట్రాలలో మొత్తం 129 లోక్‌సభ స్థానాలు ఉంటే బిజెపికి 29 లోక్‌సభస్థానాలు మాత్రమే ఉన్నాయి. వీటిలో కూడా ఒక్క కర్ణాటక నుండి మాత్రమే 25 లోక్‌సభస్థానాలు ఉన్నాయి. దక్షిణాదిలో బిజెపి బలపడాలంటే తెలంగాణ తన సత్తాచాటాల్సిన అవసరం ఉందని బిజెపి అధిష్టానం భావిస్తుంది. తెలంగాణలో బిజెపి ద్విముఖవ్యూహం అనుసరించబోతుంది. ఎన్నికలకుముందు తెలంగాణలో తన బలం పెంచుకోవడంతోపాటు తెలంగాణలో ఎట్టిపరిస్థితుల్లో కాంగ్రెస్‌ని అధికారంలోకి రాకుండా చూడడం కాంగ్రెస్ విజయపరంపర కర్ణాటక నుండి తెలంగాణలో కూడా కొనసాగితే దక్షిణ భారతదేశంలో కాంగ్రెస్‌కి బలం పెరగడమే కాదు అది దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో బలంపుంజుకోవడానికి దోహదపడుతుందని బిజెపి భావిస్తుంది. అందుకే తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత తన రాజకీయ వ్యూహానికి పదునుపెట్టే క్రమంలోనే బండిసంజయ్ మార్పు జరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ గెలిచినా పర్వాలేదుకానీ కాంగ్రెస్ గెలవకూడదనేది బిజెపి ప్లాన్ బిగా కనపడుతుంది. దేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యంత బలమైనపార్టీగా ఎదిగిన బిజెపికి దక్షిణాదిరాష్ట్రాలలో రాజకీయం కొరుకుడు పడటంలేదు. అలాగే దక్షిణాదిలో పట్టుచిక్కకపోవడం ఆ పార్టీకి ఆశ్చర్యం కలిగిస్తుంది. కర్ణాటకలోగెలిచి తెలంగాణలో పాగావేయాలని తద్వారా దక్షిణాదిలోకూడా బలమైన పార్టీగా ఎదగాలనే ఆపార్టీ ఆశలు అడియాశలు అయ్యాయనే చెప్పాలి. ఏ రాజకీయపార్టీయినా సామాజిక సమీకరణాలు రాజకీయ వ్యూహాత్మక ఎత్తుగడలుపోల్ మేనేజ్‌మెంట్ విజయంసాధించి పెడుతుందని నమ్మితే ఆ పార్టీ భ్రమలలో ఉన్నట్లేలెక్క. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశీస్సులు మన్ననలను పొందిన పార్టీలకి తిరుగులేని విజయమే దక్కుతుంది. ●

# ప్రాజెక్టుల నిర్మాణంపై వాతావరణ ప్రతికూల ప్రభావం

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

వెలుగు వెంట చీకటి, దారి వెంట ముళ్లు, దీపం వెలిగితే నల్లటి మసి, శిలాజ ఇంధనాలను కాల్చితే ప్రమాదకర కార్బన్ ఉద్గారాలు, అభివృద్ధి కోరుతూ ప్రాజెక్టుల స్థాపనతో కొంత మేరకు వాతావరణ కాలుష్య మార్పులు సహజంగానే ఇమిడి ఉంటాయి. ప్రపంచంలో ఏభారీ ప్రాజెక్టు లేదా మౌలిక వసతుల కల్పన జరిగినా పర్యావరణ ఆరోగ్యానికి స్వల్ప విఘాతం కలగక తప్పదు. ఇలాంటి భారీ ప్రాజెక్టులు నిర్మించతలపెట్టిన ప్రతిసారి పర్యావరణ ప్రేమికులతోపాటు మేధావులు, లాభాపేక్ష కోరుకునే స్వార్థ సంఘాలు, ప్రజాసంఘాలు తమ గళాలను వివిధ కారణాలతో వినిపిస్తూనే ఉన్నాయి. ప్రభుత్వ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని సమ్మెలు, నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు లాంటివని నిర్వహించడం కూడా చూస్తున్నాం. ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పించే క్రమంలో ప్రకృతి సహజత్వానికి కొంత వరకు ప్రతికూల ఫలితాలు కలుగవచ్చు. ఇటీవల దేశంలో చేపట్టిన రెండు భారీ అభివృద్ధి ప్రాజెక్టులైన 'దియోధర్ అంతర్జాతీయ విమానాశ్రయం' బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ రహదారులను మన ప్రధాని ప్రారంభించారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు కనీస అవసర మౌలిక వనరుల కల్పన నిమిత్తం చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టుల వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుందని కొన్నిస్వచ్ఛంద సంస్థలు, పర్యావరణానికి తామే అసలైన యజమానులమని భావించే సమూహాలు గొంతుచించుకున్నప్పటికీ ప్రయోజనం కనిపించడం లేదు. దేశ ప్రధాని ఫిబ్రవరి 2020లో శంకుస్థాపన చేసిన బుందేల్ ఖండ్ ఎక్స్‌ప్రెస్ హైవే 14,850 కోట్ల వ్యయంతో 296 కి.మీ మేర నాలుగు వరుసల ఎక్స్‌ప్రెస్ రహదారిని రికార్డు సమయంలో 29మాసాల్లో నిర్మించడం విశేషంగా పేర్కొనబడింది. అన్ని రంగాల్లో వెనుకబడిన యూపి, యంపి రాష్ట్రాల్లో భాగమైన బుందేల్‌ఖండ్ ప్రాంతంలో ఎలాంటి మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన భారీ ప్రాజెక్టులు రాకుండా గత పర్యావరణ పరిరక్షణ సంఘాలు అడ్డుకున్నాయి. ఈ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో చిత్రకూట్ నుండి ఢిల్లీకి ప్రయాణ సమయం నాలుగు గంటల వరకు తగ్గుతున్నదని, ఈ సౌకర్యంతో ఈ ప్రాంతం అభివృద్ధి వెలుగులను చూడనుందని విశ్లేషకులు అంటున్నారు. నీటి కొరత అధికంగా ఉన్న బుందేల్‌ఖండ్ ప్రాంతవాసులు జీవనోపాధి కోసం సమీప పట్టణాలకు వలసలు వెళ్లడం సర్వసాధారణంగా జరుగుతూనే వస్తున్నదని గుర్తు చేసుకోవాలి. దియోధర్ అంతర్జాతీయ విమానాశ్రయం, బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో ఈ వెనుకబడిన ప్రాంతాల ప్రజలు నవ్య డిజిటల్ లోకానికి దగ్గర కానున్నారు. దియోధర్ ప్రాంతం చిన్న, మధ్యతరహా పరిశ్రమల నిలయంగా పేరొందింది. జార్ఖండ్‌లోని ఈ వెనుకబడిన ప్రాంతంలో డాబర్ కంపెనీ పరిశ్రమ కూడా పనిచేస్తున్నది. గతంలో ఈ ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణాలను పర్యావరణవేత్తలు తమ ఆందోళనలతో నిన్నటివరకు నిలువరించగలిగారు. గతంలో



పశ్చిమ బెంగాల్‌లో తలపెట్టిన 'టాటా నానో ప్రాజెక్టును పలు యన్‌జిఓలు వ్యతిరేకించడం, స్థానిక అమాయకులను సామ దాన బేధ దండోపాయాలు ప్రయోగించి ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆందోళనలు చేయడంతో పనులను మధ్యలోనే ఆపేసి టాటా కంపెనీ బయటకు రావడం మనకు గుర్తుంది. దేశ సత్వర సుస్థిరాభివృద్ధిలో కీలకపాత్రను నిర్వహించే భారీ ప్రాజెక్టులు వెనుకబడిన ప్రాంతాల్లో రాకుండా ఆర్థిక లాభాపేక్ష కలిగిన పర్యావరణ సంఘాలు నిరంతరం ఆందోళనలు చేస్తూ నిబద్ధతగల సంఘాలకు కూడా చెడ్డపేరు తెచ్చేలా, ప్రగతిని అడ్డుకోవడం దేశ నలుమూలల పలు సందర్భాల్లో జరుగుతోంది. అదేవిధంగా ఒడిశా రాజధాని భువనేశ్వర్ సమీపంలో జె.కెస్టీల్ కంపెనీ 1174 హెక్టార్లలో ఏడాదికి 13.2 మిలియన్ టన్నుల ఉక్కును తయారు చేయగల పరిశ్రమ పనులను నిలువరించడానికి నేటి పర్యావరణప్రేమికులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. తమిళనాడు తుతుకుడిలో వేదాంత కంపెనీ కాపర్ లోహ పరిశ్రమ అదనంగాసాలీనా ఉత్పత్తిని నాలుగు లక్షల టన్నుల నుంచి ఎనిమిది లక్షల టన్నులకు స్థాయికి పెంచడానికి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద కాపర్ పరిశ్రమగా నిలిపేందుకు పనులను ప్రారంభించగా ఆందోళనల వల్ల పరిశ్రమల స్థాపన ఆగిపోవడంతో 20వేల మంది ప్రత్యక్ష ఉద్యోగులు, పరోక్షంగా దాదాపు లక్షప్రజలు ప్రభావితం అవడం జరిగింది. ఇలాంటి భారీ పరిశ్రమలు, ప్రాజెక్టులు రాకుండా అడ్డుకునే అశాస్త్రీయ, అనాలోచిత, అసంబద్ధ మేధావులు, ఆందోళనకారులు యాజమాన్యాలతో కాని, ప్రజావేదికపై బహిరంగ చర్చలకు గాని రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేయడం చూశాం. భారీ పరిశ్రమలురాకుండా విదేశీ, స్వదేశీ బడాబాబులు తమ స్వార్థప్రయోజనాలకు కృత్రిమ పర్యావరణ ఉద్యమాలకు ఊపిరిపోస్తూ వాటి స్థాపనకు ఉత్పత్తులను అడ్డుకోవడం పరిపాటిఅయింది. జపాన్ సంస్థ ఆర్థిక సహాయంతో కేంద్ర రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన అహ్మదాబాదు ముంబాయి హై స్పీడ్ రైల్ కారిడార్ ప్రాజెక్టుకు నిన్నటి ఉద్ధవ్ థాకరే నేతృత్వ మహారాష్ట్ర ప్రభుత్వం అటవీ, భూసేకరణలను ఇవ్వకపోవడంతో 1,10,000 కోట్ల (జపనీ సంస్థ పెట్టుబడులు 88వేల కోట్లు)పనులు ఆగిపోయాయి. నేడు ఏక్‌నాథ్‌షిండే నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం వెంటనే ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడం జరిగింది. ప్రపంచ జనాభాలో 17శాతంగా ఉన్న భారతదేశం కేవలం ఐదుశాతం ప్రపంచ కార్బన్ ఉద్గారకాలకు కారణం అవుతున్నదని మరిచిపోరాదు. ప్రభుత్వాలు, పర్యావరణ ప్రేమికులు అభివృద్ధికి, వాతావరణ మార్పులకు సమప్రాధాన్యాన్ని ఇస్తూ, పర్యావరణానికి కనిష్టహానితో భారీప్రాజెక్టులను రూపకల్పన చేస్తూ మారుమూల ప్రాంతాలకు అభివృద్ధిఫలాలను రుచి చూపవలసిందే. వాతావరణ మార్పులప్రచారం, అమలులో భారత ప్రభుత్వం నిబద్ధతతో అంతర్జాతీయ జి7, ఐ2యూ2, క్వాడ్ సమావేశాల్లో తన వాదనలు వినిపిస్తూనే ఉన్నది. తీవ్రవాతావరణ మార్పులకుకారణమైన పరిశ్రమలను స్థాపించతలపెట్టిన స్వార్థపర 'మేధా'వుల నిరసనలను అదుపుచేస్తూ భారీ ప్రాజెక్టులతోపాటు దేశ సుస్థిరాభివృద్ధిదిశగా చిన్నమధ్యతరహా పరిశ్రమలను నెలకొల్పుతూ అభివృద్ధి చెందినదేశంగా భారతాన్ని నిలుపుదాం. అన్నివర్గాలకు చెందిన అణగారిన బడుగులబతుకుల్లో ప్రగతి వెలుగులు చూపుదాం. ●

# స్పందన...కు 79 ఫిర్యాదులు

**విజయవాడ క్రైం, జులై 17, ప్రభాతవార్త**

సోమవారం నగర పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సిపి క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించిన డిసిపి వేజెండ్ల అజిత



ప్రజల నుండి 79 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో నగదు లావాదేవీలు-25, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించి-14, సివిల్ వివాదాలకు సంబంధించి-7, వివిధ మోసాలకు సంబంధించి-8, ఇంటి అద్దె వివాదాలకు సంబంధించి-4, కేసులు త్వరగా పరిష్కరించాలని-2, ఇతర చిన్న చిన్న వివాదాలు, సమస్యలకు సంబంధించి-19లను ఆమె అందుకున్నారు. వృద్ధుల వద్దకు నేరుగా వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకొఉన్నారు. సమస్యలను త్వరగా పరిష్కరించాలని జూం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓఅకు ఆదేశాలు జారీ చేశారు.

# బ్యూటిఫికేషన్ పార్క్ మొత్తాన్ని అందంగా తీర్చిదిద్దాలి

**: స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి**

**విజయవాడ కార్పొరేషన్, జులై 17, ప్రభాతవార్త**

విజయవాడ నగరపాలక సంస్థ చేపట్టిన పలు అభివృద్ధి పనులను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి సోమవారం పరిశీలించారు. చేపట్టిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆమెకు వివరించారు. సర్కిల్-3 పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల నాణ్యత, పనుల పురోగతిని పరిశీలించి అధికారులను వివరాలడిగి తెలుసుకొని పలు సూచలను చేశారు. 17వ డివిజన్ నేతాజీ వంతెన(వెటర్నరీ హాస్పటల్స్) రోడ్ దగ్గర సాయిబాబా గుడి ప్రక్కన ఉన్న ప్రదేశంలో ఏర్పాటు



చేసిన బ్యూటిఫికేషన పనులను ఈ సందర్భంగా ఆమె పరిశీలించారు. వాటర్ ఫౌంటెన్ చుట్టూ ఏర్పాటు చేసిన గ్రీనరీని పరిశీలించి అందమైన రకరకాల పూల మొక్కలు, ఆకర్షణీయమైన మొక్కలతో గ్రీనరీని ఇంకా అభివృద్ధి చేయాలని ఆ ప్రదేశం మొత్తాన్ని అందంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. పర్యటనలో జోనల్ కమీషనర్-3 ఎం.కృష్ణ, ఎఇఎఎస్ఎన్ ప్రసాద్, ఏడిహెచ్ శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్, శానిటరీ ఇనస్పెక్టరుల, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మధురానగర్ నుండి రైల్వే గేటు వైపుకు రావద్దు

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్, జులై 17, ప్రభాతవార్త**మధురానగర్ నుండి రైల్వే గేటు వైపుకు రాకుండా ఇతర అనువైన రోడ్లు ద్వారా ప్రజలు ప్రయాణించాలని, రైల్వే గేటు-గద్దె వెంకట్రామయ్య పార్కు వీధి నుండి మధురానగర్ వైపు పనులు చేపడుతున్న దృష్ట్యా రాబోయే 2 నెలల పాటు రాకపోకలకు



అంతరాయం కల్గుతుందని ప్రజలు దీనిని గమనించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మధురానగర్ ఆర్‌యువి నిర్మాణ పనులు పునరుద్ధరణ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టు సంస్థ రవితేజ ప్రాజెక్టు ప్రతినిథులతో మధురానగర్ వైపు అప్రోచ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టు సంస్థకు, అధికారులకు తగు సూచనలిచ్చారు. అదే విధంగా గుణదల రైల్వే ట్రాక్ వద్ద నూతన మంచినీటి సరఫరా పైపులైను పనులు ప్రారంభించినందున గుణదల 3 బ్రిడ్జిలపై రాకపోకలు నేటి నుండి పప్పుల మిల్లు వైపుకు మళ్ళించనున్నామని, ప్రజలు దీనిని గమనించి, సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో ఎస్ఇ బి.నర్సింహమూర్తి, ఎఇ వి.శ్రీనివాస్, డిఇఇ బి.గురునాథబాబు, ఎఇ రవితేజ, ప్రాజెక్టు ప్రతినిథులు, స్థానిక ప్రజలు, 31వ డివిజన్ కార్పొరేటర్ పెనుమత్స శిరీష పాల్గొన్నారు.

# ఎస్సై మహాలక్ష్ముడు'కు అభినందనలు

**వీరులపాడు, జులై 17, ప్రభాతవార్త :**వీరులపాడు గ్రామానికి చెందిన కారుమంచి నరేష్ అన్న కుమార్తె మైనర్ బాలిక కనిపించడం లేదని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఈ నెల 12 రాత్రి 9 గంటలకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును కిడ్నాప్ కేసుగా నమోదు చేసి నందిగామ సబ్ డివిజన్ ఏసిపి జనార్ధన్ నాయుడు నందిగామ రూరల్ సర్కిల్ సిఐ ఐవి.నాగేంద్ర కుమార్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందంగా ఏర్పాటుచేసిన వీరులపాడు ఎస్సై మహాలక్ష్ముడు సిబ్బందిని ప్రత్యేక బృందంగా నియమించగా, కొన్ని గంటల వ్యవధిలోనే బాధిత మైనర్ బాలిక ఆచూకి కనుగొనడమే కాకుండా ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకోగా ఎస్సై మహాలక్ష్ముడు మరియు సిబ్బందిని ఏసిపి, నందిగామ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. నాలుగు రోజుల క్రితం ఫిర్యాదిదారు కారుమంచి నరేష్ ఇంటికి చుట్టపు చూపుగా వీరులపాడు గ్రామానికి వచ్చిన మైనర్ బాలికతో అదే గ్రామానికి చెందిన మైనర్ బాలిక మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా ముదిగొండ గ్రామానికి చెందిన చిన్నబోయిన యుగందర్ (ఏ-1)తో వివాహం జరిపిస్తానని నమ్మబలికి షేక్ మదార్ సాహెబ్ (ఎ-2), దొంతగాని నాగేశ్వరరావు (ఎ-3) సహాయంతో ద్విచక్రవ వాహనంపై బాదిత మైనర్ బాలికను ముందిగొండ గ్రామానికి తీసుకువెళ్లి బాలికపై యుగందర్ అత్యాచారానికి పాల్పడిన తర్వాత ముద్దాయిలు మైనర్ బాలికలను మేళ్లచెరువులో వారికి తెలిసిన వ్యక్తి ఇంటికి పంపి, మరుసటి రజు కోదాడ బస్టాప్ వద్ద బాధిత మైనర్ బాలిక, ఎ-4 (మైనర్ ముద్దాయి) లు బస్సుకోసం వేసిచూస్తున్న సమయంలో మైనర్ బాలికను గుర్తించి, ఎ1, ఎ2, ఎ3 ముద్దాయిలపై పోకోస చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచి, పరారిలో ఉన్న ఎ-4 ముద్దాయిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడమైనది. ఆధారాలు లేకపోయినా సమస్యను పరిష్కరించిన ఎస్సై మరియు సిబ్బందిని అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

# న్యాయవాది దాడులను తీవ్రంగా ఖండించిన బార్ అసోసియేషన్

**నందిగామ, జులై 17, ప్రభాత'వార్త' :**అవనిగడ్డ బార్ అసోసియేషన్ న్యాయవాది జనరల్ సెక్రటరీ అయిన బోరు పర్తి శ్రీనివాసరావు దాడికి నిరసనగా సోమవారం నందిగామ బార్ అసోసియేషన్ నాయకులు విధులను బహిష్కరించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొబ్బిళ్లపాటి భాస్కరరావు మాట్లాడుతూ న్యాయవాది యైన బి.శ్రీనివాసరావుపై క్లయింట్ రాడ్డులతో దాడి చేయడం



అమానుషమని, ఈ దాడిని ఖండిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఇట్లా దాడులు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ బాడి మెంబర్స్ పి.ప్రకాష్, అజాద్ పవన్ కుమార్, సీనియర్ న్యాయవాధులు సాంబశివరావు యాదవ్, అద్దంకి మణిబాబు, షేక్ సైదా, పి.ప్రభాకరరావు బాబు, విద్యాసాగర్ మంద వజ్రయ్య జోహార్ బాబు ప్రభు జిఎన్ లక్ష్మీనారాయణ వల్లిపు రవి వేల్పుల కిషోర్ రాంబాబు బి.సురేష్ సిహెచ్ శివరామకృష్ణ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త



# 11మంది పేకాట రాయుళ్ళు అరెస్టు

**గుంటూరు క్రైమ్, జూలై 17, ప్రభాతవార్త :** పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని చంద్రమౌళీనగర్‌లోని ఒక ఇంట్లో చడీచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారని సమాచారం అందడంతో పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ సిఐ రాజశేఖర్‌రెడ్డి తమ సిబ్బందితో తరలి అక్కడ పేకాట ఆడుతున్న 11మంది పేకాటరాయుళ్ళను మెరుపుదాడి జరిపి వారి వద్ద నుంచి రూ.1,11,000లు నగదు, 13సెల్ ఫోన్లు స్వాధీన పరచుకొని వారిపై కేసు నమోదు చేశారు.



# చంద్రబాబుకి ఇదే ఆఖరి పోరాటం

**-వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి**

**అమరావతి, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధి:**

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకి ఇదే ఆఖరి పోరాటం అని అర్ధమైనట్లుందని కాబట్టే ఆయన ఖరీదైన దుష్ప్రచారం మొదలు పెట్టించారి రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఉదయమో చోద్యం, సాయంత్రమో వింత అనే బాబుగారి నైజం ప్రజల్ని ఎమోషన్, కామెడీ, సెంటిమెంటు, విషాదంలో ముంచెత్తుతోందని అన్నారు. సోషల్‌మీఇయా వేదికగా ఆయన పలు అంశాలపై సోమవారంస్పందించారు.. ఏపత్నీవ్రతుడైన రాముని ఇల్లాలు సీతమ్మ ప్రస్తావన చంద్రబాబు తేవటం బాధాకరమన్న ఆయన పోలికకు ఒక హద్దుండాలని మండిపడ్డారు.

**దిక్కుతోచని స్థితిలో తెదేపా నేతలు**

తెదేపా నాయకులు అనేక మానసిక జాఢ్యాలతోపాటు సిద్ధాంతపరంగా కూడ దిక్కుతోచని స్థితిలో ఉన్నారని



విజయసాయిరెడ్డి చెప్పారు.. తెదేపా ఓటమి తథ్యం అని ముందే అంగీకరించినట్టు జరుగుతున్న పరిణామాలను బట్టి అర్ధమవుతోందని అన్నారు.. ప్రజలకు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటూ వారి మన్ననలు పొందుతున్న వాలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు ఆయన బృందంచేస్తున్న మతిలేని అసంబద్ధ చిల్లర రాజకీయాలు ఆపార్టీ పతనాన్ని మరింత వేగంగా తెచ్చిపెడుతున్నాయని చెప్పారు. టిడిపి చేస్తున్న ప్రకటనలన్నీ ప్రజలకు అర్థం అవుతున్నాయని అన్నారు. ఇపుడు చంద్రబాబు మాయాఫెస్టోలో ప్రకటిస్తున్న సంక్షేమాలు ఐదేళ్ల అధికారంలో ఉన్నపుడు ఎందుకు అమలు చేయలేదని ఆయనప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వ పథకాల వల్ల రాష్ట్రం శ్రీలంక, పాకిస్థాన్ అవుతోందని గొల్లుమన్న వారు రేపు సంక్షేమానికి ఫండ్స్ ఎక్కడి నుంచి తెస్తారని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా ఆయన తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయంలో సోమవారంరాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీనాయకులు, ప్రజలను కలుసుకుని వారి నుంచి వినతులు స్వీకరించారు.

# దుర్మార్గపు ఆలోచనలతో రాబోయే ఎన్నికలలో గెలవాలని జగన్ చూస్తున్నారు

**చిలకలూరిపేట, జులై17, ప్రభాతవార్త:** దుర్మార్గపు ఆలోచనలతో రాబోయే ఎన్నికలలో గెలవాలని జగన్ చూస్తున్నారు అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం ఎస్పి కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నరసరావుపేటలో ఆదివారం టిడిపి నాయకులపై దాడిని ఖండిస్తూ, ఆ దాడి ఘటనపై జిల్లా ఎస్పికి నరసరావుపేట టిడిపి నాయకులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, కడియాల రమేష్‌తో కలిసి జిల్లా ఎస్పికి పిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ నరసరావుపేట ఎంఎల్ఎ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దగ్గరుండి దాడులు చేయించారని అన్నారు. ఈ విధమైన సంస్కృతి ఎక్కడైనా ఉందా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో ఒకవైపు అరాచకం, అల్లకల్లోలం చేసి భయభ్రాంతులకు గురిచేయడం, మరోవైపు డేటా చౌర్యానికి పాల్పడి టిడిపి సానుభూతి పరుల ఓట్లను ఏ విధంగా గల్లంతు చేయాలని దుర్మార్గపు ఆలోచన చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా ఎస్పికి ఈ దాడులు చేసిన వైసిపి వర్గీయుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అధికార పార్టీ ఎమ్మెల్యే సంఘటనా స్దలానికి వెళ్లి దగ్గరుండటంతోటే దాడులు ఎక్కువగా జరిగాయని అన్నారు. ఎంఎల్ఎ ను చూసి కార్యకర్తలు రెచ్చిపోయి దాడులకు పాల్పడ్డారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. దాడులను నియంత్రించాల్సిన భాధ్యత పోలీసులపైనే ఉంటుందని, కూతవేటు దూరంలో ఎస్పి కార్యాలయం ఉందని, దాడులు జరగటానికి అవకాశం లేదని, కానీ ఎంఎల్ఎ నే ప్రత్యక్షంగా పాల్గొని రెచ్చగొట్టడంతో కార్యకర్తలు రెచ్చిపోయి టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, కడియాల రమేష్‌కు సంబందించిన కార్లను కూడా ధ్వంసం చేశారన్నారు. అనంతరం అరవిందబాబుపై కూడా దాడిచేయబోయారని అడ్డువచ్చిన నలుగురు కార్యకర్తలకు తీవ్ర గాయాలు అయ్యాయని ప్రత్తిపాటి తెలిపారు. ఈ దాడులకు పాల్పడ్డ వైసిపి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. ప్రత్తిపాటితో పాటు నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఎస్పి కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

# గడువు లోపు ఫిర్యాదులను పరిష్కరించాలి

**విజయవాడ కార్పొరేషన్, జులై 17, ప్రభాతవార్త**

స్పందన లో స్వీకరించిన ఫిర్యాదుదారుల సమస్యలను గడువు లోపు పరిష్కరించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు సంతృప్తికరమైన పరిష్కారాలను అందించాలని, సమస్యలు పనరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆదేశించారు. సోమవారం వీరిరువురు కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి 21 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో పట్టణ ప్రణాళిక-11, ఇంజనీరింగ్-4, రెవినూ-1, ప్రాజెక్ట్ ఆఫీసర్(యుసిడి)-2, ఎస్టేట్ విభాగం-1, అదనపు కమీషనర్(జనరల్) విభాగం-2లను అందుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ స్పందన వేదికలో అందించే ఫిర్యాదుల సంఖ్యను తగ్గించేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని, అన్ని విభాగాల ఉన్నతాధికారులు తమ విభాగాల పనితీరును మెరుగుపర్చేందుకు ఆకస్మిక తనిఖీ చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్, డిప్యూటీ కమీషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి, ఏడిహెచ్ శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ ఓ.శ్రీనివాస్ బయోలజిస్ట్ డి.సూర్యకుమారి, మేనేజర్ బి.శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# కష్టం తెలిసిన వ్యక్తి వాలంటీర్ వ్యవస్థపై విమర్శ చేస్తారా..?

**విజయవాడ, జులై 17, ప్రభాతవార్త**

ఆంధ్ర రాష్ట్రమంతా గౌరవిస్తున్న వాలంటీర్ వ్యవస్థపై అభ్యంతరకరమైన మాటలు మాట్లాడతారా..? కష్టం తెలిసిన వ్యక్తి వాలంటీర్ వ్యవస్థపై విమర్శ చేస్తారా..? రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన పవన్ కళ్యాణ్‌పై నిరసన తెలిపినటువంటి ఎమ్మెల్సీ వైఎస్సార్సీపి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పోతుల సునీతను విమర్శిస్తున్న టిడిపి నాయకుల మాటలను ఖండిస్తున్నానన్నారు. మహిళలపై గౌరవం లేకపోగా మహిళల మీద దౌర్జన్యాలు చేయడం, ఇబ్బంది పెట్టడం టిడిపికి వెన్నతో పెట్టిన విద్య. రాష్ట్ర మహిళా వైసిపి అధ్యక్షురలు సునీతపై అసత్య ప్రచారాలు సహించేది లేదని, మహిళాలోకం దీన్ని ముక్త కంఠంతో ఖండిస్తోందని, తగిన గుణపాఠం చెప్పటానికి సిద్ధంగా ఉందని తెలిపారు.



# అమర్‌నాధ్ హత్యకేసును విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలి

**ఎ కొండూరు, జులై 17, ప్రభాత'వార్త' :**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షుడు కొల్లు రవీంద్ర పిలుపు మేరకు బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం ఉప్పలవారి పాలెం గ్రామినకి చెందిన అమర్‌నాథ్ గౌడ్ అనే విద్యార్థిపై అతిదారుణంగా పెట్రోల్ పోసి హత్యచేసిన వైసిపికి చెందిన పాముల వెంకటేశ్వర రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు పెట్టి వెంటనే విచారించి కఠినంగా శిక్షించాలని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మంలం చీమలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బెజవాడ శంకర్ ఆధ్వర్యంలో మెయిన్ సెంటర్‌లోని టిడిపి జెండా దిమ్మ వద్ద సోమవారం ఉదయం నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి ఆధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, తిరువూరు ఎఎంసి మాజీ చైర్మన్ అంబాల రమేష్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక ఎస్సీ, ఎస్టీ బిసి మైనార్టీ వర్గాలపై దాడులు హత్యలు పెరిగాయని దీనివల్ల ఆయా వర్గాల ప్రజలకు రక్షణ కరువై అభద్రతా భావం ఏర్పడిందని వీరు ఆరోపించారు. ఈ జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రశ్నించిన నాయకులపై దాడికి ఒడిగడుతున్నారని, తన సోదరితో అనుచితంగా ప్రవర్తించిన వారిని ప్రశ్నించినందుకు అమర్‌నాధ్ అను విద్యార్థి నోట్లో గుడ్డలు కుక్కి ఒంటిపై పెట్రోల్ పోసి అతిదారుణంగా హత్య చేయడం దుర్మార్గమని ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ హత్యకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హత్య గావింపబడ్డ విద్యార్థి కుటుంబాన్ని ముఖ్యమంత్రి నేటి వరకు పరామర్శించకపోవడం సభ్య సమాజానికి సిగ్గుచేటని, సిఎంకు ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాల ప్రజల పట్ల ఏ మాత్రం ప్రేమ లేదని వీరు జగన్‌రెడ్డి సైకో విధానాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. వెంటనే ఈ విద్యార్థి హత్య కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు పెట్టి విచారించి నిందితులను వెంటనే శిక్షించి, విద్యార్థి కుటుంబానికి వెంటనే నష్టపరిహారం ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కృష్ణారెడ్డి, రమేష్‌రెడ్డి, శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకుడు మేకల జాన్ (రామారావు) మాజీ సర్పంచ్‌లు, మోర్ల తిరుపతిరావు, చంద్రునాయక్, పి.శ్రీనివాసరావు, పాగాల ఆంజనేయులు (అంజి), ఒంటేరు రామారావు, మాదాసు సాయిరామ్, మైనార్టీ నాయకులు ఎస్‌కె ఆదాం షరీఫ్, ఎస్‌కె బాజి, నాగుల్‌మీరా సుభాని మొహిద్దీన్ సూరిశెట్టి సుబ్బారావు, మరీదు చలపతిరావు, సాయి, బాబు, జోగి రమేష్, పీక్లా నాయక్, వంశీ, నరేంద్ర, జంగా దావీదు, జంగా కిషోర్ (టిడిపి కార్యదర్శి) పెద్ద ఎత్తున ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాలకు చెందిన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం హత్యకు గురైన విద్యార్థి అమర్‌నాథ్ గౌడ్ చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి అమర్‌రహే అంటూ పెద్ద ఎత్తున నినదిస్తూ నివాళులర్పించారు.

# దిగిరాని టమోట దరలు దిగాలుపడుతున్న వినియోగదారులు

**తెనాలి, జులై 17, ప్రభాత వార్త :** ప్రతి కుటుంబంలో నిత్యము వినియోగించే కూరగాయల్లో ప్రధాన పాత్ర పోషించే టమోట ధరలు నేడు వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. దిగిరాని టమోట ధరలతో వినియోగదారులు దిగాలు పడుతున్నారు. ప్రతి కూరలోను అనుపానంగా వేసే టమోట అందుబాటులో లేకపోవడంతో వంట చేసే గృహిణిలు వండే కూరల్లో మాదుర్యాన్ని తీసుకురాలేక పోతున్నారే చెప్పాలి. ఇబ్బడి ముబ్బడిగా లభించే టమోట ఇపుడు కొనుగోలు దారుకు అందుబాటులో లేకుండా పోయింది. అరకొర కొనుగోలు చేసి నామకా వాస్తేగా వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. టమోటతో పాటు వంటలో ఉపయోగించే పచ్చిమిర్చి, అల్లం, చిన్నల్లుపాయలు వంటి వస్తువుల ధరలు కూడా వినియోగదారల కొనుగోలుకు ఇబ్బందిగా మారాయి. కొన్ని రోజుల వ్యవధిలోనే కేజీ టమోట రూ.150నుండి రూ.200వరకు ధర పలకడంతో, వినియోగదారుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి ప్రత్యేక అమ్మకాలకు తెరతీసింది. రైతు బజారుల ద్వారా టమోటలను కిలో రూ.50లకు విక్రయించే ప్రక్రియకు శ్రీకారం చుట్టినా, వినియోగదారులకు అవి పూర్తి స్దాయిలో లభించడం లేదనే చెప్పాలి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన విక్రయ కేంద్రాల్లో కొద్దిసేపు మాత్రమే తగ్గింపు దరకు టమోట విక్రయాలు జరుగుతున్నాయి. వినియోగదారులకు పూర్తి స్దాయిలో లభించడం లేదనే ఆరోపణలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో శుభకార్యాలయాల్లో వివిద పంక్షనల్లో తప్పని సరిగా టమోటలు కొనుగోలు చేయాల్సి వస్తే వినియోగదారులకు అది ఆర్ధికభారంగా తయారైంది. కూరల్లో టమోల ప్రాధాన్యత క్రమంలో భోజన ప్రియులకు ప్రస్తుతం లభిస్తున్న వంటల ద్వారా నోరు చప్పబడిపోయిందనే చెప్పాలి. టమోట ధరలకు కళ్ళెం వేసేది ఎప్పుడు, సామాన్యుడికి అవి అందుబాటు ధరలకు లభించేది ఏప్పుడని వినియోగదారులు ఎదురుచూస్తున్నారు. అదే విదంగా నిత్యావసర వస్తువుల్లో నూనె ధరలు కూడా మళ్ళీ పెరుగుదల చోటు చేసుకోవడంతో వినియోగదారులు నిత్యావసరాలు కొనుగోలు విషయంలో నానా అవస్ధలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో చౌకదుకాణాల్లో బియ్యంతో పాటు అనేక పంచదార, నూనె, కందిపప్పు వంటి నిత్యావసరాలు అందుబాటులో ఉండేవి. ఆ పరిస్థితి ఇప్పుడు లేకపోవడంతో ప్రజలు పెరిగిన ధరల పోటుకు విలవిలాడుతున్నారు.

# వార్త ప్రభావం

**పొన్నూరు, జూలై 17, ప్రభాతవార్త:**

వ్యవసాయ సీజన్ ప్రారంభమైనా సాగునీటి కాలువలకు మరమ్మత్తులు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతూ విషయాన్ని ప్రభాతవార్త దృష్టికి తెచ్చారు. రైతుల విషయాన్ని ప్రభాతవార్త పరిశీలన చేసి ఈ నెల 13వ తేదీన నీరు



పారెదెలా.....పంటలు పండేదెలా! అనే శీర్షికన ప్రచురించడం జరిగింది. వార్తకు స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య స్పందించారు. అలవల ఛానల్‌ను పరిశీలించి అక్కడి రైతులతో మాట్లాడారు. రైతులు కూడా కాలువల పరిస్థితిని ఎమ్మెల్యే కిలారి దృష్టికి తీసుకెళ్ళారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సంబంధిత అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో కాలువల్లో పేరుకుపోయిన తూటికాడ, గుర్రపుడెక్కాకు, పిచ్చిమొక్కలను తొలగించాలని, సకాలంలో నీరు ఇచ్చే విధంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. దీంతో రైతులు ఎమ్మెల్యేకు, ప్రభాతవార్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి భవనం పద్మలీల, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

### -గండాలయ స్వామి సన్నిధికి రోప్‌వే నిర్మాణానికి ప్రతిపాదనలు

**మంగళగిరి, జూలై 17, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని కొండపై వేంచేసి యున్న గండాలయ స్వామి వారిని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవితో కలసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి సందర్శకులు, భక్తులతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే, మురుగుడు, గంజి చిరంజీవి మాట్లాడుతూ నగరంలోని దిగువ సన్నిధిలో వెంచేసి యున్న శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవాలయం, ఎగువ సన్నిధిలో వేంచేసి యున్న పానకాల స్వామి దేవాలయం, కొండపై భాగంలో వెంచేసియున్న గండాలయ స్వామి వార్ల మహాత్యం, ప్రాశస్త్యం మంగళగిరి నగరవాసులందరికి తెలుసన్నారు. కొందరు భక్తులు కమిటీగా ఏర్పడి సుమారు రూ.1.50కోట్లతో స్వామివారికి శాశ్వతంగా గుడి నిర్మించడం జరుగుతుందని, అందుకు సంబంధించిన నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని చెప్పారు. నగరంలోని ఎయిమ్స్ ఆస్పత్రి సమీపంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ట్రెక్కింగ్ మార్గాన్ని ఏర్పాటుచేశారని, ఈ ట్రెకింగ్ మార్గం ద్వారా ప్రతి ఒక్కరూ గండాలయ స్వామిని దర్శించుకోవాలని కోరారు. స్వామివారి సన్నిధికి రోప్‌వే నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే ఎంటిఎంసీ ప్రతిపాదనలు సిద్ధంచేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని స్పష్టంచేశారు. దిగువ సన్నిధిలోని శ్రీలక్ష్మీ నరసింహా స్వామి వారి దేవస్థానం నుంచి ఎగువ సన్నిధిలో శ్రీపానకాల లక్ష్మీ నృసింహాస్వామి దేవస్థానం వరకు ఒక స్టెప్‌గాను, శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుండి కొండపై గండాలయ స్వామి వారి వరకు మరో స్టెప్‌గాను రోప్‌వే నిర్మించి విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ఇక విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం నుంచి మంగళగిరి, పెదకాకాని, పొన్నూరు, అమరావతి దేవస్థానాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని, ఒక వేళ సాధ్యపడకుంటే దేవాదాయ శాఖ తరపున బస్సులు కేటాయించాలని ఇటీవల మంగళగిరికి విచ్చేసిన ఎండోమెంట్ కమీషనర్ సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్ళగా ఆయన సానుకూలంగా స్పందించినగుల తెలిపారు. కార్యక్రమంలో మునగాల మల్లేశ్వరరావు, దేవస్థాన ఈఓ అన్నపురెడ్డి, తోట శ్రీనివాసరావు, ఎండి ఫియాజ్ పాల్గొన్నారు.



## మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

**మంగళగిరి, జూలై 17, ప్రభాతవార్త :** ఉపాధికోసం ఎవరిపై ఆధారపడకుండా మంగళగిరి నియోజకవర్గంలోని ప్రతి మహిళా స్వయం ఉపాది పొందాలని, తన కాళ్ళపై తాను నిలబడాలన్న ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల అన్నారు. మంగళగిరి పట్టణం, మంగళగిరి మండలానికి చెందిన మహిళలు నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొందారు. కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, ఆధ్వర్యంలో సోమవారం సర్టిఫికేట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 17వ బ్యాచ్‌లో 60రోజులపాటు శిక్షణ పొందిన 40మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆశాబాల మాట్లాడుతూ మహిళలు ఇంటిదగ్గరే ఉండి పనిచేసుకునే విధంగా మహిళల జీవనోపాధికి నారా లోకేష్ ఆసరా కల్పిస్తున్నట్లు తెలిపారు. టిడిపితోనే మహిళాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. స్త్రీశక్తి కార్యక్రమాన్ని నియోజకవర్గ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తమ్మిశెట్టి జానకీదేవి, ఆరుద్ర భూలక్ష్మి, వింజమూరి ఆశాబాల, మంచికలపూడి వైష్ణవి, ఊట్ల దుర్గామల్లేశ్వరి, అప్పలశాంతి, యలమంచిలి పద్మజ, ఉద్దంటి పద్మజ, దివి లక్ష్మీ, సింహాద్రి బేబిరాణి, గుమ్మడి కోటేశ్వరమ్మ, ట్రైనర్ లక్ష్మీ పాల్గొన్నారు.



## పెదవడ్లపూడిలో నాలుగు కుటుంబాలకు జవ్వాది కిరణ్‌చంద్ ఆర్థికసాయం

**మంగళగిరి, జూలై 17, ప్రభాతవార్త :** పెదవడ్లపూడి గ్రామంలో 4కుటుంబాలకు ఆర్థికసాయాన్ని రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్ అందజేశారు. రైల్వే స్టేషన్ సమీపంలో నివాసం ఉంటున్న షేక్ అబ్దుల్ రహమాన్ అనే యువకుడు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు, గత కొద్దిరోజులుగా శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడుతున్న దావీదును పరామర్శించి అతనికి రూ.5వేలు, అలాగే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కేతావత్ బాలు నాయక్ కుటుంబానికి రూ.5వేలు, అనారోగ్య కారణంతో బాధపడుతున్న బేరి సామ్రాజ్యం అనే వృద్ధురాలు ఆర్థిక సహాయం కింద రూ.5వేలు జవ్వాది కిరణ్‌చంద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదల రమేష్‌బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, కొడవలి ఆనంద్, మొద్దుకూరి రమేష్, కటారి సాంబయ్య, గుడిమెట్ల మరియదాసు, జలాది సందీప్, సారంగపాణి, ఎండి కరీముల్లా, కంచర్ల బద్రి, దుర్గారావు, బాజీవలి, ఉన్నం నాని, కొండూరు నరేంద్ర, గుడిమెట్ల శంకర్, కటారి అనిల్, కటారి అవినాష్, షేక్ లద్దు, షేక్ పెద్ద బాజీ, పాల్గొన్నారు.



## యోగాచార్య రమణయ్య సేవలు స్ఫూర్తిదాయకం

**తెనాలి, జులై 17, ప్రభాత వార్త :** అనేక దశాబ్దాలుగా తెనాలి ప్రాంతంలో యోగాశిక్షణకు తగు ప్రాధాన్యతను ఇస్తూ ఎంతో మందిని యోగసాధకులుగా తీర్చిదిద్దడమే కాక అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్న ముద్దాబత్తుని రమణయ్య అభినందనీయులని గాంధీ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు వజ్రాల రామలింగాచారి అన్నారు. శ్రీ వెంకటేశ్వర యోగా సేవా కేంద్రం తెనాలి శాఖ కన్వీనర్ ఎం.రమణయ్య జన్మదినోత్సవాన్ని సోమవారం మహాత్మసేవా శాంతి ఆశ్రమంలో వృద్దుల సేవ కార్యక్రమాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆశ్రమ వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి అనంతరం అన్నప్రసాదాన్ని అందించారు. అదే విధంగా నిరుపేద విద్యా అవసరాల నిమిత్తం నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమానుద్దేశించి రామలింగాచారి మాట్లాడుతూ యోగి రమణయ్య ఎంతో మందిని యోగసాధకులుగా తీర్చిదిద్దడం ద్వారా వారి ఆరోగ్య ప్రయోజనాలను మెరుగు పరిచారని అదే విధంగా సామాజిక సేవాలోహిమా నిరంతరం అన్నదాన సేవలకు తగు ప్రాధాన్యం ఇస్తున్నారని రమణయ్య సేవాస్ఫూర్తి మరెందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వై.కోటేశ్వరరావు, ఎం.సామ్రాజ్యం, రమాదేవి, పలువురు ఆశ్రమ వృద్ధులు పాల్గొన్నారు.



## 6వ వార్డులో ప్రారంభమైన భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్య యాత్ర

**తెనాలి, జులై 17, ప్రభాత వార్త :** ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాలనలో గత నాలుగేళ్లుగా అన్ని సామాజిక వర్గాలు నరకం చూస్తున్నారని రానున్న రోజుల్లో వారి భవిష్యత్తుకు గ్యారెంటీ చంద్రన్న ప్రభుత్వమేనని, ఇటీవల తెలుగుదేశం ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రచారం చేసే క్రమంలో సోమవారం 6వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య యాత్రను వార్డు కౌన్సిలర్ కొల్లిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ చంద్రన్న ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోలో అంశాలను ప్రజలకు వివరించారు. దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, చదువుకునే పిల్లలకు ఇంట్లో ఎంత మంది ఉన్నా సంవత్సరానికి రూ.15వేలు చొప్పున ఆర్థిక సహాయం, ప్రతి మహిళలకు నెలకు రూ.1500 వెసులుబాటు ఇలా రక్షిత మంచినీరు వంటి పథకాల ద్వారా లబ్ధిచే ప్రయోజనాలను వివరించారు. జగన్ ముఖ్యమంత్రిగా అప్పులతో సంక్షేమం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, చంద్రన్న తమ విజన్‌తో సంపదను సృష్టించి సంక్షేమాన్ని అభివృద్ధిని సాధించే నైపుణ్యం గల నేతగా ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, మాదల కోటేశ్వరరావు, కంఠంనేని మహేందర్, కొల్లిపాటి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, వెంకట్రావు, ప్రసాద్, పద్మ, వరలక్ష్మి, ప్రమీల, రమాదేవి, లక్ష్మి, వెంకటేశ్వరరావు, పావని, ఉమ, నక్కా పోతురెడ్డి, వందలూరి వెంకట్రావు, ఆవుల చక్రధర్, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, జానా ప్రసూనాంబ, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, జొన్నాదుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## జనవరి 1 నాటికి ఓటర్ల జాబితా ప్రచురణకు చర్యలు తీసుకోవాలి

**బాపట్ల, జులై17, ప్రభాతవార్త :** జిల్లాలో తుది ఓటర్ల జాబితా ప్రచురణ 2024 జనవరి నాటికి పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం ఓటర్ల జాబితా తయారు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా ఓటర్ల నమోదు కోసం వచ్చిన అర్జీలు, తొలగించడానికి వచ్చిన అర్జీలు అధికారులు విచారణ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల డిజిటల్ మ్యాప్‌లు తయారు చేయాలన్నారు. ఎన్నికల ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, పోలింగ్ కేంద్రాలు పరిశీలించి నివేదికలు ఇవ్వాలన్నారు. 1500 మంది ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల మార్పుల కోసం వివరాలు వెంటనే తయారు చేసి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవిన్యూ అధికారి లక్ష్మిశివజ్యోతి, ఆర్‌డివోలు రవీంద్ర, పార్థసారది, తహశీల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు.



## సమాజానికి దిక్సూచిలాగా మీడియా వ్యవహరించాలి

**బావట్ల. జులై17, ప్రభాతవార్త :** సమాజానికి దిక్సూచిలాగా మీడియా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అన్నారు. జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి మీడియా అక్రిడేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఏర్పడిన నాటి నుంచి తొలిసారిగా మీడియా సభ్యులకు అక్రిడేషన్ ఇవ్వడం సంతోషదాయకమన్నారు. మీడియా సభ్యులకు హెల్త్ కార్డులు జారీ చేయడానికి అన్ని చర్యలు తీసుకో వాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మిడియా ప్రతినిదుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రవేటు పాఠశాల్లో అక్రిడేషన కల్గిన జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీపై చర్చించే అంశాన్ని నిభందలను అనుసరించి చర్యలు తీసుకుంటామన్నారు. అక్రిడేషన్ కార్డులు జిల్లా వ్యాప్తంగా పారదర్శకంగా పంపిణి చేస్తున్నామన్నారు. జిల్లాలో తొలి జాబితా కింద 216 అక్రిడేషన్ కార్డులు పంపిణి చేశామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సమాచార పౌరసంబందాలశాఖ సహాయ సంచాలకులు కె.సుభాషిణి, డివిజన్ పౌరసంబందాల అధికారి టి.మోహన్‌రాజు, పౌరసంబందాల అధికారి కె.కిరణ్‌కుమార్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలి

### -చంద్రన్న వస్తేనే మన బ్రతుకులు మారతాయి-వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

**పిట్టలవానిపాలెం,. జులై17, ప్రభాతవార్త :** బాపట్ల నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండల పరిదిలోని టిడిపి కార్యాలయంలో సోమవారం పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా రోజురోజుకు టిడిపి బలోపేతం అవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో వైసిపి ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. వైసిపి పాలనలో ప్రజలు తీవ్రంగా నష్ట పోయారన్నారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను గుర్తించి వైసిపి ప్రభుత్వం దొంగ ఓట్లతో గెలవాలని చూస్తుందన్నారు. టిడిపి కార్యకర్తలు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు అయా గ్రామాల్లో ఉన్న టిడిపి సానుబూతి పరుల ఓట్లను సరిచూసుకోవాలన్నారు. తొలగించిన ఓట్లను వారికి తిరిగి ఇప్పించే బాద్యత కార్యకర్తలు తీసుకోవాలన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి కూడా ఓట్ల వెరిఫికేషన్ మీద ఎప్పటికప్పుడు చేయవల్సిన కార్యక్రమాల మీద సూచనలు వస్తుంటాయన్నారు. ఎన్నికల కమీషన్ ఓటర్ వేరిఫికేషన్ గురించి ఈ నెల 21వ తేది నుంచి ఆగస్టు 20వ తేది వరకు దాదాపు నెల రోజుల పాటు నియోజకవర్గంలో ఉన్న 202 బూత్‌లకు ఒక్కొక్క అధికారిని నియమించటం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ తరుపున ఎన్నికైన బూత్ ఎజంట్లు వారితో సమన్వయం చేసుకుంటూ ఓటర్ల లిస్టులో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. మారుతున్న పరిస్దితులకు అనుగుణంగా డిజిటల్ విధానంతో ఓట్లు చేర్చటం సులభతరం అయిందన్నారు. సోషల్ మీడియా కూడా నేటి రాజకీయాల్లో క్రీయాశీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సోషల్ మీడియా ద్వారా టిడిపి విధానాలను క్షేత్రస్థాయికి తీసుకు వెల్లాలన్నారు. చంద్రన్న వస్తేనే మన బ్రతులు మారుతాయనే నినాదాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. ఎన్నికలు ఏ సమయంలో వచ్చినా పార్టీ శ్రేణులు సిదంగా ఉండాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శిసలగల రాజశేఖర్, పిట్టలవానిపాలెం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## స్పందనలో వృద్ధులకు అధిక ప్రాధాన్య కల్పించాలి

**బాపట్లరూరల్,. జులై17, ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వృద్ధులు, వికలాంగులు, మహిళలకు అధికా ప్రాదాన్యతతో వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీలను త్వరితగతిప పరిష్కరించా బాదితులకు న్యాయం చేయాలన్నారు. స్పందన అర్జీలను పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందన పిర్యాదు దారులతో అధికారులు మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. స్పందన పిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆస్తీ తగాదాలు, భూవివాదాలు, ఆర్థిక పరమైన అంశాలు, ఇతర సమస్యలతో మొతం 73 మంది పిర్యాదు దారులు తమ పిర్యాదులనుఅ ందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, స్పందన సెల్ ఇన్స్‌పెక్టర్ మాలకొండయ్య, పాల్గొన్నారు.



## విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థినికి పీహెచ్‌డీ

**పొన్నూరు, జులై 17, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అప్లైడ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగంలో డిపార్టుమెంట్ ఆఫ్ మేథమ్యాటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగానికి చెందిన గండికోట ధనలక్ష్మి అనే విద్యార్థినికి సోమవారం విజ్ఞాన్స్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎ స్టడీ ఆన్ బింఘమ్ ప్లాస్టిక్ ఫ్లూయిడ్ ఫ్లో బిట్వీన్ టూ ప్యారలెల్ ప్లేట్స్ అనే అంశంపై విద్యార్థిని పరిశోధన చేసిందని తెలియజేశారు. ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ మేథమ్యాటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగంలోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.సుధామ్ శేఖర్ గైడ్‌గా వ్యవహరించారని చెప్పారు. ఈమె తన పరిశోధనలో భాగంగా మొత్తం 2 స్కోపస్ ఇండెక్స్, 1 ఈఎస్‌సీఐ జర్నల్‌లో పేపర్స్‌ను పబ్లిష్ చేశారని తెలియజేశారు. డాక్టరేట్ పొందిన గండికోట ధనలక్ష్మిని విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.



## ధర్మకర్తల మండలిపై అవాకులు చవాకులు పేలితే సహించం

**పొన్నూరు, జూలై 17, ప్రభాతవార్త:** సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయ ధర్మకర్తల మండలి ఏర్పడిన తర్వాత దేవాలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుంటే కావాలనే కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని ధర్మకర్తల మండలి సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక దేవాలయ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. దోచుకో, దాచుకో అనేది టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆధ్వర్యంలో ఎంతో భక్తిశ్రద్ధలతో అభివృద్ధికి నిరంతరం కష్టపడుతుంటే ఆరోపణలు చేయడం భావ్యం కాదన్నారు. ఎమ్మెల్యే, ఆయన సతీమణి దేవాలయం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. దేవాలయం అభివృద్ధికి సుమారు 50లక్షల నిధులు ప్రభుత్వం నుంచి అభివృద్ధి చేస్తున్నారన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న నరేంద్రకుమార్ దేవాలయం అభివృద్ధికి ఏమి చేశారో చెప్పాలన్నారు. నిజాలు తెలుసుకోకుండా ధర్మకర్తల మండలిపై అబాండాలు వేస్తే సహించబోమని హెచ్చరించారు. ఎమ్మెల్యే కిలారి చేస్తున్న అభివృద్ధిని సహించలేని నరేంద్ర ప్రస్టేషన్‌లో అవాకులు, చవాకులు పేలుతున్నారన్నారు. సమావేశంలో సభ్యులు పల్లికల శ్యామ్, ఆరేటి వరలక్ష్మి, మండ్రు అనిత తదితరులున్నారు.



## ఎమ్మెల్యే కిలారి డ్రామాలు ఆపాలి

### - ఇంకెన్నాళ్ళు ప్రజలను మోసం చేస్తావ్!- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, జూలై 17, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య డ్రామాలు ఆడుతూ, ఆడుతూ అసత్యాలు చెప్తూ ప్రజలను మోసం చేసేందుకు తెరలేపారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కిలారి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయడం మానేసి, అసత్యాలతో కాలం వెళ్ళబుచ్చుతున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జరుగుతున్న అక్రమాలను తాము వెలుగులోకి తెచ్చామన్నారు. తాము సంధించిన ఏ ప్రశ్నకు ఎమ్మెల్యే కిలారి సూటిగా సమాధానం చెప్పకుండా దాటవేసే పద్ధతిలో ఉన్నారన్నారు. ఎన్నో ఏళ్ళ చరిత్ర కలిగిన టిడిపి ఎన్నికల ముందు ఒకమాట, ఆ తర్వాత మరోమాట చెప్పదన్నారు. మాట తప్పే పార్టీ వైకాపా మాత్రమేనన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి నుంచి, ఎమ్మెల్యే కిలారి వరకు ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ప్రధానంగా నాలుగు అంశాలను చర్చకు పెట్టామన్నారు. అందులో ఒకటి సాక్షి భావనారాయణస్వామి గుడి విషయానికి వస్తే తాము లేవనెత్తిన ఏ ప్రశ్నకు ఎమ్మెల్యే కిలారి సరైన సమాధానం చెప్పలేదన్నారు. ప్రస్తుతం రోడ్డు విస్తరణపై జరిగిన మొదటి సమావేశంలోనే ప్రతిపక్షాలు కోర్టుకు వెళ్ళి విస్తరణ ఆపేస్తాయని కల్లబొల్లి కబుర్లు చెప్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో రోడ్డు విస్తరణకు సంబంధించి అనేక పర్యాయాలు సమావేశాలు నిర్వహించి భూములు, భవనాలు కోల్పోతున్న సుమారు 150మంది బాధితుల అభిప్రయాలను తీసుకొన్నామన్నారు. ప్రజాభిప్రాయం అనంతరం 2013భూసేకరణ చట్టం ప్రకారం తగిన విలువ కట్టి వారికి పరిహారం అందించాలని తమ వంతు ప్రయత్నాలు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తెచ్చి జిల్లా కలెక్టర్ వద్ద రూ.25కోట్లు డిపాజిట్‌గా ఉంచామన్నారు. ఇదే క్రమంలో 2019లో ఎన్నికలు జరగడం, అధికారాన్ని కోల్పోవడం జరిగిందన్నారు. నూతనంగా ఎన్నికైనా వైకాపా ప్రభుత్వం, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అదే ప్రతిపాదనను ముందకు తీసుకెళ్ళి మరో రూ.25కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సాధిస్తే ఇప్పటి విలువ ప్రకారం రోడ్డు విస్తరణ పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. రోశయ్య ఆ ప్రతిపాదనను పక్కనపెట్టి టిడిఆర్ బాండ్ల ద్వారా నష్టపరిహారాన్ని చెల్లించేందుకు చూస్తున్నారన్నారు. ఎమ్మెల్యే కిలారి బాధితుల అభిప్రాయాలను కూడా వినేత పరిస్థితిలో లేరన్నారు. నిన్న మొన్న నిర్వహించిన సమావేశంలో ముందు వరుసలో అందరూ వైకాపా నాయకులే కూర్చున్నారని, అవగాహన సదస్సు ఎవరికి పార్టీ నాయకులకా..?గృహాలు కోల్పోతున్న బాధితులకా..? అని ప్రశ్నించారు. బాధితుల సమస్యలను ఎమ్మెల్యే కిలారి వినకుండా ఒకరిద్దరు మాట్లాడిన దానికి కూడా సరైన సమాధానం చెప్పకుండా బెదిరించే దోరణిగా వ్యవహరించడం సరైన విధానం కాదన్నారు. రోడ్డు విస్తరణ పనులకు ఆనాడు తాము చిత్తశుద్ధితో పనిచేశామన్నారు. ఈ నియోజకవర్గ ప్రజల కాళ్ళు కడిగి నెత్తిన చల్లుకున్నా ఎమ్మెల్యే రోశయ్య పాపాలకు తగిన పరిహారం చెల్లించలేరని నరేంద్ర అన్నారు. ఇటీవల సంగం డెయిరీ ముందు నిలబడి ఫోటోదిగి తమను తిడితే ఆయనకు ఏమీ రాదని, మమ్మల్ని రెచ్చగొట్టి తన పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు. సుమారు 25ఏళ్ళ పూర్వం తన రాజకీయ ప్రయాణం సంగం డెయిరీ ఛైర్మన్ పదవితోనే ప్రారంభమైందన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక అప్పటి చట్టం ప్రకారం ఆరు నెలలలోపే సంగం డెయిరీ రాజీనామా చేశానని గుర్తు చేశారు. అప్పటి నుండి సుమారు 15ఏళ్ళపాటు డెయిరీలో అడుగుపెట్టలేదన్నారు. తాను తిరిగి డెయిరీ నిబంధనల మేరకు 2010లో ఎన్నికయ్యానని గుర్తు చేశారు. అప్పటి నుండి రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. 2019 మార్కెట్ విలువ ప్రకారం లబ్దిదారులకు 2013 భూసేకరణ చట్టం నిబంధనల మేరకు రూ.8.38కోట్లు చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఈ డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి సాధించలేని ఎమ్మెల్యే రోశయ్య కల్లబొల్లి మాటలతో కాలయాపన చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రోశయ్య అవాస్తవాలను పక్కన పెట్టి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. రోశయ్యకు ధైర్యం ఉంటే 4 ఏప్రిల్ 2022న జరిగిన సమావేశం వివరాలను బహిర్గతం చేయాలని నరేంద్రకుమార్ సవాల్ విసిరారు. సమావేశంలో నాయకులు ఆకుల సాంబశివరావు, అలపర్తి చంద్రమోహన్, లక్ష్మీనారాయణచౌదరి, షేక్ బాజిసాహెబ్, బొర్రు రామారావు, ఎద్దు సోంబాబు, మాదల వెంకటేశ్వరరావు, పిన్నమనేని కోటేశ్వరరావు, నన్నపనేని ప్రభాకరరావు, బండ్లమూడి బాబూరావు, మొవ్వా వెంకటకృష్ణ, తోటకూర నరేష్, గరిగంటి సాయిబాబు, అనిశెట్టి వీరబాబు తదితరులున్నారు.



## అభివృద్ధి-సంక్షేమానికి మారుపేరు వైఎస్ కుటుంబం

**పొన్నూరు, జూలై 17, ప్రభాతవార్త:** అభివృద్ధి-సంక్షేమానికి మారుపేరు వైఎస్ కుటుంబమని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి, విభజన ఆంధ్రప్రదేశ్‌లో నేడు వైఎస్సార్ తనయుడు వైఎస్ జగన్మోహనరెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి మరుపేరుగా నిలిచారని, ఇది అందరికీ తెలిసిన సత్యమేనన్నారు. టిడిపి ఎప్పుడు అధికారంలో ఉన్నా అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. వైఎస్ కుటుంబం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో శాశ్వితంగా నిలిచాయన్నారు. టిడిపి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలేమైనా శాశ్వితంగా ఉన్నాయా.? అని ప్రశ్నించారు. ఇక పొన్నూరు విషయానికి వస్తే కిలారి వెంకట రోశయ్య ఎమ్మెల్యేగా గెలుపొందాక ఈ నాలుగు సంవత్సరాలలో నియోజకవర్గానికి సుమారు రూ.16వందల కోట్ల నిధులు వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ 25సంవత్సరాలలో చేయలేనంత అభివృద్ధిని ఎమ్మెల్యే కిలారి నాలుగేళ్ళలో చేసి చూపించారన్నారు. ఎమ్మెల్యే కిలారికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న అక్కసుతో నరేంద్రకుమార్ ఎమ్మెల్యేపై, వైకాపా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఏన్నో ఏళ్ళుగా ఆర్టీసి డిపో ప్రాంగణంలో తట్టుగా ఉంటే ఎందుకు మెరక వేయించలేకపోయారో చెప్పాలన్నారు. అదే విధంగా ప్రయాణీకులు ఎండకు ఎండుతూ, వానకు తడూస్తూ గుంటూరు బస్టాండ్ సెంటర్‌లో బస్సుల కోసం పడిగాపులు కాస్తుంటే బస్టాండ్ ఏర్పాటు చేయాలనే ఆలోచన నరేంద్రకుమార్‌కు ఎందుకు రాలేదో చెప్పాలన్నారు. అంటే దీన్ని బట్టే ప్రజలపై నరేంద్రకుమార్ చిత్తశుద్ధి లేదన్నది తేటతెల్లమవుతుందన్నారు. ఆటోనగర్‌ను నరేంద్రకుమార్ ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారు.? ఎమ్మెల్యే కిలారి ఆటోనగర్ కోసం ప్రయత్నం చేస్తుంటే ఎందుకు మోకాలడ్డుతున్నారో చెప్పాలన్నారు. వీటన్నింటిని చూస్తుంటే అభివృద్ధి విషయంలో ఎవరికి చిత్తశుద్ధి ఉందో ప్రజలకు తెలుస్తూనే ఉందన్నారు. 25ఏళ్ళుగా నరేంద్రకుమార్ ఎలాంటి అభివృద్ధి చేకపోవడం వల్లే 2019లో ఎమ్మెల్యేగా కిలారిని ప్రజలు ఎన్నుకొన్నారన్నారు. నిడుబ్రోలు పెద్దన్న చెరువు మురుగునీటితో నిండి దుర్గంధం వెదజల్లుతుంటే అక్కడ ఒక పార్కు నిర్మాణం చేయాలని నరేంద్రకుమార్‌కు ఎందుకు ఆలోచన రాలేదన్నారు. కిలారి వెంకట రోశయ్య ఎమ్మెల్యేగా గెలుపొందిన తొలి రోజుల్లోనే అక్కడ పార్కు ఏర్పాటుకు కృషి చేయడం ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం కాదా? అని అన్నారు. ఆటోనగర్ కోసం ఎమ్మెల్యే కిలారి ప్రయత్నిస్తుంటే దేవాలయం భూములు కొట్టేసేందుకు ఎమ్మెల్యే కిలారి పథకం రచించారని దుష్ప్రచారం చేస్తున్నావా? అని ప్రశ్నించారు. దేవాలయ భూములను కొట్టేయాల్సిన అవసరం ఎమ్మెల్యే కిలారి లేదన్నారు. ఆటోనగర్‌కు కూడా భావదేవుని పేరే పెడతారన్నారు. దేవాలయ భూములకు నరేంద్రకుమార్ లాగా వారి తండ్రి, సోదరుడు పేర్లు పెట్టమని చెప్పారు. నరేంద్రకుమార్ తమ పద్దతి మార్చుకొని అభివృద్ధికి సహకరించాలని లేని పక్షంలో ప్రజలే 2024లో కూడా బుద్ధి చెప్తారని అన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య రోడ్ల విస్తరణ, చేబ్రోలు వంతెన నిర్మాణం, ఆటోనగర్‌లను సాధించి తీరుతారన్నారు. నరేంద్రకుమార్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా కిలారి ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నేరవేర్చుతారన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో నిర్మాణం చేసిన సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు ఇంకా అనేక రోడ్లు, కాలువలు ఈ విధంగా ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, ఇవేవీ నరేంద్రకుమార్‌కు కనపడకపోవడం విచారకరమన్నారు. సమావేశంలో నాయకులు మూకిరి అనీలకుమారి, బొద్దులూరి రంగారావు, రుద్రపాటి ఆదిశేషు, షేక్ మహ్మద్(మాము), ఆరేటి మధుసూధనరావు, అంబటి వెంకటేశ్వరరావు, గోపిశెట్టి వాసు, షేక్ అల్లాభక్షు, దేవరకొండ గోపి, పలగాని రమేష్, గేరా సంజీవ్ తదితరులున్నారు.



## జగనన్న సురక్ష కార్యక్రమం

**సత్తెనపల్లి, జూలై 17 ప్రభాతవార్త :** పట్టణంలోని 11,12 వార్డులలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. 12వ వార్డు కౌన్సిలర్ లోక కళ్యాణిమాధవ, వైస్ ఛైర్మన్ కోటేశ్వరరావు నాయక్, 24 వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, పట్టణ వైకాపా కన్వీనర్ కోఆప్షన్ సహారా మౌలాలి, 20వ వార్డు కౌన్సిలర్ కూకుట్ల శ్రీను, 10వ వార్డు కౌన్సిలర్ పెద్దింటి చిట్టి, 9వ వార్డు కౌన్సిలర్ మోషే, 19వ వార్డు కౌన్సిలర్ అవ్వారు శ్రీనివాసరావులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కమిషనర్ షమ్మీ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేశారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందకుంటే అట్టి వారు దరఖాస్తు చేసుకుంటే ఆ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన వైష్ణవికి ఘనసత్కారం

**సత్తెనపల్లి, జూలై 17 ప్రభాతవార్త :** ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో సముద్రాల వైష్ణవి కి ఘనంగా సన్మానం చేశారు. స్థానిక గవర్నమెంట్ బాలికల హైస్కూల్లో చదివి 570 మార్కులు సాధించి నూజివీడులోని ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన సందర్భంగా సోమవారం ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యుల మధ్య ఘనంగా సన్మానించడం జరిగింది. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కొత్త రామకృష్ణ మాట్లాడుతూ తండ్రి సముద్రాల నరసింహారావు ఒక గుమ్మస్తాగా ఉంటూ తన పిల్లల్ని మంచి విద్య అందించేందుకు కృషి చేస్తున్నారని ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో గతంలో కూడా వారి కుటుంబానికి అవసరమైన ఫీజులు ఆర్యవైశ్య యువజన సంఘం ద్వారా అందించడం జరిగిందన్నారు. ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన సందర్భంగా అవసరమైన ఫీజులు మేమే అందిస్తామని తెలియజేశారు. ఆర్యవైశ్య యువజన సంఘం వైస్ ఛైర్మన్ చిల్లంచర్ల కళ్యాణ్ మాట్లాడుతూ ఆర్యవైశ్య యువజన సంఘం తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఎండాకాలం మొత్తం గజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టి 72 రోజుల పాటు నిర్విఘ్నంగా చేశామన్నారు.



## రైతులకు వ్యవసాయ అభివృద్ధి పథకాలపై అవగాహన సదస్సు

**సత్తెనపల్లి, జూలై 17 ప్రభాతవార్త :** పంట సాగుదారుల చట్టం ద్వారా రైతులకు, కౌలు రైతులకు పంట రుణాలు, రైతు భరోసా, ప్రభుత్వ పథకాలు అందించేందుకు సీసీఆర్సీ కార్డులు ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందని సత్తెనపల్లి మండల వెలుగు ఏపిఎం సికా కృపావేణి అన్నారు. సోమవారం దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు వ్యవసాయ అభివృద్ధి పథకాలపై అవగాహన సదస్సు సత్తెనపల్లి మండల వెలుగు కార్యాలయం ధూళిపాళ్ళలో జరిగింది. ఈ సదస్సుకి డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా డిబిఆర్సి గుంటూరు పల్నాడు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ రైతులకు భూ యజమానులు కౌలు రైతులకు చట్టంపై అవగాహన కల్పించి ఈ నెలలో కౌలు రైతులకు వీలైన ఎక్కువ మందికి సీసీఆర్సీ కార్డులకు భూ యజమానులతో మాట్లాడి వారిని ఒప్పించి కార్డులు మంజూరు చేయుటకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ రైతులు, కవులు రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.



## ప్రముఖ నాయకులతో కన్నా ఆత్మీయ సమావేశం

**సత్తెనపల్లి, జూలై 17 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, నియోజకవర్గంలోని ప్రముఖ నాయకులు, క్లస్టర్ పరిధిలోని ప్రతినిధులతో సోమవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు కీలక అంశాలపై నాయకులతో చర్చించారు. రానున్న ఎన్నికలకు సమిష్టిగా పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు పని చేయాలన్నారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.



## ఓట్ల తొలగింపు చేర్పులకు నాయకులు, అధికారులు సహకరించండి

**పెదకూరపాడు, జూలై 17 ప్రభాతవార్త :** గ్రామాల్లో బిఎల్ఓల సహకారంతో ఓట్ల సవరణ, తొలగింపు చర్యలు, కొత్త ఓట్ల చేర్పులు చేపట్టనున్నామని తహశీల్దార్ క్షమారాణి తెలిపారు. సోమవారం నియోజకవర్గంలోని అన్ని పార్టీల ముఖ్య నాయకులతో తహశీల్దార్ కార్యాలయంలో రివ్యూ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా క్షమా రాణి మాట్లాడుతూ బిఎల్‌వోలు, బిఎల్ఏలు ఇంటింటికి వెళ్ళి మరణించిన వారి ఓట్లు పరిశీలించి కుటుంబసభ్యుల చేత డిక్లరేషన్ ఫామ్ తీసుకొని డెత్ ఓటర్లను తొలగిస్తామని తెలిపారు. ఒకే డోర్ నెంబర్ పై పదికి మించి ఓట్లు ఉంటే అట్టి ఓట్లను పరిశీలించి నిజమైన ఓటర్లను ఉంచుతామన్నారు. వంద సంవత్సరాలు పైబడిన వృద్ధుల వివరాలు సేకరించి వారి స్థితిగతులను పరిశీలిస్తామన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటు తొలగించమన్నారు. మండలంలో 10 ఓట్లు వంద సంవత్సరాలు పైబడిన వారు ఉన్నారని నియోజకవర్గంలో 30 ఓట్లు ఉన్నాయని వారు తెలిపారు. ఒకే డోర్ నెంబర్ పై పదికి మించి ఓట్లు 768 రోడ్ నెంబర్లు గల ఇళ్ళను గుర్తించామని తహశీల్దార్ తెలిపారు. వలస వెళ్ళిన ఓట్లు తొలగించబోమని తెలిపారు. రెండు చోట్ల ఓట్లు కలిగిన వారు ఒక చోట నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట తహశీల్దార్ చింతాడ పద్మాదేవి, అమరావతి తహశీల్దార్ విజయశ్రీ, ముఖ్య నాయకులు ఈద సామిరెడ్డి, వడ్లమూడి అప్పారావు, సిపిఎం నాయకులు సూరిబాబు, బిజెపి నాయకులు మేకల వెంకటేశ్వరరావు, కంకణాల శివాజీ, షరీఫ్, మల్లాది విష్ణు పాల్గొన్నారు.



## విద్యార్థి హత్య కేసులో దోషులను అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గం

**క్రోసూరు, జూలై 17 ప్రభాతవార్త :** ఇటీవల రేపల్లెలో జరిగిన విద్యార్థి సజీవ దహనం కేసులో దోషులను ఇంతవరకు అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని పెదకూరపాడు నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు గాదే సూర్యనారాయణ అన్నారు. మండలంలోని క్రోసూరులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసులు త్వరితగతిన విచారణను వేగవంతం చేసి దోషులను అరెస్ట్ చేసి తగిన శిక్ష పడేలా చేయాలని, బాధిత విద్యార్థి కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. సమావేశంలో మండలపార్టీ అధ్యక్షులు బాషా, పట్టణ పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు, బిసి సెల్ నాయకులు వెంకటేశ్వరరావు, హనుమానురావు, ఆది శ్రీను, మంగారావు, ఎస్.సి.సెల్ పార్లమెంట్ కార్యదర్శి దుద్దుల యోహాను తదితరులు పాల్గొన్నారు.



## రైతు బజార్‌లు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం

**రొంపిచర్ల, జూలై 17 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో రైతు బజార్‌లు ఏర్పాటు చేయాలని ఎంఐఎం, మాలమహానాడు నాయకులు కరిముల్లా, చంద్ర సోమవారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టమాటాలు అధిక ధరలకు అమ్ముతున్నారని తెలియజేశారు. సబ్సిడీపై మార్కెట్ యార్డులో, రైతు బజార్‌లలో ప్రజలకు కేజీ రూ.50లకు అందించే కార్యక్రమం చేయాలన్నారు. రెండు రోజుల మాత్రమే సబ్సిడీపై రూ.50లకు ఇచ్చారని తెలియజేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీకి, కలెక్టర్‌కు ఎమ్మెల్యే వినతి

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** పట్టణంలో స్కీం పేరుతో నష్టపోయినటువంటి బాధితులందరికీ రాజకీయాలకు అతీతంగా న్యాయం చేయాలని, వారికి అన్యాయం జరగకూడదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మేరకు జడ శ్రీనివాసరావు అనే వ్యక్తి స్కీం పేరుతో పలువురి వద్ద డిపాజిట్లు సేకరించి కనిపించకుండా పోయాడని ఆయన తెలిపారు. ఈ వ్యవహారంలో అన్ని పార్టీలకు చెందిన వారు ముఖ్యంగా టిడిపి, వైకాపా, జనసేన పార్టీలకు చెందిన వారు సైతం ఉన్నారన్నారు. అయితే స్థానిక టిడిపి నాయకులు శ్రీనివాసరావుకు సంబంధించిన రూ.70 లక్షల ప్లాట్‌ను అక్రమంగా, దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారన్నారు. కేవలం రూ.లక్షన్నర మాత్రమే శ్రీనివాసరావు సదరు సుబ్బారావుకు బాకీ ఉన్నాడని తెలిపారు. అయితే దొంగ అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్ల పత్రాలు సృష్టించి సదరు ప్లాట్‌ను టిడిపి నాయకుడు ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. ఈ స్కీంలో ఉన్నటువంటి మిగిలిన బాధితులు సదరు ప్లాట్‌ను విక్రయించి అందరికీ న్యాయం చేయాలని టిడిపి నాయకుడు వారిపై దౌర్జన్యానికి దిగాడని తెలిపారు. గత ఆరు నెలలుగా సదరు ప్లాట్‌ను అసాంఘిక కార్యక్రమాలకు వారు వినియోగిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే టిడిపి నాయకునికి మద్దతుగా ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు రంగంలోకి దిగి న్యాయం చేయాల్సిన బాధితులకు కర్రలతో అమానుష దాడికి పాల్పడ్డారని తెలిపారు. దివ్యాంగులు, మహిళలు అని చూడకుండా గాయపరిచారని తెలిపారు. తన దృష్టికి ఈ విషయం రావడంతో అధికారుల దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. పట్టణం నుండి పరారైనటువంటి జగ శ్రీనివాసరావు కుటుంబానికి, తమకు కనీసం పరిచయం కూడా లేదన్నారు. వారు తెలుగుదేశంపార్టీకి చెందినవారని తెలిపారు. టిడిపి నాయకునికి తాము ఇల్లు విక్రయించలేదని ఇప్పటికే జడ భార్గవ్ అనే వ్యక్తి వీడియో రూపంలో తెలియజేశారన్నారు. కేవలం తన స్వార్థ రాజకీయాల కోసం బాధితులకు అండగా నిలిచిన వైకాపా నాయకులపై రాళ్ళతో దాడికి టిడిపి పాల్పడిందన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని సదరు ఇంటిని జడ శ్రీనివాసరావు కుటుంబసభ్యులు కోరిన విధంగా స్వాధీనం చేసుకొని బాధితులందరికీ న్యాయం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. టిడిపి దాడులకు సంబంధించి వీడియోలను, ఆడియోలను సాక్ష్యాలుగా జిల్లా ఎస్పీకి, కలెక్టర్‌కు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## చోరీ కేసు నమోదు చేయాలని ఎస్పీకి వినతిపత్రం

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** చోరీ సంఘటనపై వినుకొండ పోలీసులు తక్షణమే కేసు నమోదు చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డికి వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదుదారులు ఆవుల అనంతశ్రీదేవి, మల్లికార్జునరావులు ఫిర్యాదును ఎస్పీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయంలో తాము పని చేస్తున్నామని తెలిపారు. తమ అత్తగారి గ్రామమైన పెద కంచర్లకు వినుకొండ పట్టణం నుండి మే నెల 30వతేదీన వెళ్ళామన్నారు. ఈ నేపథ్యంలో దేవాలయానికి తాము వెళ్ళి వచ్చే సమయంలో ఇంటి పనిమనిషి బంగారాన్ని చోరీ చేసిందని తెలిపారు. దీని విలువ సుమారు రూ.10 లక్షలకు పైగా ఉంటుందని తెలిపారు. ఈ సంఘటనపై ఆ రోజునే వినుకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ఈ సందర్భంగా ఫిర్యాదుదారులు అనంతశ్రీదేవి, మల్లికార్జునరావులు తెలియజేశారు.

## అక్రమ కేసులు తొలగించాలని కలెక్టర్‌కు ఎమ్మార్పీయస్ వినతిపత్రం

**నరసరావుపేట టౌన్, జూలై 17 ప్రభాతవార్త :** ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులపై కర్నూలు జిల్లాలో అక్రమంగా పెట్టిన కేసులను తొలగించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో అక్రమ కేసులపై వినతిపత్రాలు అందించడం జరుగుతుందన్నారు. అక్కడి ఎమ్మెల్యే తన అనుచరులతో ఎమ్మార్పీయస్ నాయకులను వేధిస్తున్నారని తెలిపారు. పోలీసులు ఎమ్మెల్యే ఒత్తిడి మేరకు ఈ కేసులు నమోదు చేశారని తెలిపారు. ఎమ్మార్పీయస్ నాయకులు రమేష్ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో సదరు ఎమ్మెల్యేను ఓడిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రేమ్‌కుమార్, శేషు, ఏసమ్మ, సామేలు తదితరులు పాల్గొన్నారు.



## మహంకాళి అమ్మవారి ఆలయానికి రూ.లక్షా 116లు విరాళం

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ పునర్ నిర్మాణానికి రూ.లక్షా 116లను త్రికోటేశ్వర కన్‌స్ట్రక్షన్స్ ప్రొప్రయిటర్ మట్లా లింగారెడ్డి - గౌతమి దంపతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దాతలు లింగారెడ్డి దంపతులను అభినందించారు. ఆలయ ఈవో టి.సుధాకరరెడ్డి మాట్లాడుతూ దేవస్థాన పునర్ నిర్మాణానికి విరాళాలు అందించే దాతలకు ఆదాయపు పన్ను మినహాయింపు ఉందని తెలియజేశారు.



## ఎన్ఇసి కళాశాలలో సినీ తారల సందడి

**నకరికల్లు, జూలై 17 ప్రభాతవార్త :** స్థానిక ఎన్ఇసి కళాశాలలో హర్ మూవీ సినిమా సోమవారం సందడి చేసింది. ఈ సినిమా జూలై 21న రిలీజ్ అవుతుందని కథానాయిక రూహానిశర్మ తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యలను అభ్యసించి జీవితంలో అద్భుతంగా రాణించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. డైరెక్టర్ ఎస్.శ్రీధర్, సంజయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిత్ర బృందానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసకుమార్ స్వాగతం పలికారు. కళాశాల తరపున వారిని సత్కరించారు. కార్యక్రమంలో ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ చక్రవర్తి, మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పలపాడులో జలజీవన్ మిషన్ సదస్సు

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో జలజీవన్ మిషన్ సదస్సును సోమవారం నిర్వహించారు. సర్పంచ్ వడ్డే మాలాశ్రీ, వడ్డే వీరాంజనేయులు, దేశింగరావు, పంచాయితీ సెక్రటరీ సతీష్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సయ్యద్ జానీబాషా, కోఆర్డినేటర్ లక్ష్మణ్, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, బాబూరావు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్ అందించేందుకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జలజీవన్ మిషన్ పనులను స్వయం సహాయక బృందాల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జలజీవన్ మిషన్ పథకాన్ని ప్రతి గ్రామానికి, ఇంటికి అమలు చేస్తున్నట్లు తెలియజేశారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

### ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**వినుకొండ,జులై17,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. పట్టణంలోని 17వ వార్డు పరిధిలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా వార్డులోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు తెలియజేశారు. ఎటువంటి వివక్ష లేకుండా అర్హులందరికీ పథకాలు ఇస్తున్నామని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.



## అందుగుల కొత్తపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమం

**వినుకొండ,జులై17,ప్రభాతవార్త:** మండలంలోని అందుగుల కొత్తపాలెం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. 11 రకాల సర్టిఫికెట్లు ఎటువంటి సర్వీసు ఛార్జీలు లేకుండా ఉచితంగా ప్రజలకు అందజేస్తున్నామని అవసరమైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు వివిధ శాఖల అధికారులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## బియ్యం,కందిపప్పు విక్రయ కేంద్రం ప్రారంభం

**వినుకొండ,జులై17,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల మేరకు పేదలకు తక్కువ ధరకు బియ్యం, కందిపప్పు వంటి నిత్యవసరాలు అందించేందుకు డాల్ మిల్ అసోసియేషన్, రైస్ మిల్లు అసోసియేషన్ సహకారంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా ప్రభుత్వం పేదల మంచిని, సంక్షేమాన్ని కోరుతుంది

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** పేదల మంచిని, సంక్షేమాన్ని సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కోరుకుంటుందని, ఇందుకొరకే పేదలకు నేరుగా సంక్షేమ ఫలాలను అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక 8వ వార్డు పరిధిలోని ఇస్లాంపేటలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దరఖాస్తుదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. వార్డు పరిధిలో రూ.7.78 కోట్లతో సంక్షేమ పథకాలను అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా రూ.1.44 కోట్లతో సి.సి.రోడ్లు, డ్రైయినేజీలు, కల్వర్టులు నిర్మించామన్నారు. వార్డులో 390 మందికి ఇళ్ళ పట్టాలను మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. పైసా ఖర్చు లేకుండా 11 రకాల సర్టిఫికెట్లను నేరుగా దరఖాస్తుదారులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. దరఖాస్తు చేసుకున్న కొన్ని గంటల్లోనే అర్జీలను పరిశీలించి అర్హత కలిగిన వారికి ధృవీకరణ పత్రాలను అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ దాసరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కందుల ఎజ్రా, పాలపర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## వాగ్దేవి విద్యార్థులకు బ్యాంక్ ఉద్యోగాలు

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** ఐసిఐసిఐ బ్యాంక్‌లో వాగ్దేవి డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయి. వివరాలను కళాశాల డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, రామకోటేశ్వరరావు, ఒగూరి నాగేశ్వరరావు, పాశం కృష్ణారావు, ఇస్కెపల్లి కృష్ణకిషోర్, మద్దుల కోటేశ్వరరావు, ఎస్.సురేష్‌బాబు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఐసిఐసిఐ బ్యాంక్ నిర్వహించిన ఇంటర్వ్యూలలో కళాశాలకు చెందిన 38 మంది విద్యార్థులు ఉద్యోగాలను సాధించడం ఎంతో సంతోషంగా ఉందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. కళాశాలలో తమ అధ్యాపకులు ఉద్యోగాలకు అవసరమైన శిక్షణను డిగ్రీ చదువుతో పాటు అందిస్తున్నారని తెలియజేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ఏడాదికి ట్రైనింగ్ తర్వాత రూ.3.20 లక్షలు వార్షిక వేతనం ఉంటుందన్నారు. భవిష్యత్తులోనూ తమ విద్యార్థులు ఆయా విభాగాలలో ఉద్యోగాలు సాధిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు.




## ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ బస్సు యాత్ర

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ బస్సు యాత్ర చేస్తుందని పార్టీ నాయకులు మారుతీవరప్రసాద్, జంగాల అజయ్‌కుమార్‌లు అన్నారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. దేశ ప్రజానీకం అప్పుల్లో ఉండటానికి బిజెపి విధానాలే కారణమన్నారు. కార్మికులు, ప్రజలు దేశాన్ని కాపాడుకునేందుకు ముందుకు రావాలన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై పోరాటం చేయడం వలన ప్రభుత్వం వెనక్కి తగ్గిందని గుర్తు చేశారు. ఆగస్టు 16వతేదీ నుండి సెప్టెంబర్ 6 వరకు నిర్వహించే బస్సుయాత్రకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ నాయకత్వం వహిస్తారని తెలిపారు. బస్సుయాత్ర పల్నాడు జిల్లాకు ఆగస్టు 25వ తేదీన చేరుకుంటుందన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ, ఆర్డీవో కార్యాలయ సెంటర్‌లో బహిరంగ సభ జరుగుతాయని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు షేక్.హుస్సేన్, కాసా రాంబాబు, బాబూరావు, రాము, రామకృష్ణ, సత్యనారాయణ, ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, అంజిరెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని అధికారులు కాపాడాలి : టిడిపి

**నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ, కలెక్టర్లకు ఆయన వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణంలో 144 సెక్షన్ విధించే పరిస్థితి రావడం ప్రభుత్వ పాలనకు అద్దం పడుతుందన్నారు. నియోజకవర్గంలో అల్లర్లు, ఘర్షణలు కేవలం వైకాపా పార్టీ వైఖరి వలనే జరుగుతున్నాయన్నారు. గడిచిన నాలుగేళ్ళలో ఆ పార్టీ చేసిన అవినీతిని బయట పెడుతున్నామనే అక్కస్సుతోనే దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. పట్టణంలో ఇటీవల ఐపీ దాఖలు చేసిన జడ శ్రీనివాసరావుకు వైకాపా నాయకుల సహకారం ఉందన్నారు. వైకాపా నాయకులు రెచ్చగొట్టి దాడులు చేయించారన్నారు. తమ పార్టీకి చెందిన బంగారం, విజయ్, సుబ్బారెడ్డి, మాబు తదితరులకు గాయాలైనట్లు తెలిపారు. ఘర్షణను నివారించాల్సిన వారు ఘర్షణను రెచ్చగొట్టి సమాషా చూడటం శోచనీయమన్నారు. ఘర్షణకు కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా భూ ఆక్రమణలను ఖచ్చితంగా అడ్డుకుంటామన్నారు. తమను బెదిరించి భయపెట్టాలంటే అది కుదరదని స్పష్టం చేశారు. నరసరావుపేట నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, పార్టీ నాయకులు కొట్టా కిరణ్, కడియాల రమేష్ పాల్గొన్నారు.



# పవర్‌స్టార్‌ను ఇమిటేట్ చేసిన మెగాస్టార్

మెగాస్టార్ చిరంజీవి గతంలో తన మెగా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళాశంకర్'లోని ఒక పాట చిత్రీకరణ నుంచి వీడియోను లీక్ చేశారు.. ప్రధాన తారాగణంతో కూడిన జామ్ జామ్ జజ్జనక అనే పాట ఇటీవల విడుదలైన అద్భుతమైన స్పందన రాబట్టింది.. మెహర్ రమేష్ దర్శకత్వం



వహిస్తున్న ఈచిత్రాన్ని రామబ్రహ్మం సుంకర భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా చిరంజీవి మరో వీడియోను లీక్ చేవారు.. ఈ వీడియో అభిమానులు, ప్రేక్షకులకు బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు.. మా కల్యాణ్‌బాబు తన సినిమాల్లో అపుడప్పుడూ నా ప్రస్తావన తీసుకురావటం, నా పాటలకు స్టెప్పులేయటం,నా డైలాగులన ఇమిటేట్ చేసి మిమ్మల్ని ఎంతగానో ఎంటర్‌టైనర్ చేస్తుంటారు. అదేవిధంగా నేను మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేయటానికి భోళాశంకర్‌లో తన పాట మేనరిజమ్స్‌ను ఇమిటేట్ చేయటం జరిగింది.. అని చెప్పారు.. ఖుషి సినిమాలో యే మేరా జహా పాటలో పవన్‌కల్యాణ్ డ్యాన్స్‌ను అనుకరిస్తున్న చిన్న గ్లింప్స్‌ను పంచుకున్నారు. ఈ వీడియోలో యాంకర్ రష్మీగౌతమ్ కూడ కన్పించారు. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈచిత్రంలో తమన్నా, కీర్తిసురేష్,సుశాంత్ నటిస్తున్నారు.. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# విజయ్ ఆంటోనీ తాజా చిత్రం 'హత్య' రిలీజ్ డేట్

యంగ్ హీరోలు అడివిశేష్, సందీప్‌కిషన్ అతిథులుగా కోలీవుడ హీరో విజయ్ అంటోనీ నటిస్తున్న కొత్త చిత్రం 'హత్య' ప్రీరిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు.. ఈచిత్రాన్ని బాలాజీ కుమార్ తెరకెక్కిస్తున్నారు.. ఈచిత్రంలో విజయ్‌అంటోనీ డిటెక్టివ్ పాత్రలో కన్పించనున్నారు. రితికాసింగ్, మీనాక్షి చౌదరి, హీరోయిన్లుగా నటిస్తున్నారు. లోటస్ పిక్చర్స్ ఇన్ఫినిటీ ఫిలిమ్స్ వెంచర్స్ బ్యానర్స్‌పై కమల్ బోరా, జి.ధనుంజయన్, ప్రదీప్‌బి. పంకజ్ బోరా, విక్రమ్‌కుమార్, తాన్




శ్రీ దొరైసింగం పిళ్లై, సిద్ధార్థ్ శంకర్, ఆర్‌వీఎస్ అశోక్‌కుమార్ నిర్మిస్తున్నారు. ఈసినిమా ఈనెల 21న గ్లోబల్ సినిమాస్, సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా తెలుగులో విడుదల కానుంది.. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో దర్శకుడు మాట్లాడుతూ, ఈసినిమా చాలా భిన్నంగా ఉంటుందన్నారు. 1923లో జరిగిన ఓ ఘటన ఆధారంగాఈచిత్రాన్ని రూపొందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు గిరీష్ గోపాలకృష్ణన్, నిర్మాత జి.ధనుంజయన్, నటుడు సిద్ధార్థ్ శంకర్, హీరోయిన్ మీనాక్షిచౌదరి, హీరో సందీప్ కిషన్,హీరో అడివి శేష్, హీరో విజయ్ అంటోనీ మాట్లాడారు.

# ప్రేక్షకులకు గొప్ప ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా 'హిడింబ': యూనిట్

అశ్విన్‌బాబు, అనీల్ కన్నెగంటి , ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్‌వికె సినిమాస్, ఓఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రూపొందిన చిత్రం హిడింబ ఈచిత్రం ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. అనిల్ సుంకర సమర్పణలో విఘ్నేష్ కార్తీక్ సినిమాస్, ఓఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై గంగపట్నం శ్రీధర్ నిర్మించారు. ఈచిత్రం ఈనెల 20న విడుదల కానుంది.. ట్రైలర్ చాలా ఆసక్తికరంగాఉంది..



ప్రతి సీక్వెన్స్‌లో రివర్స్ ఆర్డర్‌లో ప్రజెంట్ చేసిన ఈట్రైలర్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది.. టాలీవుడ్‌లో రివర్స్ ట్రైలర్‌ను విడుదల చేయటం ఇదే మొదటిసారి.. రెండు వేర్వేరు టైమ్స్ లైన్స్‌లో కథ అద్భుతంగా చూపించారు. యూనిక్ థాట్‌తో సరికొత్తగా ట్రైలర్‌ను ప్రజెంట్ చశారు.. యాక్షన్, థ్రిల్లింగ్ అంశాలతోపాటు ట్రైలర్‌సినిమాలోని రొమాంటిక్, ఇతర అంశాలను కూడ చూపించింది.. అశ్విన్‌బాబు మాట్లడుతూ, కథను నమ్మి బలంగా చేసిన చిత్రమన్నారు. స్క్రీన్‌ప్లే, విజువల్స్ రెగ్యులర్‌గా కాకుండా కొత్తగా ఉంటాయన్నారు.. అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు.కార్యక్రమంలో హీరోయిన్ నందిత శ్వేత, దర్శకుడు అనీల్ కన్నెగంటి, నిర్మాత శ్రీధర్ తదితరులు మాట్లాడారు.

# దిల్‌రాజుచే 'నాతో నేను' ట్రైలర్ రిలీజ్

సాయికుమార్, ఆదిత్యా ఓం, ఐశ్వర్య, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ సాయి, దీపాలి రాజ్‌పుత్ పాత్రధారులుగా శాతి కుమార్ తూర్లపాటి దర్శకత్వంలో ప్రశాంత్ టంగుటూరి నిర్మిస్తున్న చిత్రం నాతో నేను.. ఇటీవల విడుదలైన పాటలు ఆకట్టుకున్నాయి.. ఈనెల 21న ఈచిత్రం విడుదల కానుంది. ఈచిత్రం ట్రైలర్‌ను అగ్ర నిర్మాత దిల్ రాజు విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. నాతో నేన ట్రైలర్‌ను ఆవిష్కరించటం ఆనందంగా ఉందన్నారు. చాలా బాగుందన్నారు.



సాయికుమార్ నటన గురించి అందరికీ తెలిసిందే అన్నారు. ఆర్టిస్టులు అద్భుతంగా నటించారని అన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుంది.. ఈనెల21న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోందని నిర్మాత ప్రశాంత్ టంగుటూరి తెలిపారు.

**పవన్ కళ్యాణ్,సాయిధరమ్‌తేజ్ కలయికలో పి.సముద్రఖని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'బ్రో'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈసినిమాకు వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు.. థమన్ సంగీత సమకూరుస్తున్నారు..ఈనెల 28న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా ఈచిత్రంలో సాయిధరమ్‌తేజ్ సరసన నటించిన హీరోయిన్ కేతిక శర్మతో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**

**'బ్రో' మాతృక చూశారా? రెండిటికీ వ్యత్యాసం ఏంటి?**
చూశాను. ఇందులోకమరిషయల్ ఎలిమెంట్స్ ఎక్కువగా ఉంటాయి.. మాతృకతో పోలిస్తే 'బ్రో'లో కథానాయిక పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది..వినోదంతోపాటు వివిధ హంగులు జోడించి మాతృక కంటే మరింత అందంగా మలిచారు.

**ఈచిత్రం ఒప్పుకోవటానికి కారణం?**
పవన్ కళ్యాణ్‌గారు.. ఆయన పేరు వింటే చాలు.. సినిమా ఒప్పుకోవటానికి పెద్దగా కారణాలు అక్కర్లేదు.. పవన్ కళ్యాణ్‌గారి కాంబినేషన్‌లోనాకు సన్నివేశాలు లేవు. కానీ ఆయనతో కలిసి సినిమాలో నటించటం సంతోషంగా ఉంది.. పవన్‌కళ్యాణ్‌గారిని అంతకు ముందు ఎప్పుడూకలవలేదు.. మొదటిసారి ఈసినిమా ద్వారానే ఆయన్ని కలిసే అవకాశం దొరికింది.



## పవన్ కళ్యాణ్ .. ఆ.. పేరు చాలు..

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**
ఈసినిమాలో నేను సాయి ధరమ్‌తేజ్‌గారు పోషిస్తున్న మార్క్‌కి ప్రేయసిగా కన్పిస్తాను.. ఇది సినిమాకే ముఖ్యమైన ,నటనకు ఆస్కారం ఉన్న పాత్ర. సినిమాలలోని ప్రతిపాత్ర కథని ముందుకు నడిపించేలా ఉంటుంది. అనవసరమైన పాత్రలు గానీ, సన్నివేశాలు గానీ లేకుండా ఆసక్తికర కథాకథనాలతో ఎక్కడా బోర్‌కొట్టకుండా సినిమా సాగుతుంది..ఇదొక సందేశాత్మక చిత్రం. ఈతరహా సినిమాలో నటించే అవకాశంరావటం ఇదే మొదటిసారి.. నా గత చిత్రాలతో పోలిస్తే ఇది విభిన్నమైన చిత్రం.. నటిగా మరింత మెరుగుపడటానికి సహాయపడింది.

**మీ గత చిత్రం వైష్ణవ్‌తేజ్‌తో చేశారు... ఇపుడు ఆయన సోదరుడు సాయిధరమ్‌తేజ్‌తో నటించటం ఎలా అన్పించింది?**
ఇది యాదృచ్ఛికంగా జరిగింది.. రంగ రంగ వైభవంగా చివరి దశలో ఉన్నపుడు నాకు ఈ అవకాశం వచ్చింది. ఎంతో ఆసక్తికర కథ, దానికితోడు పవన్‌కళ్యాణ్‌గారు, సాయిధరమ్‌తేజ్‌గారి కలయికలో వస్తున్న మొదటి సినిమా ..అందుకే ఈ అవకాశాన్ని వదులుకోకూడదు అని అనుకున్నా.

**ఇందులోని 'జాణవులేజజ' పాటలో మీరు చాలా స్టైల్‌గా కన్పించారు.. ఆ పాట గురించి చెప్పండి?**
నీతా లుల్లా గారు కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా చేశారు. నా డ్రెస్సింగ్ స్టైల్ విషయంలో ఆమెకే క్రెడిట్ దక్కుతుంది.. జాణవులే.. పాట ఇచ్చిన అనుభూతిని ఎప్పటికీ మర్చిపోలేను.. అద్భుతమైన విదేశీ లొకేషన్లలోచిత్రీకరించారు.. ఈ సాంగ్ ద్వారా మొదటిసారి నాకు డ్యాన్స్ చేసే అవకాశం దక్కింది.. ఈచిత్రంలో సంగీతం బాగుంటుంది.

**మీ తదుపరి చిత్రాలు?**
ఆహా స్టూడియోస్‌తో ఓ ప్రాజెక్టు చేస్తున్నాను.. ఇపుడే ఆ ప్రాజెక్టు వివరాలు చెప్పలేను.. ప్రస్తుతానికి అయితే మెగా హీరోలతోకొత్త సినిమాలు చెయ్యల్లేదు.. అవకాశం వస్తేమాత్రం సంతోషంగా చేస్తాను.

**మీ డ్రీమ్‌రోల్ ఏంటి?**
ఎవరైనా ప్రముఖుల బయోపిక్‌లో నటించాలని ఉంది.. అలాంటి నిజజీవిత పాత్రలు ఛాలెంజింగ్‌గా ఉంటాయి.



**పవన్ కళ్యాణ్‌గారితో నేరుగా వెళ్లి మాట్లాడాలంటే కాస్త భయమేసింది.. సాయిధరమ్‌తేజ్ గారికి చెబితే, నన్ను తీసుకెళ్లి ఆయనకు పరిచయం చేశారు. కాంబినేషన్ సీన్స్ లేకపోవటం వల్ల పవన్‌గారిని ఎక్కువగా కలవలేకపోయాను.. కానీ ఆ రోజు ఆయనతో మాట్లాడిన అయిదు నిముషాలు మాత్రం మంచి అనుభూతిని ఇచ్చాయి.**

# ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'అలా ఇలా ఎలా'

ప్రముఖ దర్శకుడు పి.వాసు తనయుడు శక్తివాసుదేవన్ హీరోగా రాజ్‌శంకర్, పూర్ణ, నాగ బాబు, బ్రహ్మానందం, ఆలీ, సీత, సితార,నిషాకొఠారి ప్రధాన పాత్రల్లో రాబో తున్న చిత్రం 'అలా ఇలా ఎలా'... రాఘవ దర్శకత్వం వహించారు.. కళ మూవీ మేకర్స్ పతాకంపై కొల్లకుంట నాగరాజు నిర్మించారు.. మెలొడీబ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు.. ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు



రాబోతోంది. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. నిర్మాత నాగరాజు మాట్లాడుతూ, ఈసినిమాలో అందరూ చాలా బాగానటించారని అన్నారు.ప్రేక్షకులు థ్రిల్ అయ్యేలా ఉంటుందన్నారు. శక్తి హీరోగా బాగా చేశాడని, అందరి సహ కారంతో బాగా వచ్చిందన్నారు. ఈనెల 21న ఎస్‌కె ఎంఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా విడుదల కాబోతోందని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు రాఘవ ద్వారకి, చిత్రహీరో శక్తివాసు, ముఖ్య అతిథి నిర్మాత శ్రీనివాస్‌రెడ్డి, డైలాగ్‌రైటర్ రాఘవ, డిస్ట్రిబ్యూటర్ ఆదినారాయణ, కొరియోగ్రాఫర్, దర్శకుడు రాజేంద్రప్రసాద్, కొయోగ్రాఫర్ అశోక్ తదితరులు ప్రసంగించారు.

# 'ఫన్ రైడ్‌కు రెడీ అవ్వండి'

సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్న చిత్రం 'స్లమ్ డాగ్ హజ్బెండ్'.. చిన్న సినిమాగా మొదలైన ఈచిత్రాన్ని రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ లాంటి పెద్ద సంస్థ రిలీజ్ చేయబోతోంది. మైక్ మూవీస్ బ్యానర్‌నిర్మిస్తున్న ఈచిత్రానికి డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ శిష్యుడు డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తున్నారు. కంప్లీట్ కామికల్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈచిత్రంలో బ్రహ్మాజీ, సప్తగిరి కీలకపాత్రలో నటిస్తున్నారు.. ఈనెల 29న ఈచిత్రం రిలీజ్‌కు రెడీ అవుతోంది.. విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేసింది.. ఆద్యంతం హ్యూమరస్‌గా సాగింది..మ్యారేజ్ బ్యాగ్రౌండ్‌లో ఓ కొత్త పాయింట్‌ను చూపెట్టటం ఆసక్తిని కల్గించింది.. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కాబట్టి సకుటుంబంగా ప్రేక్షకులు ఈసినిమాపై ఇంట్రెస్ట్‌తో ఉన్నారనిమేకర్స్ తెలిపారు. ఈచి త్రం విజయంపై యూనిట్ చాలా నమ్మకంతో ఉందన్నారు..



# తుఫాన్‌కు ముందు ఉరిమే ఉరుము ఆమె: షారూక్‌ఖాన్

ప్రేక్షకుల్లో రోజురోజుకీ అంచనాలు క్రిచేట్ చేస్తున్న యాక్షన్ మూవీ 'జవాన్'ఈ చిత్రంలో షారూక్ ఖాన్ హీరోగానటిస్తున్నారు.. నానాటికీ జనాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది ఈ మూవీ... జవాన్ నుంచి నెక్ట్స్ ఎలాంటి అప్‌డేట్ వస్తుందా? అని ఎదురుచూస్తున్న అభిమానుల కోసంమేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదలచేశారు.. చూడగానే స్టన్నింగ్ అవతార్‌లో నయనతార కన్పించారు. జవాన్




హీరోయిన్ నయనతార లుక్‌కి అందరూ ఫిదా అవుతున్నారు.. ఈ పోస్టర్‌ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా డిజైన్ అయ్యింది.. షారూక్ ఇచ్చిన ట్రీట్ సూపర్‌డూపర్‌గా ఉందని అంటున్నారు. కాగా షారూక్, నయనతార తొలిసారిగా వెండితెరపై కనువిందు చేయబోతు న్నారు..జవాన్ ప్రివ్యూలో నయనతారను చూసిన వారు వావ్ అంటున్నారు.. హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ఆమె పాత్ర డిజైన్ అయిన తీరుకు ఫిదా అవుతున్నారు. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్ రూపొందిస్తున్న సినిమా జవాన్‌కు అట్లీ దర్శకత్వం వహిస్తున్నారు. గౌరీఖాన్ నిర్మాత, గౌరవ్ వర్మ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.ఈ ఏడాది సెప్టెంబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదలచేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# బేబీ సారా హార్ట్ ఆఫ్ 'సైంధవ్'

విక్టరీ వెంకటేష్ 76వ ల్యాండ్‌మార్క్ మూవీ సైంధవ్‌గా తన ఫెరోషియస్ షేడ్స్ ఇప్పటి వరకు చూశాం.. ఇపుడు అతని లోతైన భావోద్వేగాన్ని పరిచయం చేశారు.. బేబీ సారా హార్ట్ ఆఫ్ సైంధవ్ అని రివీల్ చేశారు మేకర్స్.. పోస్టర్‌లో పాపా వెంకటేష్‌ను కౌగిలించుకోవటం చూడొచ్చు.. పోస్టర్‌లోవెంకటేష్ గాయాలతో కన్పిస్తున్నారు. సినిమాలో సారా పాత్ర పేరు గాయిత్రి.. హిట్ ఫ్రాంచైజ్‌తో వరుస విజయాలు అందించిన ప్రముఖ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై వెంకట్ బోయనపల్లిప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. సైంధవ్‌హై -ఆక్టేన్ యాక్షన్ గా రూపొందుతోంది.. ఈచిత్రంలో ప్రముఖ తారాగణం కీలకపాత్రలు పోషిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖ్ వికాస్ మాలిక్ క్యారెక్టర్ లో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు.. శ్రద్ధా శ్రీనాథ్ మనోజ్ఞ పాత్రలో హీరో యిన్‌గా నటిస్తోంది.. డాక్టర్ రేణుగా రుహాని శర్మ, జాస్మిన్ పాత్రలో ఆండ్రియా జెర్మియా కీలకపాత్రల్లో కన్పించనున్నారు. సంతోష్ నారా యణనన్ సంగీతం అందిస్తున్నారు.. పాన్‌ఇండియా మూవీగా అన్ని దక్షిణాది భాషలతోపాటు హిందీలో కూడ ఈచిత్రం డిసెంబర్ 22న క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల చెంతకు రాబోతోంది.



# 'వ్యూహం' పోస్టర్ రిలీజ్

కుట్రలకి, ఆలోచనలకి మధ్యలో అసమాన్యుడుగా ఎదిగిన నాయకుని కథే 'వ్యూహం'.. ఆ నాయకుడే వైఎస్ జగన్..ఈచిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదలచేశారు.. ఈచిత్రంలో జగన్ పాత్రలో అజ్మల్ నటించారు. ఆయన స్పందన ఎలా ఉంటుందనేలా తెలిపే పోస్టర్‌ను యూనిట్ విడుదల చేసింది.. చిత్ర నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ మాట్లా డుతూ,ఎంతో వ్యూహాత్మకంగా వ్యూహం సినిమాను ఎక్కడా కాంప్రమైజ్‌కాకుండా దర్శకుడు ఆర్జీవీ తెరకెక్కిస్తున్నారని తెలిపారు.. రామదూత క్రియేషన్స్ పతాకం పై ఈచిత్రం నిర్మాణం జరుపుకుంటోంది.. దాదాపు 50శాతం చిత్రీకరణ పూర్తయింది.. త్వరలోనే ఈచిత్రానికి సంబంధించిన విషయాలను వెల్లడిస్తామని తెలిపారు. ఈచిత్రంలోవైఎస్ భారతి పాత్రలో మానస నటిస్తున్నారు. శివ మల్లాల పీఆర్వోగా వ్యవహరిస్తున్నారు.



# హాట్‌స్టార్ స్పెషల్స్ 'దయా' ట్రైలర్

డిస్నీ ప్లస్ హాట్ స్టార్ తీసుకొస్తున్నమరో యూనిక్ వెబ్‌సిరీస్ 'దయా'.. పవన్ సాదినేని ఈ వెబ్‌సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ వ్యఎస్‌ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మించింది.. ఈవెబ్‌సిరీస్‌లో జేడీ చక్రవర్తి, రమ్య నంబీశన్, ఈషా రెబ్బా ప్రధాన పాత్రల్లో నటించారు.. దయా వెబ్‌సిరీస్ ఆగస్టు 4 నుంచి స్ట్రీమింగ్‌కానుంది. తాజాగా ఈ వెబ్‌సిరీస్ ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు కృష్ణవంశీ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. ట్రైలర్ బాగుందని, పవన్ కథను ఆకట్టుకునేలా తెరకెక్కించారని అభినందించారు.. చక్రికి చాలా రోజుల తర్వాత ఎనర్జిటిక్ క్యారెక్టర్ లభించిందన్నారు..కార్యక్రమంలో నటుడు ఉత్తేజ్, జోష్ రవి, హీరోయిన్ ఈషారెబ్బా, విష్ణుప్రియ, నటుడు కమల్ కామరాజు, ఎస్వీఎఫ్ సంస్థ నుంచి అభిషేక్ దాదా, హీరో జేడీ చక్రవర్తి తదితరులు మాట్లాడారు.



# 24 గంటల్లో రెండోసారి ఎన్సీపి అధినేతను కలిసిన అజిత్‌పవార్

**ముంబయి,జులై 17:** మహారాష్ట్ర రాజకీయాల్లో ఎన్సీపీ ప్రకంపనలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈవారంలోనే రెండు పర్యాయాలు అజిత్‌పవార్ ఇంటికి వెళ్లిన అబ్బాయి అజిత్‌పవార్ సోమవారం మరోసారి అజిత్‌పవార్‌ను కలుసుకుని చర్చలుజరిపారు. వెళుతూ వెళుతూ ఆయనతోపాటే కేబినెట్‌మంత్రులు, పవార్ విధేయులనుకూడా తీసుకువెళ్లారు. ఆయన ఆశీస్సులు పొందేందుకు పవార్ వద్దకువెళ్లినట్లు పైపైకి చెపుతున్నా ఎన్‌డిఎ సమావేశానికి ఆహ్వానించేందుకు వెళ్లినట్లు తెలుస్తోంది. ప్రఫుల్‌పటేల్‌వంటి పవార్ విదేయులు కూడా మళ్లీ పెద్దాయన్ను కలిసి ఆశీస్సులు పొందామని వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత వీరంతా మళ్లీ శరద్‌పవార్‌ను కలిసారు. అజిత్‌వర్గం చెప్పిన అంశాలన్నింటినీ శరద్‌పవార్ ఓపిగ్గా విన్నారని సీనియర్‌నాయకులు తెలిపారు. ఇదిలా ఉంటే శరద్‌పవార్ వర్గం నాయకులు ఢిల్లీలో న్యాయసలహాలను కోరినట్లు తెలుస్తోంది. తిరుగుబాటు ప్రకటించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటువేసేందుకు వీలుగా అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేలతో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టించేందుకు పవార్ యోచిస్తున్నందువల్లనే అజిత్‌వర్గం ఆయన్ను కలిసి చర్చలుజరిపినట్లు తెలుస్తోంది. న్యాయసలహాలుపొందిన పవార్ వర్గం ప్రతిపక్ష బెంచిల్లోనూ కూర్చోవాలని నిర్ణయించింది. అంతేకాకుండా తమ తీర్మానాన్ని అసెంబ్లీ స్పీకర్‌కు ఇవ్వాలని కూడా నిర్ణయించింది. ప్రఫుల్‌పటేల్, అజిత్‌పవార్‌లు ఇద్దరూ కూడా 18వ తేదీ ఢిల్లీలో జరిగే సమావేశానికి వెళ్లనున్నట్లుప్రకటించారు. అంతకుముందు ఎమ్మెల్యేలు అజిత్‌వర్గంనేతలు మాట్లాడుతూ శరద్‌పవార్‌నుకలిసి పార్టీని ఐక్యంగా ఉంచాలని విజ్ఞప్తిచేసినట్లు సమాచారం. అయితే పవార్ మాత్రం అందరు చెప్పింది కూడా ఓర్పుగా విన్నారు. ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. 24గంటల్లో రెండోసారి కలిసేందుకువెళ్లిన అజిత్‌వర్గం ఈసారి ఎలాంటి ముందస్తు అపాయింట్‌మెంట్ లేకుండానే నేరుగా వెళ్లికలిసారు.



అజిత్‌వర్గం నేతలందరు చెప్పింది ఓర్పుగా విన్న తర్వాత పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ తాను ఎప్పటికీ ప్రగతిశీల రాజకీయాలనే కొనసాగిస్తానని, ఎన్డీయేలో చేరి బిజెపికి మద్దతిచ్చే ప్రసక్తేలేదని స్పష్టంచేసారు. 82 ఏళ్ల ఎన్సీపీ వ్యవస్థాపకుడు వివిధ ప్రతిపక్ష పార్టీలను ఏకంచేసి 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు విశేష కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. ఎన్సీ ఈపలో చీలిక వచ్చినతర్వాత అజిత్‌పవార్ ప్రతిపక్ష ర్యాంక్‌ను వీడి డిప్యూటి సిఎంగా పదవీప్రమాణంచేసారు. అయినా కూడా శరద్‌పవార్‌తోసన్నిహిత సంబంధాలనే కోరుకోవడం వెనుక ఫిరాయింపు అస్త్రం ప్రయోగించకుండా ఉండేందుకేనని స్పష్టం అవుతోంది.

## సాగర్ వద్ద కారు, ట్రక్కు ఢీ

### ఆరుగురు మృతి, మరొకరికి గాయాలు



**సాగర్(మధ్యప్రదేశ్), జులై 17:** రాష్ట్రంలోని సాగర్ జిల్లాలోని సనోధా జటశంకర్ లోయవద్ద ప్రయాణికులతో వెళుతున్న ఎస్‌యువీ ఒక ట్రక్కును ఢీకొనడంతో ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే భయంతో ట్రక్కుడ్రైవర్ వాహనాలను విడిచి పరార య్యాడు. తీవ్ర గాయాల పాలయిన వ్యక్తులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పోలీసుల వివరాలప్రకారం ఎస్‌యువి కారులో ఏడుగురు ప్రయాణిస్తున్నాడు. ఎంఎలోని సాగర్‌నుంచి గధాకోటకు వెళుతున్న సమయంలో ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. దీనితో కారు అక్కడకిక్కడే తీవ్రంగా దెబ్బతినగా ట్రక్కు ఒక చెట్టును ఢీకొంది. అత్యంత వేగంగా చెట్టును ఢీకొనడంతో ఆ వృక్షం కూడా కూలిందని పోలీసులు తెలిపారు. సాగర్‌ఎస్‌పి అభిషేక్‌శర్మ మాట్లాడుతూ కారులో ఏడుగురు ప్రయాణిస్తున్నారన్నారు. వారిలోన నలుగురు చనిపోగా మరో ఇద్దరు ఆసుపత్రిలో మరణించినట్లు తెలిపారు. తీవ్రంగా గాయపడిన మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ప్రమాదస్థలానికి పోలీస్ ఉన్నతాధికారులు చేరుకుని ప్రమాదం వివరాలను సేకరించారు. ట్రక్కు డ్రైవర్‌ను పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నట్లు ఎస్‌పి అభిషేక్‌శర్మ చెప్పారు.

## బైడెన్ సర్కారులో మరో భారత-అమెరికన్‌కు కీలక పదవి

**వాషింగ్టన్, జులై 17:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వంలో మరో భారత–అమెరికన్‌కు కీలక పదవి దక్కింది. ప్రముఖ మహిళా పారిశ్రామికవేత్త, మాస్టర్ కార్డ్ సెంటర్ ఫర్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ వ్యవస్థాపకురాలు షమీనా సింగ్‌ను ఎగుమతుల మండలి' సభ్యురాలిగా బైడెన్ నియమించారు.



ఈ మేరకు అగ్రరాజ్య అధ్యక్ష భవనం శ్వేతసౌధం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఎగుమతుల మండలిలో షమీనా కీలక పాత్ర చేపట్టనున్నట్లు శ్వేతసౌధం తెలిపింది. తన నియామకంపై షమీనా ఆనందం వ్యక్తం చేశారు. ప్రెసిడెంట్ ఎగుమతుల కమిటీలో చేరడం గర్వంగా ఉందని తెలిపారు. ఈ మండలి అమెరికా అంతర్జాతీయ వాణిజ్యానికి ప్రధాన జాతీయ సలహా కమిటీగా వ్యవహరిస్తుంది. వాణిజ్యం, ఎగుమతుల విస్తరణ, వాణిజ్య సంబంధ అంశాలపై ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలకు ఈ మండలి అధ్యక్షుడికి సలహాలు ఇస్తుంటుంది. షమీనా సింగ్ గతంలోనూ శ్వేతసౌధం, ప్రతినిధుల సభలో కీలక పదవులు చేపట్టారు. ఆసియాన్ అమెరికన్స్ అండ్ పసిఫిక్ ఐలాండర్స్‌పై మొదటి అధ్యక్ష సలహా కమిషన్‌కు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. 2015లో అమెరికార్ప్స్ బోర్డు సభ్యురాలిగా అప్పటి అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆమెను నియమించారు. బైడెన్ యంత్రాంగంలో ఇప్పటికే దాదాపు 150కిపైగా మంది భారత అమెరికన్లు కీలక పదవుల్లో ఉన్నారు. తాజాగా షమీనా సింగ్ కూడా ఈ జాబితాలో చేరారు.

## అమెరికాలో పిడుగుల అలజడి 2,600 విమానాల రద్దు

**వాషింగ్టన్, జులై 17:** అమెరికాలో పిడుగులతో కూడిన వర్షాలు భీభత్సం సృష్టిస్తున్నాయి. దీని కారణంగా దాదాపు 2,600 విమాన సర్వీసులను రద్దు చేశారు. దీంతోపాటు మరో 8వేల విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముఖ్యంగా దేశంలోని ఈశాన్య ప్రాంతంలో ఈ పరిస్థితి నెలకొన్నట్లు పేర్కొన్నాయి. ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ సమాచారం ప్రకారం, ఈశాన్య ప్రాంతంలో 1,310 విమాన సర్వీసులు రద్దు కాగా, వాటిల్లో 350 న్యూజెర్సీలోని న్యూఆర్క్ లిబర్టీ అంతర్జాతీయ విమానాశ్రయంలోనే ఉన్నాయి. దీంతోపాటు జాన్ ఎఫ్ కెన్నడీ ఎయిర్‌పోర్ట్, లా గార్డియన్ ఎయిర్‌పోర్టుల్లో పలు సర్వీసులు రద్దు చేశారు. జెఎఫ్‌కె విమానాశ్రయంలో 318 రద్దు కాగా, 426 సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇక లా గార్డియన్‌లో 270సర్వీసులు రద్దుకాగా, 292 ఆలస్యంఆ ప్రయాణిస్తున్నాయి.



చాలా విమానయాన సంస్థలు అడ్వైజరీలను ట్విట్టర్‌లో పోస్టు చేశాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు బయల్దేరే ముందు, మరోసారి విమాన సమయాలను, వాతావరణ పరిస్థితులను చెక్ చేసుకోవాలని సూచించాయి. ఈశాన్య అమెరికా ప్రాంతంలో భారీ వర్షాలు పడుతుండడంతో పలు చోట్ల వరదలొస్తున్నాయి. న్యూయార్క్, న్యూజెర్సీ, కనెటికల్, పెన్సిల్వేనియా, మాస్సాచుసెట్స్, వెర్మాంట్ ప్రాంతాల్లో ఇప్పటికే అధికారులు వరద హెచ్చరికలు జారీచేశారు. ఈ ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా మెరుపు వరదలు సంభవించే అవకాశం ఉందని నేషనల్ వెదర్ సర్వీస్ పేర్కొంది. ఇక కనెటికట్, మస్సాచుసెట్స్, న్యూహాంప్‌షైర్, న్యూయార్క్, రోడే దీవిలో టోర్నడో వచ్చే ప్రమాదం ఉందని కూడా హెచ్చరికలు జారీఅయ్యాయి. మరోవైపు అమెరికాలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాల్లో మాత్రం ఎండలు దంచి కొడుతున్నాయి. ఆదివారం రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వార్తలొస్తున్నాయి. ఆదివారం కాలిఫోర్నియాలోని డెత్‌వ్యాలీలో ఏకంగా 52 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ భూమిపై అత్యంత వేడిగా ఉండే ప్రదేశాల్లో డెత్‌వ్యాలీ కూడా ఒకటి. కాలిఫోర్నియా నుంచి టెక్సాస్‌దాకా శక్తిమంతమైన వేడి గాలులు వీస్తున్నాయని అమెరికా జాతీయ వాతావరణ సంస్థ వెల్లడించింది. సాధారణం కంటే 10 నుంచి 20 డిగ్రీల ఫారన్‌హీట్ అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపింది. ఆరిజోనా రాష్ట్రంలో పగటి మయం అధికంగా ఉంటోంది. రాజధాని ఫీనిక్స్‌లో వరుసగా 16రోజుల పాటు 109 డిగ్రీల ఫారన్‌హీట్ కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## ఎన్నికల ప్రచారంలో ఇడి: స్టాలిన్ ఘాటు వ్యాఖ్యలు



**చెన్నై, జులై 17:** మనీలాండరింగ్ కేసుకు సంబంధించిన దర్యాప్తులో భాగంగా తమిళనాడు మంత్రి కె.పొన్ముడి నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోమవారం సోదాలు చేపట్టారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. ఈడీ 'ఎన్నికల ప్రచారం'లో చేరిందంటూ దర్యాప్తు సంస్థలపై ఘాటు విమర్శలు చేశారు. 2007-2011 మధ్య గత డిఎంకె ప్రభుత్వంలో పొన్ముడి గనుల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో క్వారీ లైసెన్సు నిబంధనలను ఉల్లంఘించారని, గనుల కేటాయింపుల విషయంలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. ఇందులో భాగంగానే సోమవారం ఉదయం పొన్ముడి, ఆయన కుమారుడు, ఎంపి గౌతమ్ సిగమణి పొన్ నివాసాలు, కార్యాలయాల్లో అధికారులు తనిఖీలు జరిపారు. కాగా మనీలాండరింగ్ కేసులో రాష్ట్ర మంత్రి సెంథిల్ బాలాజీని ఈడీ గత నెల అరెస్టు చేసిన విషయం విదితమే. రోజుల వ్యవధిలోనే మరో మంత్రిపై ఈడీ దర్యాప్తును ముమ్మరం చేయడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కుట్రపూరితంగానే తమ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తోందని డిఎంకె మండిపడింది. విపక్షాల సమావేశం కోసం బెంగళూరు బయల్దేరిన సిఎం స్టాలిన్ తాజా సోదాలపై స్పందించారు. 'ఇటీవలే పొన్ముడిపై ఉన్న రెండు కేసులను కోర్టు కొట్టేసింది. ఇప్పుడు ఈడీ సోదాలు చేపట్టింది. ప్రతిపక్షాల భేటీ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే మా కోసం తమిళనాడు గవర్నర్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పుడు ఈడీ కూడా ఈ ప్రచారంలో చేరింది. ఇక మా ఎన్నికల పని సులువుగా అవుతుందని భావిస్తున్నా' అంటూ సిఎం వ్యగ్యాస్త్రాలు గుప్పించారు. ఎన్నికల వేళ ఈడీ చేపట్టే ఈ దాడులు సాధారణమేనని, ఇలాంటి బెదిరింపులకు డిఎంకె భయపడదని అన్నారు. అటు కాంగ్రెస్ కూడా ఈ సోదాలను తీవ్రంగా ఖండించింది. 'విపక్షాల భేటీకి ముందు తమిళనాడు మంత్రిపై దాడులు జరగడాన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. విపక్షాలను విడగొట్టేందుకు మోడీ ప్రభుత్వం రాసిన స్క్రిప్ట్ ఇది. మోడీ ప్రభుత్వం పాల్పడుతున్న ఈ రాజకీయ కుట్రలపై పోరాడేందుకు విపక్షాలన్నీ ఏకమయ్యాయి. ప్రజాస్వామ్యాన్ని అణచివేసేందుకు చేసే ఈ ప్రయత్నాలకు మ ఎన్నడూ తలొగ్గం' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే మండిపడ్డారు.

## తమిళనాడు మంత్రి, ఎంపి కుమారుడి ఇళ్లల్లో ఇడి సోదాలు

### రూ.60 లక్షల నగదు స్వాధీనం



**చెన్నై,జులై 17:** తమిళనాడు ఉన్నత విద్యాశాఖ మంత్రి కె పొన్ముడి, ఆయన ఎంపి కుమారుడు గౌతమ్ సిగమణిల నివాసాలనుంచి దర్యాప్తు సంస్థల బృందం 60 లక్షల నగదును స్వాధీనంచేసుకుంది. ఈ మొత్తంలో 10 లక్షలు విదేశీ కరెన్సీ కూడా ఉందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు తెలిపారు. మనీలాండరింగ్ అభియోగాలపై తమిళనాడు మంత్రి, ఆయన కుమారుడి నివాసాల్లో సోదాలునిర్వహించిన ఈడీ నగదును స్వాధీనంచేసుకుంది. చెన్నై, విల్లుపురం ప్రాంతాల్లో ఈ దాడులు నిర్వహించింది. ఈసోదాలపై డిఎంకె తీవ్రంగా స్పందించింది. రాజకీయ కక్షతోనే ఈ దాడులునిర్వహిస్తున్నారన్నారు. 72 ఏళ్ల మంత్రి తిరక్కోయూర్ నియోజకవర్గంనుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన కుమారుడు 49 ఏళ్ల సిగమణి కాళ్లకురిచి స్థానంనుంచి ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రిగా ఉన్న కాలంలో అనేక అవకతవకలు జరిగాయని ఆయనపై అభియోగాలు వచ్చాయి. 2007 నుంచి 2011వరకూ ఆయన గనుల మంత్రిగాపనిచేసారు. క్వారిలైసెన్సుల జారీలో నిబంధనలు అతిక్రమించారని, దీనివల్ల ప్రభుత్వానికి 28 కోట్ల నష్టం వాటిల్లిందని ఈడీ ఆరోపించింది. రాష్ట్రపోలీసులు కేసునమోదుచేసారు. దీని ఆధారంగానే మంత్రి, ఆయన కుమారుడిపై దర్యాప్తు చేసారు. మద్రాస్ హైకోర్టు గత జూన్‌నెలలో ఈకేసులో విచారణపై స్టేవిధించేందుకు నిరాకరించింది. ఎంపి కుమారుడు సిగమణి స్టే ఇవ్వాలన్న అభ్యర్థనను తోసిపుచ్చింది. తన కుమారుడిపేరిట మైనింగ్, క్వారీ లైసెన్సులు సంపాదించేందుకు మంత్రి అడ్డదారులు తొక్కారని అభియోగాలున్నాయి. మంత్రి తన కుమారుడు, ఇతర కుటుంబసభ్యులపేరిట లైసెన్సులు పరిమితికి మించి రెడ్‌శాండ్‌ను తవ్వి తీసారని ఆరోపించారు. యుపిఎ మిత్రపక్షాలతో కలిపసి బెంగళూరు సమావేశంలో తమ డిఎంకె అధినేత పాల్గొంటున్నందుననే ఈ దాడులు జరిగాయని, భయం నెలకొల్పేందుకు ఈడీ ఏజెన్సీలను ప్రయోగిస్తున్నారని డిఎంకెనాయకులు ఆరోపిం చారు. ఇది కేవలం రాజకీయ ప్రతీకారమేనని, పార్టీ ప్రతినిధి ఎశరవణన్ అన్నారు. ఎఐఎడిఎంకె నాయకుల అవినీతిపై కేంద్ర సంస్థలు ఏం చేస్తున్నాయని, గుట్కా కుంభకోణం ఏంచేసారని ప్రశ్నిస్తున్నారు. ఈడీ స్టాలిన్ కేబినెట్‌లోని మరో మంత్రిపైనా దర్యాప్తు చేపట్టారు. సెంథిల్ బాలాజీపై నగదు కొట్టండి ఉద్యోగం తీసుకోండి కుంభకోణం పరంగా మనీ లాండరింగ్ అభియోగాలు నమోదు చేసారు. సెంథిల్‌బాలాజీని అరెస్టుచేయడంపై స్టాలిన్ స్పందిస్తూ కేంద్రంలోని బిజెపి కూటమి ప్రభుత్వం ప్రతిపక్షాలను భయాందోళనలకు గురిచేసేందుకే ఈచర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు.



## దేశవ్యాప్తంగా రూ.2,381 కోట్ల డ్రగ్స్ ధ్వంసం!

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించిన షా

**న్యూఢిల్లీ, జులై17:** దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్వాధీనం చేసుకున్న 1.40 లక్షల కిలోల మాదకద్రవ్యాలను అధికారులు సోమవారం ధ్వంసం చేశారు. వీటి విలువ దాదాపు రూ.2,381 కోట్లు. ఆ ప్రక్రియను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ధ్వంసం చేసిన వాటిలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో హైదారబాద్ యూనిట్ స్వాధీనం చేసుకున్న 6590 కిలోలు, ఇండోర్ విభాగం స్వాధీనం చేసుకున్న 822 కిలోలు, జమ్మూ యూనిట్ స్వాధీనం చేసుకున్న 356 కిలోల డ్రగ్స్ ఉన్నాయి. వీటితో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన మాదక ద్రవ్యాల నిరోధక సంస్థలు సైతం మత్తుపదార్థాలను నాశనం చేశాయి. దీంతో ఈ ఏడాదిలో కేంద్ర ప్రభుత్వం నాశనం చేసిన డ్రగ్స్ మొత్తం 10 కిలోలలకు చేరుకుంది. వీటి విలువ సుమారు రూ.12 వేల కోట్లు.

## బాబాయి స్థానంనుంచే పోటీ చేస్తానన్న చిరాగ్‌పాశ్వాన్ తన తండ్రి స్థానం తనకే ఇవ్వాలని కోరిన ఎల్జేపిచీఫ్

**న్యూఢిల్లీజులై 17:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయేతో కలిసి నడుస్తామని ప్రకటించిన ఎల్జేపీ నేత చిరాగ్‌పాశ్వాన్ సోమవారం న్యూఢిల్లీలో అమిత్‌షాతో భేటీ అయ్యారు. అంతేకాకుండా తమ పార్టీకి ఆరు లోక్‌సభ స్థానాలివ్వాలనికోరారు. ప్రస్తుతం తన చిన్నాన్న పశుపతి పరాస్ ఐదు స్థానాలతో ఉంటే ఒకస్థానం ఎక్కువగా ఆరుసీట్లు కావాలనికోరారు. 2019 ఎన్నికల్లో పాశ్వాన్‌జూనియర్‌పై తిరుగుబాటుప్రకటించి బాబాయి పశుపతి వేరుకుంపటి లేవదీసిన సంగతి తెలిసిందే. బిజెపి ముఖ్య వ్యూహకర్త, కేంద్ర మంత్రి అమిత్‌షాతో భేటీ అయిన చిరాగ్‌పాశ్వాన్ తనప్రతిపాదనలు ముందుంచినట్లు తెలుస్తోంది. బాబాయి, అబ్బాయిలమధ్య నలుగుతున్న వివాదాన్ని పరిష్కరించి ఎల్జేపీని ఒకే పార్టీగా మార్చాలన్నది ప్రస్తుతం అమిత్‌షా ఆలోచనల్లో ఒకటి అని చిరాగ్ వర్గీయులు చెపుతున్నారు. 18వ తేదీ ఎన్డీయే సమావేశానికి ముందు చిరాగ్ అమిత్‌షాతో కీలకభేటీ అయ్యారు. అలాగే హామ్ పార్టీ అధినేత జితన్ రామ్ మాంఝిని కూడా ఎన్డీయే ఆహ్వానించింది. వచ్చే ఎన్నికలకోసం అన్ని కులాల్లో సమతుల్యత తెచ్చేందుకుగాను బిజెపి చిన్న పార్టీలను కూడా కలుపుకుని వెళ్లాలని చూస్తోంది. ప్రస్తుతం ఎల్జేపీలోని రెండు వర్గాలను విలీనంచేసే ప్రక్రియ భుజానికెత్తుకుంది. ఆరుశాతం ఓటర్లు చిరాగ్‌పాశ్వాన్‌కు మద్దతిస్తున్నారే కాని ఆయన బాబాయికి కాదని తేలింది. ముస్లిం యాదవ్ ఓట్లు, లవ్‌కుష్ అంటే కుర్మి, కోయిరీ కులాల ఓట్లు కూడా రాబట్టుకునేందుకు ఇపుడు బిజెపి గట్టిప్రయత్నాలనే చేస్తోంది. చిరాగ్‌పాశ్వాన్ చేస్తున్న డిమాండ్లను అంగీకరించినా బిజెపికి బీహార్‌లో అంత సులువేమీ కాదు. ఇపుడు బాబాయి పశుపతి పరాస్‌కు కేంద్ర మంత్రి నిత్యాయనంద్‌రాయ్ ఇప్పటికే రిక్త హస్తంచూపించారు. పరాగ్‌ప్రస్తుతం ఆహార పౌరసరఫరాల మంత్రిగా ఉన్నారు.ఆయన పోటీచేసిన స్థానాన్నే చిరాగ్‌పాశ్వాన్ డిమాండ్‌చేస్తున్నారు. హాజీపూర్‌స్థానంపైనే బాబాయి అబ్బాయిలు గురిపెట్టుకున్నారు. రామ్‌విలాస్ గత వైభవాన్ని తామే పొందాలన్నప ట్టుదలతో ఇద్దరూ ఉన్నారు. 2019లో పరాస్ ఈస్థానంనుంచి గెలిస్తే చిరాగ్ పాశ్వాన్ జాముయి స్థానంనుంచి గెలిచారు. ఇపుడు పరాస్ తన హాజీపూర్‌స్థానం వదులుకోనని మొండికేసారు. ఈప్రక్రియలో బిజెపి ముందు రెండుగ్రూపులు విలీనం కావాలని ఇద్దరికీ సర్దిచెపుతోంది. పరాస్ అందుకు ససేమిరా ఒప్పుకోవడంలేదు. నీ తండ్రి బతికున్న కాలంలోనే నీవు జాముయినుంచి ఎందుకు పోటీచేసావు హాజీపూర్‌నుంచి ఎందుకు పోటీచేయడంలేదని ప్రశ్నించారు. ఎల్జేపీ బీహార్‌చీఫ్ చిరాగ్‌పాశ్వాన్ వర్గం హాజీపూర్ సమస్య పరిష్కరించారని, అమిత్‌షాతో జరిగిన చర్చలు సానుకూలంగా ముగిసాయని చెపుతున్నారు. ఈసారి ఎన్నికల్లో చిరాగ్ హాజీపూర్‌సీటునుంచే పోటీచేస్తారని, పరాస్ వ్యాఖ్యలను తాము ఖాతరుచేసేదిలేదని చెపుతున్నారు. బీహార్‌లో 40 లోక్‌సభ సాథనాలున్నాయి.ఎన్‌డిఎ 39 స్థానాలు గెలుచుకోగా 17 స్థానాలు బిజెపి, 16స్థానాలు నితీష్‌కుమార్‌జెడియుకు లభించాయి. ఆరుస్థానాలు ఎల్జేఈకి వచ్చాయి. కాంగ్రెస్ ఒకస్థానం, లాలూప్రసాద్ ఆర్జేడీ ఒక్కస్థానం కూడా గెలుచుకోలేకపోయాయి.



## ఐదేళ్లలో 13.5 కోట్లమందికి పేదరికం నుంచి విముక్తి

### నీతి ఆయోగ్ విశ్లేషణ



**న్యూఢిల్లీ,జులై 17:** దేశవ్యాప్తంగా గడచిన ఐదేళ్లలో 13.5 కోట్లమంది పేదరికాన్ని అధిగమించి జనజీవనస్రవంతిలోకి వచ్చారని నీతి ఆయోగ్‌ప్రకటించింది. ఐదేళ్లలో దేశంలోని ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్ రాష్ట్రాల్లో పేదరికం గణనీయంగా తగ్గిందని వివరించింది. జాతీయ భిన్నధృక్కోణాల పేదరిక సూచీ ఒక ప్రగతి నివేదిక 2023 పేరిట నీతి ఆయోగ్ నివేదిక విడుదలచేసింది. వైస్‌ఛైర్మన్ సుమన్ బేరి విడుదలచేసారు. 2015-16లో 24.85శాతం ఉన్న పేదరికం 2019–21 సంవత్సరాంతానికి 14.96శాతానికి తగ్గిందని, దీన్నిబట్టిచూస్తే 9.89శాతం తగ్గినట్లు స్పష్టం అయిందన్నారు. జాతీయ ఎంపిఐ గణాంకాలు, అదేసమయంలో ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలగణాంకాలను బేరీజువేసిన నీతి ఆయోగ్ మొత్తం 12 సుస్థిర లక్ష్యసాధన సూచీల ఆధారంగా మదింపుచేసినట్లు వివరించింది. గ్రామీణ ప్రాంతాల్లోనే పేదరికం గణనీయంగా తగ్గుతున్నదని 32.59 శాతంనుంచి 19.289శాతానికి దిగివచ్చినట్లు నీతి ఆయోగ్ వెల్లడించింది. అలాగే పట్టణ ప్రాంతాల్లోకూడా 8.65శాతంనుంచి 5.27శాతానికి పేదరికం తగ్గుముఖం పట్టినట్లు వివరించింది. మొత్తం 36 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలు, 707 పాలనా జిల్లాల్లో నిర్వహించిన సర్వే ప్రకారంచూస్తే భిన్నధృక్కోణాల్లో అంటే పలు విభాగాల్లో పేదరికం మరింతగా తగ్గిందని చెప్పారు. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్‌లలో ఈ తగ్గుదల కనిపిస్తోందని వివరించింది. ఐదేళ్లలో ఎంపిఐ విలువలు సగానికి తగ్గాయి. 0.117నుంచి 0.066శాతంగా ఉందని, పేదరికంలో ఉన్న జనసాంద్రత కూడా 47 నుంచి 44శాతానికి తగ్గినట్లు వివరించింది. ప్రభుత్వం పారిశుధ్యం, పౌష్టికాహారం, వంటగ్యాస్, ఆర్థిక చేకూర్పు, సురక్షిత తాగునీరు, విద్యుత్ వంటివాటిపై ఎక్కువ ఫోకస్ పెట్టడంవల్లనే పేదరికం కూడా తగ్గిందని వివరించింది. మొత్తం ఎపిఐకి కొలమానంగా ఉన్న 12 పారామీటర్లలోను ఆశించినంతగా మెరుగుదలనమోదుచేసినట్లు తేలింది. ఇక పాఠశాల విద్య, పారిశుధ్యం, వంటగ్యాస్ విభాగాలు పేదరికాన్ని తగ్గిచడంలో కీలకపాత్రపోషించినట్లు నీతి ఆయోగ్ విశ్లేషించింది.


## మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు 4% డిఎ పెంపు

**భోపాల్, జులై 17:** అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం అవుతున్న మధ్యప్రదేశ్‌లోప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు శాతం డిఎను పెంచుతున్నట్లు సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌ప్రకటించారు. సెహోర్‌జిల్లాలోని గిల్లార్‌ఖ్‌గ్రామంలో జరిగిన సామూహిక వివాహాల కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ ప్రభుత్వ ఉద్యోగులకు డిఎను పెంచుతున్నట్లుప్రకటించారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల మధ్య నాలుగుశాతం డిఎ వ్యత్యాసం ఉంది. ఇపుడు సిఎం ప్రకటనతో ఈ తేడా కూడా భర్తీ చేసినట్లు సిఎం తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని 230 స్థానాలకు ఈ ఏడాదిచివరిలో ఎన్నికలు జరుగుతాయి. నవంబరు ప్రాంతంలో ఎన్నికలు ఉంటాయని అంచనా. 2018 ఎన్నికల్లోచూస్తే హంగ్ అసెంబ్లీ ఏర్పడింది. కాంగ్రెస్ ఏకైక పెద్దపార్టీగా 114 స్థానాలతో వస్తే 109 స్థానాలు బిజెపికి వచ్చాయి. ప్రాథమికంగా కాంగ్రెస ప్రభుత్వం ఏర్పాటు చేసినా సీనియర్ రాజకీయ వేత్త కమల్‌నాథ్‌సిఎంగా బాధ్యతలుచేపట్టారు. గ్వాలియర్‌రాజు జ్యోతిరాదిత్య సింధియా తిరుగుబాటుతో ఎమ్మెల్యేలు తిరుగుబాటుచేసి బిజెపికి మద్దతు ప్రకటించడంతో శివరాజ్‌సింగ్ చౌహాన్ మళ్లీముఖ్యమంత్రిగా పాలన పగ్గాలు చేపట్టారు. ఇపుడు ఉద్యోగులకు వరాలు ప్రకటించిన సీఎం చౌహాన్ ప్రజలకు కూడా హామీలు కుమ్మరిస్తున్నారు. గత మార్చి 24వ తేదీ కేంద్ర ప్రభ్తువం ఉద్యోగులు, పింఛన్‌దార్లకు 38 శాతంనుంచి 42శాతానికి డిఎను పెంచింది. ఆ తర్వాత యుపి ప్రభుత్వం కూడా తమ రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు నాలుగు శాతం పెంచింది. గతనెలలోనే పంజాబ్‌ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ కరువుభత్యం బకాయిలపై వడ్డీని కూడా పెంచారు. ప్రసుప్తత డిఏరేట్, మూలవేతనం ఆధారంగా డిఎను లెక్కిస్తారు. మూలవేతనం 29 వేల రూపాయలుగా ఉంటే డిఎ 42శాతం అయితే 29,200రూపాయలను 42 శాతంతో భాగిస్తే వస్తుంది.

## మణిపూర్‌లో కాల్పులు ఇద్దరు మృతి

**ఇంఫాల్, జులై 17:** మణిపూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మిలిటెంట్లు ఒక మహిళను కాల్చి చంపారు. ఆమె ముఖంపైకాల్పులు జరిపారు. 24 గంటల్లో వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న లూసి మారిమ్(55) అనే మహిళపై మిలిటెంట్లు కాల్పులు జరిపారు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కాల్పుల అనంతరం నిందితులు ఘటనా స్థలం నుంచి పారిపోయారు. ఈ ఘటన తూర్పు ఇంఫాల్‌లోని కెయిబి హేకాక్ మాపాల్ గ్రామంలో చోటు చేసుకుంది. ఇదిజరిగిన కొన్ని గంటల్లోనే కాంగ్‌పోక్పి జిల్లాలోని తంగ్‌బుహ్ గ్రామంలో జాంగ్‌ఖోలున్ హాకిప్ (34) అనే మరో వ్యక్తి కాల్పులకు బలి అయ్యాడు. మహిళ మృతితో సంబంధమున్న తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి బాంబులు, ఒక వాహనం స్వాధీనం చేసుకున్నారు. ఆదివాసీ గిరిజన నాయకుల ఫోరం ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేసింది. "ఈ ఘటనలు చూస్తుంటే శాంతిభద్రతలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నియంత్రణ కోల్పోయినట్లు తెలుస్తోంది" అని ప్రకటనలో తెలిపింది. ఈ ఘటనలకు వ్యతిరేకంగా గిరిజన కమిటీ జాతీయ రహదారిపై 72 గంటల పాటు నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలిసింది.

## ఇరాన్‌లో మళ్లీ హిజాబ్ గస్తీలు - రంగంలోకి నైతిక పోలీస్ విభాగం!



**తెహ్రాన్, జులై17:** హిజాబ్ ధరించలేదని ఓ యువతిని దారుణంగా కొట్టడంతో గతేడాది మహిళల ఆందోళనలతో ఇరాన్ దద్దరిల్లిపోయింది. అప్పట్లో నైతిక పోలీస్ విభాగాన్ని రద్దు చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసనలు తగ్గుముఖం పట్టాయి. కానీ ఇరాన్ అధికారులు మరోసారి బహిరంగ ప్రదేశాల్లో మహిళల డ్రెస్‌కోడ్ అమలుపై గస్తీలు నిర్వహించడం మొదలుపెట్టారు. మహిళల వస్త్రాలంకరణ, శిరోజాలను కప్పి ఉంచుకొన్నారా లేదా అనే అంశాలను వారు పరిశీలిస్తున్నారని ఇరాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది. గత కొంతకాలంగా ఇరాన్‌లో అతివాద వర్గం నాయకులు హిజాబ్ గస్తీలను నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. దీంతో వీటిని పునరుద్ధరించినట్లు తెలుస్తోంది. ఇరాన్ అనుసరిస్తున్న షరియా చట్టం ప్రకారం మహిళలు ఖచ్చితంగా తమ శిరోజాలను హిజాబ్‌తో కప్పి ఉంచాలి. పొడవాటి వదులైన వస్త్రాలను ధరించాలి. ఈ అంశాలు అమలయ్యేలా దేశంలోని నైతిక పోలీస్ విభాగం పర్యవేక్షిస్తుంది. 2005లో ఈ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఇది ఇరాన్‌లో ఒక ప్రత్యేక పోలీస్‌విభాగం. స్థానికంగా గస్త్ ఎ ఇర్షాద్‌గా పిలుస్తారు. పౌరులు ఇస్లామిక్ నైతిక విలువలను గౌరవించేలా చూడటం, సక్రమంగా దుస్తులు ధరించనివారిపై చర్యలు తీసుకోవడం వంటివి సిబ్బంది విధుల్లో భాగం. తాజా పరిస్థితిపై ఇరాన్ పోలీస్ ప్రతినిధి సయీద్ మాంటజెరోల్ మహిది మాట్లాడుతూ గస్తీ సమయంలో నిబంధనలు పాటించని మహిళలను తొలుత హెచ్చరిస్తాం. అప్పటికీ మా ఆదేశాలు పాటించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకొంటాం అని వెల్లడించారు. గతేడాది సెప్టెంబరులో అమీనీ అనే యువతి హిజాబ్‌ను సరిగా ధరించలేదన్న అభియోగంతో అక్కడి నైతిక విభాగం పోలీసులు టెహ్రాన్‌లో అరెస్టు చేశారు. ఈ క్రమంలోనే వారి కస్టడీలో తీవ్రంగా గాయపడి ఆమె మరణించింది.

# పవన్ కళ్యాణ్! దమ్ము, ధైర్యం ఉంటే 175సీట్లలో పోటీ చెయ్

## పథకాలు కావాలంటే సిఎం జగన్‌కు ఓట్లేయాలి!

## డిప్యూటీ సిఎం నారాయణస్వామి



**కుప్పం, జూలై 17 ప్రభాతవార్త** జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు దమ్ము,ధైర్యం ఉంటే 175 అసెంబ్లీ సీట్లలో ఆ పార్టీ పోటీ చేయాలని డిప్యూటీ సిఎం నారాయణస్వామి సవాల్ విసిరారు. సోమవారం కుప్పంలో రాష్ట్ర అటవీ,గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి రెడ్డెప్పలతో కలసి మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ అధ్వర్యంలో చేపట్టిన వార్డుబాట కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. పవన్ కళ్యాణ్ కాపులను ఓట్లకోసం రెచ్చగొడుతున్నారని అసలు కాపులకు తెదేపా అధినేత ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. చంద్రబాబు కాపులకు మంత్రిపదవులు ఇచ్చారా, డిప్యూటీసిఎం పదవులు ఇచ్చారా అని ప్రశ్నించారు. సిఎం జగన్ కాపులకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని, ఇళ్లు కట్టిస్తున్నారని, కాపుల పిల్లలకు అమ్మఒడి పథకం ఇస్తున్నారన్నారు. ప్యాకేజీల కోసం పవన్ కళ్యాణ్ పాకులాడడం మానుకోవాలన్నారు. 20-30సీట్లలో పోటీ చేసి లోకాన్ని ఏమార్చవద్దని పవన్ కళ్యాణ్‌కు చురకలు అంటించారు. పవన్ కళ్యాణ్ తీరుతో అన్నయ్య చిరంజీవి సైతం బాధపడుతున్నారని పేర్కొన్నారు. కుప్పంలో మంత్రి పెద్దిరెడ్డిని చూసి చంద్రబాబు నాయుడు ఫ్యాంట్‌లో పాస్ పోసు_న్నారని విమర్శలు చేశారు. ప్రజలు కూడా పథకాలు కావాలంటే జగన్‌కు ఓట్లేయాలని ఎడారి కావాలంటే మీ ఇష్టం అని వ్యాఖ్యానించారు. మహిళా లోకాన్ని ఆదరించేవాడు సిఎం జగనన్న అని పేర్కొన్నారు. సిఎం జగనన్న చేస్తున్న మేలు గుర్తించి కుప్పంలో ఎమ్మెల్యేగా భరత్‌ను గెలిపించాలని కోరారు. ప్రజలు కూడా రామరాజ్యంకు ఓట్లేస్తారా.. ఎడారికి ఓట్లేస్తారా అనేది ఆలోచించుకోవాలన్నారు. కుప్పంలో ఈసారి చంద్రబాబును భూస్థాపితం చేస్తామని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి మరలా కాబోయే సిఎం జగన్ అని ఆయన ముందు అన్ని పార్టీలు ఏం చేయలేవని జగన్ ఎదుట పారిపోవాల్సిందేనని పేర్కొన్నారు.

14ఏళ్లపాటు సిఎంగా ఉన్న చంద్రబాబు కుప్పంలో తన వల్ల మార్పు వచ్చింది అని చెబుతారా అని ప్రశ్నించారు.

అంతకుముందు స్థానిక ఎంఎఫ్‌సి ఒకేషనల్ కాలేజ్‌లో 24లక్షలతో రక్షిత మంచినీటి ట్యాంకును ప్రారంభించారు. మోడల్ కాలనీ ప్రాంత అభివృద్ధికి 3.50కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. సమావేశంలో టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు,పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రమణ్యం, రెస్కోఛైర్మన్ సెంధిల్‌కుమార్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు మునస్వామి, హఫీజ్, సీనియర్ నేతలు ఎంఆర్‌సి రెడ్డి, నరేష్‌కుమార్‌రెడ్డి, రెడ్డెప్ప, ఎపిఐడిసి డైరెక్టర్ నందకుమార్, ఎపిసిఎస్‌సి డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, రాష్ట్ర వన్నియకులక్షత్రియ కార్పోరేషన్ ఛైర్మన్ వనిత శ్రీను,కౌన్సిలర్లు, వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆలయంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న అణివార ఆస్థానం పర్వదినం సందర్భంగా తమిళనాడులోని పుణ్యక్షేత్రం శ్రీరంగం శ్రీరంగనాథస్వామి నుండి ఏడుకొండలస్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఎంతో సాంప్రదాయంగా, ఆనవాయితీగా వచ్చే ఈ పట్టువస్త్రాలు సారె సమర్పణను శ్రీరంగం ఆలయ అధికారులు భక్తితో తిరుమలకు తీసుకువచ్చి

# శ్రీరంగం నుండి శ్రీవారికి పట్టువస్త్రాలు

ఆలయ అధికారులకు అందజేస్తారు. తమిళనాడు దేవాదాయ శాఖ కార్యదర్శి మణివాసగం, కమిషనర్ మురళీధరన్, శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ శివరాం కుమార్, అర్చకులు శ్రీనివాస రాఘవ భట్టర్‌తో కలసి పవిత్రంగా తీసుకువచ్చిన పట్టువస్త్రాలను టిటిడి అధికారులు ద్వారా స్వామివారికి సమర్పించారు. సోమవారం ఉదయం పెద్ద జీయర్‌స్వామి మఠంలో ఈ సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి తమిళనాడు దేవాదాయశాఖ మంత్రి శేఖర్ బాబు ,చిన్నజీయర్‌స్వామి,టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి కలిసి పట్టువస్త్రాలనుమంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా నాలుగు మాడవీధుల ప్రదక్షిణగాఆలయంలోకి తీసుకెళ్లారు. అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించారు.

# చంద్రబాబుకి ఇదే ఆఖిరి పోరాటం

## - ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకి ఇదే ఆఖరిపోరాటం అని అర్థమైనట్లుందని కాబట్టే ఆయన ఖరీదైన



దుష్ప్రచారం మొదలు పెట్టించారని రాజ్యసభ సభ్యులు వైయాస్సార్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఉదయమో చోద్యం, సాయంత్రమో వింత అనే బాబు నైజం ప్రజలిన ఎమోషన్ కామెడీ, సెంటి మెంట్లు, విషాద ంలో ముంచెత్తొందని అన్నారు. సోషల్ మీడియా వేదికగా ఆయన పలు అంశాలపై సోమవారం నాడు స్పందించారు. ఏకపత్నీవ్రతుడైన రాముని ఇల్లాలు సీతమ్మ ప్రస్తావన చంద్రబాబు తేవడం బాధాకరమన్న ఆయన పోలికకు ఒక హద్దుండాలని మండిపడ్డారు. టీడీపీ నాయకులు అనేక మానసిక జాడ్యాలతోపాటు సిద్ధాంతపరంగా కూడా దిక్కుతోచని స్థితిలో ఉన్నారని విజయసాయిరెడ్డి చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఓటమి తథ్యం అని ముందే అంగీకరించినట్టు జరుగుతున్న పరిణామాలను బట్టి అర్థమవుతోందన్నారు.

ప్రజలకు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటూ వారి మన్నలను పొందుతున్న వలంటీర వ్యవస్థ పై చంద్రబాబు ఆయన బృందం చేస్తున్న మతిలేని అసంబద్ధ చిల్లర రాజకీయాలు ఆపార్టీ పతనాన్ని మరింత వేగంగా తెచ్చిపెడుతున్నాయని చెప్పారు. టీడీపీ చేస్తున్న ప్రకటనలన్నీ ప్రజలకు అర్థం అవుతున్నాయన్నారు. ఇప్పుడు చంద్రబాబు మాయాఫోస్టోలో ప్రకటిస్తున్న సంక్షేమాలు ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వ పథకాల వల్ల రాష్ట్రం శ్రీలంక, పాకిస్తాన్ అవుతోందని గొల్లుమన్న వారు రేపు సంక్షేమానికి ఫండ్స్ ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. ప్రతిపక్షాలకు రాష్ట్ర అభివృద్ధి ప్రధానం కాదు ఏపీలోని ప్రతిపక్షాలకు ఏపీకి సంబంధించిన ఎజెండా లేదు, వారికి కేవలం జెండాలు మాత్రమే ఉన్నాయి. ఏపీ అభివృద్ధిపై దృష్టిలేదు ప్రణాళికాబద్ధమైన విధాన ఆలోచనలు లేవని అన్నారు. వారి ఏకైక ఎజెండా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై ప్రతికూల ప్రచారం మాత్రమేనని అన్నారు. ఎన్నికలొస్తే సీఎం స్థానంతో మ్యూజికల్ ఛైర్స్ ప్లే చేస్తారని అన్నారు. టీడీపీ నాయకుల నోటి నుంచి ఒకే రకమైన విద్వేష జ్వాలలు ఎగిసిపడుతున్నాయని దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. క్రెడిబులిటి లేనివారు ఎన్ని మాట్లాడినా కంఠశోష తప్ప నమ్మేవారుండరని ఆయన అన్నారు. వారంలో మూడు రోజులు ఆవేశంగా మాట్లాడి కనిపించకుండా పోవడం ప్రతివారం జరిగే తంతేనని ఈ పొలిటికల్ విజిటర్స్ సాధించేది ఏమీ ఉండదని ప్రజలకు తెలుసని అన్నారు. బీచ్ పర్యాటకంతో కోస్తా తీరానికి కొత్త కళ చేకూరనుందని పన్నెండు జిల్లాల్లో కొస్తా తీరం వెంట 363 బీచ్‌లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిదని తెలిపారు. ఫిషరీష్ యూనివర్శిటీ పర్యాటక శాఖ మత్స్యశాకలతో 11బృందాలు కోస్తా తీరం వెంబడి ఎక్కడెక్కడ బీచ్ లను అభివృద్ధి చెయ్యవచ్చో గుర్తించారని ఆయన అన్నారు. వినతులు స్వీకరించిన విజయసాయిరెడ్డి: తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నాడు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, ప్రజలను కలుసుకుని వారి నుంచి వినతలు స్వీకరించారు.



# 'చెక్ యువర్ ఓట్ గెట్ యువర్ ఓట్'

## - ప్రజలకు చంద్రబాబు ట్వీట్

**అమరావతి, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 21వతేదీన నుంచి ఎన్నికల కమిషన్ తలపెట్టిన ఓటర్ల జాబితా పరిశీలనకార్యక్రమలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం ఆయన ట్వీట్ చేశారు.. ఓటు మన బాధ్యత..ఓటుతో భద్రత.. ఓటుతోనే భవిష్యత్తుకు భరోసా అని పేర్కొనారు. ఈనెల 21వ తేదీ నుంచి నెల రోజులపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబిత సమగ్ర విచారణ కార్యక్రమం జరగనుందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వచ్చి ఓటర్ల వెరిఫికేసన్ చేపడతారని తెలిపారు. ఈసందర్భంగా మీ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోండని, ఓటు లేకపోతే తక్షణమే ఓటరుగా మీ పేరు నమోదు చేసుకోండి' అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తారా?

## -జగన్‌రెడ్డి అండతోనే రెచ్చిపోతున్న కిరాయి మూకలు- టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



**అమరావతి, జూలై 16, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి పాలనలోప్రజాస్వామ్య హక్కులు, భావ ప్రకటనాస్వేచ్ఛ, వినియోగించుకునే అవకాశం లేకపోయిందని ఎపి తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న తెదేపా మహిళా నేతలపై సామాజిక మాధ్యమాల్లో నీచంగా పోస్టులు పెడతున్నారని,నాలుగేళ్లుగా రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేకపోవటంపై ప్రశ్నించిన టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితపై సోషల్‌మీడియాలో అసభ్య ప్రచారం చేయటం జగన్‌రెడ్డి దిగజారుడు రాజకీయానికి పరాకాష్టగాపేర్కొన్నారు. వైకాపా ఆవిర్భావం తర్వాత రాజకీయాల్లో నైతిన విలువలు పతనమయ్యాయని అన్నారు. మహిళలను కించపర్చేలా పోస్టులు పెట్టమని మీ రాజారెడ్డి రాజ్యాంగంలో రాసుందా? ఒక వ్యక్తి గురించి తప్పుగా ప్రచారం చేస్తే,వాళ్ల ఎంత బాధపడతాయో జగన్‌రెడ్డికి ఏం తెలుసు?అని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీల్లోని మహిళలను మార్ఫింగ్ చిత్రాలతో అత్యంత అసభ్యకరంగా చిత్రీకరిస్తూ పోస్టులు పెడుతున్నా వారి జోలికి పోలీసులు వెళ్లకపోవటం దేనికి సంకేతం? అని ప్రశ్నించారు.. సిఎం జగన్ భార్యపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారంటూ ఆగమేఘాలపై అరెస్టులు చేస్తున్న పోలీసులు , ఇతర మహిళలను అత్యంత నీచంగా చూపిస్తూ పోస్టులు పెడుతున్నవారిపై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ ఏం సమాధానం చెప్తారు? అంటూ నిలదీశారు.. మహిళలకు ప్రభుత్వమే రక్షణ కల్పించకపోతే ఇంకెరి దగ్గరకు వెళ్లాలి? అంటూ ప్రశ్నించారు. ఇకనైనా ఇలాంటి దిగజారుడు చర్యలు మానుకోవాలని, లేకుంటే మహిళా లోకం మీకు తగిన బుద్ధి చెప్పటం ఖాయం అని అన్నారు.

# నేడు గోవిందుని ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల

**తిరుమల,జూలై 17 ప్రభాతవార్తప్రతినిధి:** అక్టోబర్ నెలకు సంబంధించిన సుప్రభాతం,తోమాల, అర్చన,అష్టదళపాదపద్మారాధన ఆర్జిత సేవల ఆన్‌లైన్ లక్కీడిప్ నేటి ఉదయం 10గంటల నుంచి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్ లో టికెట్లు పొందిన భక్తులు సొమ్ము చెల్లించి వాటిని ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ,సహ్రసదీపాలంకార సేవాటికెట్లును జూలై 21వ తేదీ ఉదయం విడుదల చేస్తారు.

# పూల పల్లకిలో శ్రీనివాసుడు

**తిరుమల,జులై 17 ప్రభాతవార్తప్రతినిధి:** సాయంసంధ్యవేళ వరుణదేవుడు పలకరించగా సువాసనలు వెదజల్లే పుష్పపల్లకిలో దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి వేంచేసి ఆలయ మాఢవీధుల్లో విహరించారు. సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం పురస్కరించుకుని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన పుష్పపల్లకీపై భక్తులను కటాక్షించారు. తిరుమలగిరుల్లో పుష్పాలు అన్నీ శ్రీవారిపసేవకే. అందుకే ఇక్కడ ఆలయంలోనికి వెళ్ళేసమయంలో మహిళా భక్తులు ఎవరూ పుష్పాలు ధరించరు. సోమవారం సాయంత్రం వరుణదేవుడు



చిరుజల్లులతో పలకరించగా మలయప్ప స్వామివారు ఉభయ దేవేరులతో కలిసి సువాసనలు వెదజల్లే పుష్పపల్లకిని వాహనంగా చేసుకుని భక్తులకు ముగ్ధమనోహరుల్నిచేశాడు. వాహనమండపం నుంచి సాయంత్రం 6గంటలకు బయలుదేరిన పుష్పపల్లకి ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. దాతలు ఇచ్చిన సహకారంతో ఆరు రకాల సాంప్రదాయ పుష్పాలు, ఆరురకాల కట్‌ఫ్లవర్స్ కలిపి పుష్పపల్లకిని అందంగా తయారుచేశారు. భక్తుల గోవిందనామస్మరణల మధ్య పుష్పపల్లకి కదిలింది. ఈ వాహనసేవలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, టిటిడి బోర్డుసభ్యులు మూరంశెట్టి రాములు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఎస్ ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి , ఉద్యానవన డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



# జగ్గయ్యపేటలో సినీ నటుడు ఆర్ నారాయణమూర్తి సందడి

**జగ్గయ్యపేట, జూలై 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి సోమవారం హఠాత్తుగా విచ్చేసిన ప్రముఖ సినీ కథానాయకుడు ఆర్ నారాయణమూర్తి పలు కళాశాలల్లో విద్యార్థులను కలుసుకుని సందడిచేశారు. సెప్టెంబర్ 2వ తేదీన విడుదల కానున్న యూనివర్శిటీ చిత్రాన్ని ప్రతి విద్యార్థి చూడాలని ఆయన కోరారు. నేటి విద్యా వ్యవస్థలో జరుగుతున్న దోపిడీ విధానాలు, పేపర్ లీకేజ్‌ల వంటి ప్రధాన అంశాలపై చిత్రాన్ని నిర్మించినట్లు ఆయన తెలిపారు. సొంత వాహనం, మంది మార్బలం లేకుండా ఆర్టీసి బస్సులో ప్రయాణం చేస్తూ జగ్గయ్యపేటకు వచ్చి కళాశాలను చుట్టి వారితో మమేకమవ్వటం విద్యార్థులను, కళాశాలల అధ్యాపకులను సంభ్రమాశ్చర్యాలకు లోనుచేసింది. ఆయా కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు నారాయణమూర్తి రాకకు సంతోషం వ్యక్తంచేస్తూ సెల్ఫీలు దిగారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే ఆర్‌పిఎఫ్ ఐజిగా బాధ్యతలు చేపట్టిన అరోమసింగ్ ఠాకూర్



**గుంతకల్లు రైల్వే, జులై 17 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల పరిధిలోని, దక్షిణ మధ్య రైల్వే సెక్యూరిటీ విభాగం ఇన్స్‌పెక్టర్ జనరల్, ప్రిన్సిపాల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్‌గా అరమా సింగ్ ఠాకూర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. భారతీయ రైల్వే రక్షక దళం క్యాడర్‌కు 1933లో రైల్వే సర్వీస్‌కు ఎంపికైన ఆమె తూర్పు రైల్వే జోన్ హౌరా-1 డివిజన్‌లో సహాయ సెక్యూరిటీ కమిషనర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించారు. నాటి నార్దన్ రైల్వే జోన్‌లోని జైపూర్ డిఎస్‌సిగా పనిచేస్తూ, డెప్యుటేషన్‌పై బరోడా లోని రైల్వే స్టాఫ్ కళాశాలలో న్యాయ విభాగం ప్రొఫెసర్‌గా పనిచేశారు. రైల్వేలో నేరాలు నియంత్రణకు స్థానిక లోకల్, జిఆర్‌పి, పోలీసులతో, ఆర్‌పిఎఫ్ దళం సమన్వయంతో కలిసి పని చేయడం ద్వారా నేరాలను నియంత్రించవచ్చు అని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జాబల్పూర్, ఝాన్సీ, హౌరా డివిజన్‌లలో డిప్యూటీ డిఎస్‌సి, సీనియర్ డిఎస్‌సిగా పని చేస్తున్న సమయంలో ప్రతిభాపురస్కారాలను అందుకున్నారు. విధుల నిర్వహణలో తన ప్రతిభ సామర్థ్యాలను గుర్తింపుగా 2005, 2015లలో ఇండియన్ పోలీసు మెడల్‌లతోపాటు ఈ ఏడాది జనరల్ మేనేజర్ పతకం, పురస్కారాలను అందుకున్నారు. డిఐజిగా పదోన్నతి పొంది సదరన్ రైల్వే జోన్‌తోపాటు ఐసిఎఫ్ రైలు బోగీల ఉత్పత్తి కర్మాగారం రైల్వే ఆస్తుల రక్షణకై అదనపు విధులు, బాధ్యతలను నిర్వహించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇన్స్‌పెక్టర్ జనరల్ / ప్రిన్సిపాల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ పదోన్నతి పొంది వాయువ్య రైల్వే జోన్ జైపూర్‌లో 18వ అంతర్జాతీయ రైల్వే యూనియన్ ప్రపంచ రక్షణ సమావేశాన్ని, విజయవంతంగా నిర్వహించి ప్రశంసలు అందుకున్నారు.

## ఉద్యోగుల సంఘం నాయకుడు కెఆర్ సూర్యనారాయణ

# ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకుడు కెఆర్ సూర్యనారాయణ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది.ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారని ఆరోపిస్తూ పటమట పోలీసులు సూర్యనారాయణపై కేసు నమోదు చేసారు.దీనిపై ఆయన హైకోర్టును ఆశ్రయించారు. విచారణఫ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం విజయవాడ ఏసీబీ కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకునేందుకు అనుమతి నిచ్చింది. బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిని నిర్ణయం చెప్పాలని ఏసీబీ కోర్టును ఆదేశించింది. తాజా ఏసీబీ కోర్టు సూర్యనారాయణ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేయదంతో పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. సూర్యనారాయణ మరో పర్యాయం ఈ విషయంలో ఏపీ హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది.వాణిజ్య పన్నుల శాఖలో ఆర్థిక పరమైన అంశాల్లో సహ ఉద్యోగులతో పాటు నిందితునిగా సూర్యనారాయణగా ఉన్నారు.

# సైకో ప్రభుత్వాన్ని సాగనంపుదాం:నారా లోకేష్

## ప్రకాశంలో అడుగుపెట్టిన లోకేష్ యువగళం ఘనస్వాగతం పలికిన టిడిపి శ్రేణులు



**ప్రభాతవార్త ప్రతినిధి, ఒంగోలు** రాష్ట్రంలో విధ్వంసాలు తప్ప అభివృద్ధి శూన్యమని, ఈ సైకో ప్రభుత్వాన్ని సాగనంపుదామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం పొన్నలూరు మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా పొన్నలూరు మండలంలోకి ప్రవేశించిన యువగళం పాదయాత్రకు కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యల నేతృత్వంలో భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని స్వాగతం పలికారు. అడుగడుగునా పాదయాత్రకు యువత, మహిళలు, వృద్ధులు, అభిమానులు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. లోకేష్‌తో సెల్ఫీలు దిగుతూ.. పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని మాలపాడులో ఏర్పాటు చేసిన రచ్చబండలో ప్రసంగించారు. వైసీపీ అరాచకాలకు బుద్ధిచెప్పాలంటే 2024లో టీడీపీని గెలుపించుకోవాలని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాడి రైతులకు పెట్టుబడి తగ్గిస్తామని, ప్రభుత్వం ద్వారా పశుగ్రాసం, దాన మందులు సబ్సిడీ ద్వారా అందిస్తామని అన్నారు. అమూల్ డెయిరి ప్రయోజనాల కోసం మూసివేసిన ఒంగోలు డెయిరిని తిరిగి తిరిపిస్తామని చెప్పారు. గత పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వలేదన్న కక్షతో కొండపి నియోజకవర్గం తిమ్మపాలెంలో బీసీ సోదరుడు మోరబోయిన మాల్యాద్రికి చెందిన కిరాణా షాపును జగన్ ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చేసిందని, 20 ఏళ్లుగా నడుపుకుంటున్న దుకాణాన్ని కూల్చివేయడంతో మాల్యాద్రి పొట్టచేతపట్టుకుని కనిగిరి ప్రాంతానికి వలస వెళ్లాడని చెప్పారు. ఎస్సీ,ఎస్టీ, బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ ఆ వర్గాలపైనే ఉక్కుపాదం మోపుతూ అరాచకం సృష్టిస్తున్నాడాని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వైకాపా వికృత చేష్టలకు అడ్డుఅదుపు లేకుండా పోతుందని దుయ్యబట్టారు.

# రాజ్యాంగ హక్కులను కాలరాయడం పోలీసులకు తగదు

## - శ్రీకాళహస్తి సిఐపై తక్షణం చర్యలు తీసుకోండి

## - జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డికి జనసేనాని పవన్‌కళ్యాణ్ వినతి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 17 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని,అయితే ఆ రాజ్యాంగ హక్కులను కాలరాసే విధంగా పోలీసులు వ్యవహరించడం తగదని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు.తాజాగా శ్రీకాళహస్తిలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోట వినుత,ఆమె భర్త చంద్రబాబులను హౌస్ అరెస్ట్ చేయడాన్ని నిరసస్తూ జనసేన జిల్లా కార్యదర్శి కొట్టే సాయి జనసైనికులతో కలిసి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే..అక్కడి సర్కిల్ ఇన్స్‌పెక్టర్(సిఐ) అంజూ యాదవ్ అతనిపై,జనసైనికులపై విచక్షణా రహితంగా దాడి చేసి కొట్టిన విషయం విధితమే.దీనిని ఖండిస్తూ ఆమెపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డిని కలిసి పవన్ వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలపై,అలాగే ప్రభుత్వ విధానాలపైన బహిరంగంగా తమ నిరసనను తెలియచేసే హక్కుందన్నారు.క్రమశిక్షణగా నిరసన తెలిపే ప్రజలకు పోలీసులు తగిన రక్షణ ఇవ్వాలి తప్ప,ఇష్టానుసారం దాడులు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేసే అధికారం లేదన్నారు.సిఐ అంజూ యాదవ్ అధికార పార్టీ తొత్తులా వ్యవహరించడం బాధా కరమన్నారు.అసలు రాష్ట్రంలో పోలీసులు పని చేస్తోంది ప్రజల కోసమా?లేక పాలకపక్షం కోసమా అనేది ఇలాంటి చర్యలు చూస్తోంటే అనుమానం వేస్తోం దని వాపోయారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమం చేస్తుంటే సిఐ అంజూ యాదవ్ చేసిన దాడి ఉపేక్షించరా నిదని,ఈ ఘటనపై ఉన్నతా ధికారులు తక్షణం ఆమెపై క్రమశిక్షణ చర్యలు తీసు కోవాలని కోరారు. ప్రజాస్వ మ్యంలో పోలీసులు రాజ్యాం గానికి విధేయులుగా పని చేయాలి తప్ప, పార్టీలకు కాదని తేల్చి చెప్పారు. పోలీసులకు జనసేన పూర్తి స్థాయిలో అన్ని వేళలా సహకరిస్తుందని అన్నారు.అదేవిధంగా పోలీసులు సైతం చట్టాలను,నిబంధనలను పాటించాలని ఎస్పీకి వివరించారు.దీనికి స్పందించిన ఎస్పీ మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని, ఇప్పటికే ఆమెకు ఛార్జి మెమో ఇచ్చామని,ఆమె సమాధానం తరువాత శాఖాపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.వినతిపత్రం ఇచ్చిన వెంటనే పవన్ ఢిల్లీ వెళ్లే సమయం అయినందున ముందుగా అనుకున్న ప్రకారం



ఎస్పీ పరమేశ్వరరెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న జనసేనాని పవన్‌కళ్యాణ్

మీడియా సమావేశం నిర్వహించకుండా హడావుడిగా రేణిగుంట ఎయిర్‌పోర్టుకు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో జనసేన పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్,కార్యదర్శి కొట్టే సాయి,తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ కిరణ్‌రాయల్,పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ కోట వినుత,ఆమె భర్త చంద్రబాబు,రాందాస్ చౌదరి,కళ్యాణం శివ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



విహెచ్ నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేస్తున్న పొంగులేటి

# విహెచ్‌తో పొంగులేటి భేటీ

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో అందరితో కలిసి పనిచేయాలనే ఆలోచనతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారని మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. సోమవారం హన్మంతరావు ఇంటికి పొంగులేటి వెళ్లారు. ఆయనకు ప్రచారకమిటీ కో చైర్మన్ పదవి ఇవ్వడం సంతోషకరమని చెప్పారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను కెటిఆర్ మరిచారు అందుకే పొంగులేటి శ్రీనివాసరెడ్డి కెసిఆర్‌ను విడిచి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో నా పూర్తి మద్దతు ఆయనకు ఉంటుంది. రాష్ట్రంలో మార్పులు ఖాయం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వవైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళతామని విహెచ్ తెలిపారు. తనకు ప్రచారకమిటీ కో చైర్మన్ పదవి ఇచ్చినందుకు అధిష్టానానికి రాష్ట్ర పిసిసి సిఎల్‌పి సహా ముఖ్య నేతలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఏగీత గీస్తే దానిని శరసావహిస్తానని పొంగులేటి తెలిపారు.

# నీట్ ఆలిండియా కోటా సీట్లకు 20 నుంచి రిజిస్ట్రేషన్లు

### ఒకటి, రెండు రోజుల్లో రాష్ట్ర కోటా సీట్ల కౌన్సెలింగ్ షెడ్యూల్

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2023లో ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్సీ(నర్సింగ్) కోర్సుల్లో 2023-24 విదానయ సంవత్సరానికి ఆలిండియా కోటా సీట్ల భర్తీకి జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ(ఎంసీసీ) విడుదల చేసింది. ఈ నెల 20 నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించనుంది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వైద్య కాలేజీల్లో 15 శాతం ఆలిండియా కోటా సీట్లు, డీమ్డ్, సెంట్రల్ యూనివర్సిటీలు, అన్ని ఎయిమ్స్‌లు, పుదుచ్చేరి, కారైకల్ జిప్‌మర్‌లలో ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్సీ(నర్సింగ్) సీట్లను భర్తీ చేయనున్నారు. కౌన్సెలింగ్‌ను 4 విడతల్లో నిర్వహించనున్నారు. మొదటి విడత సీట్ల కేటాయింపు ఈ నెల 27, 28 తేదిల్లో చేపట్టనున్నారు. రెండో విడత సీట్లను ఆగస్టు 16, 17 తేదిల్లో, మూడో విడత సీట్లను సెప్టెంబర్ 6, 7 తేదిల్లో చేపడతారు. మొదటి విడతలో ఈ నెల 20 నుంచి 25 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించారు. జులై 22 నుంచి 26 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం. 27, 28 తేదిల్లో సీట్ల కేటాయింపు.. 29న ఫలితాలు ప్రకటిస్తారు. జులై 30న ధృవపత్రాలను అప్‌లోడ్ చేయాలి. జులై 31 నుంచి ఆగస్టు 4 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఇక రెండో విడతలో ఆగస్టు 9 నుంచి 14 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశమిచ్చారు. ఆగస్టు 10 నుంచి 15 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం. ఆగస్టు 16, 17 తేదిల్లో సీట్ల కేటాయింపు చేస్తారు. ఆగస్టు 18న ఫలితాలను ప్రకటిస్తారు. ఆగస్టు 19న ధృవపత్రాలను అప్‌లోడ్ చేయాలి. ఆగస్టు 20 నుంచి 28 వరకు కాలేజీల్లో చేరాలి. ఇక మూడో విడత కౌన్సెలింగ్‌ను ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 4 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం. సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు వెబ్ ఆప్షన్లకు ఆవకాశమిచ్చారు. సెప్టెంబర్ 6, 7 తేదిల్లో సీట్ల కేటాయింపు చేస్తారు. ఫలితాలను సెప్టెంబర్ 8న ప్రకటిస్తారు. సెప్టెంబర్ 9న ధృవపత్రాలను అప్‌లోడ్ చేయాలి.. సెప్టెంబర్ 10 నుంచి 18 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. చివరి విడత కౌన్సె లింగ్‌కు సంబంధించి సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు రిజిస్ట్రేషన్ చేసు కోవాలి. సెప్టెంబర్ 22 నుంచి 24 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పిం చారు. సెప్టెంబర్ 25న సీట్ల కేటాయింపులు చేస్తారు. సెప్టెంబర్ 26న ఫలితాలను ప్రకటిస్తారు. సెప్టెంబర్ 27 నుంచి 30 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

# పిల్లలు పుట్టలేదని మనస్తాపంతో భార్యభర్తలు ఆత్మహత్య

**నర్సాపూర్, జులై 17, ప్రభాతవార్త:** పిల్లలు పుట్టలేదని మనస్తాపంతో భార్యభర్తలు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నర్సాపూర్ మండల పరిధిలోని అహ్మద్‌నగర్‌లో సోమవారం జరిగింది. అహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన నీరుడి లక్ష్మణ్(38) రాణి (34) ఏడేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వారి సంసారం సజావుగా సాగినా పిల్లలు కలుగలేదు. దీంతో ఆ బెంగతో జీవితం పై విరక్తి కలిగి భార్యభర్తలు ఆదివారం రాత్రి గడ్డి మందు తాగారు. గమనించిన కుటుంబీకులు హుటాహుటిన నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరిలించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మళ్లీ అక్కడి నుంచి గచ్చిబౌలిలోని ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి భార్య రాణి మృతి చెందగా భర్త లక్ష్మణ్ పరిస్థితి విషమించడంతో సోమవారం ఉదయం మృతి చెందారు. నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రిలో ఇద్దరి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం శవాలను బంధువులకు అప్పగించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.



రాందాస్ అథవాలేకు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

# పార్లమెంట్‌లో బిసి బిల్లు, కులగణన కొరకు ప్రధానిని ఒప్పించండి

### కేంద్రమంత్రి రాందాస్ అథవాలేకు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం బిసికులగణన, పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి 50శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా ఒత్తిడి తెచ్చి ప్రధానమంత్రి తోమాట్లాడాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య, కేంద్ర మంత్రి రాందాస్ అద్వాలేని కోరారు. ఈమేరకు హైదరాబాద్ పర్యటనలో ఉన్న అథవాలేను బేగంపేట్‌లోని టూరిజంప్లాజాలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు ఉన్న కేంద్రప్రభుత్వాలు గత 75ఏళ్లుగా బిసిలకు ఏరంగంలోనూ జనాభా దామాషా ప్రకారం వాటా ఇవ్వలేదన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక సామాజిక రంగాల్లో కనీస ప్రాతినిథ్యం లభించలేదని ..దేశసంపద సృష్టించే బిసిలు ఆసంపదను అనుభవించే హక్కుల లేకుండా పోతుందన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి స్పందిస్తూ బిసిలకు అన్నిరంగాల్లో సమాన వాటా ఇచ్చే ప్రక్రియ ప్రారంభమైందని,స్వయాన ప్రధానమంత్రి బిసి అని కేంద్రమంత్రివర్గంలోనూ 27మంది ఉన్నారన్నారు. అయితే కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయడానికి, బిసిలబడ్జెట్ పెంచడానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య తెలిపారు.కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్, నందగోపాల్, సుధాకర్, వేముల రామకృష్ణ, రాజ్‌కుమార్ తదతరులు పాల్గొన్నారు.

# రైతును రాజుగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌దే

### విద్యుత్‌పై మాట్లాడే నైతికహక్కు కాంగ్రెస్‌కు లేదు
### మూడు గంటల కరెంటు చాలన్న రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి
### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులను చైతన్యపరుస్తా: మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్త- హన్మకొండ:** దేశంలోనే సిఎం కెసిఆర్ పాలనలో రైతును రాజుగా మలిచి తెలంగాణ భూములను సస్యశామలంచేసి రైతుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత సిఎం కెసిఆర్‌దే అని విద్యుత్‌పై మాట్లాడే నైతికహక్కు కాంగ్రెస్ నేతలకు లేదని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం హన్మకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, స్టేషన్‌గన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్‌లతో కలిసి మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులకు సరిపోను విద్యుత్ లేక అన్నదాతలు అరిగోస పద్దారని, ప్రతిపక్షంగా ఉన్న పార్టీలు రైతులతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలు చేసేవార న్నారు.



హన్మకొండలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొమ్మిది సంవత్సరాలుగా సీఎం కేసిఆర్ ముందు చూపుగా కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టులను నిర్మించడమే కాకుండా రైతుకు 24గంటల ఉచిత విద్యుత్ అందించడం వలన రైతులు మూడు పంటలు పండిస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. అంతేగాకుండా రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరాకు పదివేల రూపాయలను అందిస్తూ రైతు చనిపోతే ఆ కుటుంబానికి ఐదు లక్షల రూపాయల బీమాను అందిస్తూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను తెలంగాణ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఒక విద్యుత్‌పైనే సంవత్సరానికి 12వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని రైతుబందు కింద 72వేల కోట్ల రూపాయలను తెలంగాణ రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిందన్నారు. దేశంలోనే రైతును రాజుగా చేసిన ఘనత సీఎం కేసిఆర్‌ది అని అది చూసి ఓర్వలేని కాంగ్రెస్ నేతలు, విద్యుత్‌పై ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని రైతులకు మూడు గంటలు విద్యుత్ చాలన్న రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతంగానికి బహిరంగంగా క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల భూగర్భ జలాలు పెరిగి తెలంగాణ సస్యశ్యామలం అవుతుంటే కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్ తెలంగాణలో ప్రతిసారి సభలు పెట్టినప్పుడు అబద్దపు మాటాలు చెబుతున్నారని మంత్రి ఎర్రబెల్లి రాహుల్ వాఖ్యలను తప్పుపట్టారు.

కాంగ్రెస్ కల్లబొల్లి మాటలను ప్రజలు తిప్పికొట్టేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీలో రైతులందరిని ఏకంచేసి సమావేశ పరిచి చైతన్యవంతులను చేస్తామని ఇప్పటికే రైతులు గ్రామ రైతు సేవాసమితి కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో విద్యుత్‌పై పలు తీర్మానాలు చేసి పంపించారని దయాకర్‌రావు వివరించారు. తెలంగాణలోని పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మరోసారి రాభోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కేసిఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించడాన్ని తెలంగాణలోని కాంగ్రెస్, బిజెపిలు ఓర్వలేక తెలంగాణ ప్రజలను పక్కదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.

# సత్ప్రవర్తన కలిగిన జీవిత ఖైదీలకు క్షమాభిక్ష పెట్టండి

### సిఎం, గవర్నర్‌కు కుటుంబసభ్యుల విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** సత్ప్రవర్తన కలిగిన జీవితఖైదీలకు క్షమాబిక్ష పెట్టి విడుదల చేయాలని సిఎం కెసిఆర్, గరవ్నర్ తమిళసైను ఆయా ఖైదీల కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ఖైదీల కుటుంబసభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు జైలు జీవితంలో సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను సంవత్సరంలో కనీసం ఒక్కసారైనా క్షమాబిక్షతో విడుదల చేసేవారని అందులోభాగంగానే తెలంగాణ ఏర్పడ్డాక 2016లో సుమారు వందమంది ఖైదీలను విడుదల చేసిందన్నారు. అలాగే 2020లో ఖైదీల విడుదలుక జీవో తెచ్చిందన్నారు. అందులో క్షమాబిక్షకు 390మంది ఖైదీలు అర్హులు కాగా తర్వాత జీవోలో మార్పులు చేయడం వల్ల ఏడు సంవత్సరాల శిక్షా కాలాన్ని 10సంవత్సరాలకు పొడిగించారన్నారు. అందువల్ల కేవలం 72మందినే అర్హులుగా గుర్తించి విడదల చేశారన్నారు. అతర్వాత గతేడాది అజాదికా అమృత్ మహోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదల కోసం ప్రభుత్వం జాబితాను రూపొం దించి ఆగస్టు 15న విడుదల చేస్తామని ప్రకటించిందని దీనికి రాష్ట్ర కేబినేట్ సైతం అమోదం తెలిపిందన్నారు. దీంతో జీవిత ఖైదు అనుభవిస్తున్న తమ కుటుంబ సభ్యులు విడుదల అవుతారేమోనని ఎంతో సంతోషపడ్డామని..జైలు గేట్ వద్దరెండు రోజులపాటు వేచిచూశామన్నారు కానీ అధికారులు విడుదల ఆప్రక్రియను వాయిదా వేశారన్నారు. తెలిసో తెలియకో క్షణికావేశంలో చేసిన తప్పుకు తమ కుటుంబసభ్యులు, కుటుంబపెద్దలు జీవిత ఖైదీలుగా అనుభవిస్తున్నారని అలా గడుపుతున్న వారిలో 60ఏళ్లు పైబడిన వృద్దులు సైతం ఉన్నారన్నారు. ప్రభుత్వపెద్దలు స్పందించి వారికి క్షమాబిక్ష పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

# రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### రాహుల్‌ను విమర్శించే స్థాయి మంత్రి కెటిఆర్‌కు లేదు
### మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని హితవు
### రేవంత్‌రెడ్డి చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి
### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ధ్వజం



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి మంత్రి కెటిఆర్‌ది కాదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.కెటిఆర్ జగిత్యాల పట్టణ సందర్శన సందర్భంగా రాహుల్‌గాంధీపై విమర్శలు చేయడంపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్‌గాంధీకి ఎడ్లు తెలియవు,వడ్లు తెలువదు అన్న కెటిఆర్ వ్యాఖ్యలపై ఎడ్లు,వడ్లు,ఎవుసం నీకు తెలుసా అని మంత్రి కెటిఆర్‌ను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. మీలాగా వాస్తవాలను వక్రీకరించడం రాహుల్‌గాంధీకి తెలియదని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ స్థాయి ఎక్కడా నువ్వు ఎక్కడ అని కెటిఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్ ప్రారంభించనప్పుడు కెటిఆర్‌కు కనీసం ఉచిత విద్యుత్ అంశంపై అవగాహన అయినా ఉందా, ఉచిత విద్యుత్ ఇచ్చినప్పుడు ఉపాధి కోసం విదేశాల్లో ఉన్నది మరిచిపోయావా అని కెటిఆర్‌కు గుర్తు చేశారు. రాహుల్‌గాంధీ జోడో యాత్ర కాశ్మీర్ నుండి కన్యకుమారి వరకు దేశ సమైక్యత కోసం కృషి చేశారన్నారు. తెలంగాణలో రైతులు విద్యుత్‌పై అధికంగా ఆధారపడుతుండడంతో రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో రాష్ట్ర విభజనలో అధికంగా విద్యుత్ కేటాయించామని గుర్తు చేశారు. కల్లం కాడ వడ్లు జోకినం,దేశంలో ఎక్కడా లేనప్పుడు ఉచిత విద్యుత్ అందించామని, పరిశ్రమలకు కోత పెట్టి వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేశామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. రుణమాఫీ చేయకుండా నాలుగేళ్లు గడుస్తున్న మాట దాటవేసే దోరణి అవలంబిస్తోందని ఆరోపించారు. ఇప్పుడు సాగుతున్న కేబినేట్ చంద్రబాబు మంత్రి వర్గమని జీవన్‌రెడ్డి ద్వజమెత్తారు. కాళేశ్వరం జాతీయ ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించకపోవడం మీ చేతకానితనం కాదా అని ముఖ్యమంత్రిపై జీవన్‌రెడ్డి నిప్పులు చేరిగారు.రాష్ట్రంలో ఐటిఐఆర్‌ను కొనసాగించలేకపోవడం మీ వైఫల్యం కాదా అని నిలదీశారు. రైతుకు సరిపడే నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేంధర్‌రెడ్డి,పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు బండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 230 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యం

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమమే కాకుండా భవిష్యత్తు తరాలకు మరేదైనా చేద్దాం అనే ఆలోచన మదిలో మెదిలిన వెంటనే ముఖ్య మంత్రి కెసిఆర్‌కు తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. భవిష్యత్తు తరాలకు భూగోళాన్ని పరిరక్షించడం, పర్యావరణ పరంగా సుస్థితర అభివృద్ధిని చేయడమే ఒక మార్గం. వాతావరణ సమతుల్యం ఉండాలనే 33శాతం పచ్చదనం తప్పనిసరి పెరుగుతున్న జనాభాతో అవసరాలు పెరిగి అడవులు కనుమరుగు అవుతున్నాయి. దానితో వాతావరణంలో మార్పులు వచ్చి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వర్షపాతం తగ్గిపోతుంది. ఓజోన్ పొర క్షిణించిపోతుంది. వాతావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని వాటి ప్రభావాలను తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికతో ప్రతిష్మాటత్మక తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని 2015లో శ్రీకారం చుట్టింది.

తెలంగాణలో అటవీ విస్తీర్ణం 24శాతం నుంచి 33శాతం వరకు పెంచే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం 2015-16లో తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని అంకురార్పన చేసింది. కేవలం ప్రభుత్వ పరంగానే కాకుండా ప్రజలను రైతులను భాగస్వాములను చేసి ఒక ప్రజా ఉద్యమంగా మలచి ముందుకు నడుతపుతుంది. హరితహారంలో రాష్ట్రంలో మొత్తం 230 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుంది. చైనా, బ్రెజిల్ తరువాత పచ్చదనాన్ని పెంచడంలో అతిపెద్ద మాన ప్రయత్నంగా ఖ్యాతికెక్కింది. ఈ కార్యక్రమం చేపట్టడంలో పర్యావరణ సమతుల్య కాపాడుకోవడంతో పాటు జీవనోపాధి కల్పన, మంచి వర్షపాతం నమోదు అవుతుంది. ప్రతి గ్రామంలో చెట్ల పెంపకాన్ని తప్పనిసరి తెలంగాణ ప్రభుత్వం చట్టం చేసింది. ప్రతి గ్రామంలో నర్సరీల చేసి, మొక్కలను నాటి వాటిని రక్షించి, గ్రామంలో పచ్చదనాన్ని పెంచి, పరిశుభ్రతను కాపాడాలని ఆ చట్టంలో పేర్కొన్నారు. గ్రామస్థాయిలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు హరిత రక్షణ మిటీలను ఏర్పాటు చేశారు. జియో ట్యాగింగ్ ద్వారా మొక్కలను పర్యవేక్షించడం జరుగుతుంది. పచ్చదనం పెంపొందించడంలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్, సంస్థగత ప్లాంటేషన్, మోమ్ స్టెడ్ ప్లాంటేషన్, ఆగ్రో ఫారెస్ట్రీ ప్లాంటేషన్ పేరుతో మొక్కలు పెద్ద సంఖ్యలో నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. సవరించిన పంచాయతీరాజ్ చట్టం 2018, మున్సిపల్ చట్టం 2019లో పర్యావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం బడ్జెట్‌లో 10శాతం గ్రీన్ బడ్జెట్‌గా కేటాయించి, పచ్చదనాన్ని విస్తరించేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తొమ్మిది సంవత్సరాలలో రికార్డు స్థాయిలో 273కోట్ల మొక్కలను నాటారు. 2015-16లో తెలంగాణలో అటవీ విస్తీర్ణం 19,854 చదరపు కిలోమీటర్లు ఉండగా, 2023 నాటికి 26,969 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. ఫారెస్టు సర్వే ఆఫ్ ఇండియా నివేదికలో తెలంగాలిణాకు హరితహారం కార్యక్రమం ఫలితంగా రాష్ట్రంలో 7.70శాతం పెరిగిందని పేర్కొన్నారు. గతంలో పట్టణాల, నగరాల్లో పచ్చదనం కరువై, ఉద్యానవనాలు లేక ప్రజలు ఇబ్బంది పడేవారు. కానీ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఒక నర్సరీతోపాటు 19,472 పల్లె ప్రకృతి వనాలు, 2275 బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. రహదారులను ఇరువైపులా మొక్కలను పెద్ద సంఖ్యలో పెంచడం జరుగుతుంది.

# విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచే ప్రత్యేక కార్యక్రమం

### విద్యా మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో సామాజిక- భావోద్వేగ నైపుణ్యాలను పెంపొందించే ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనున్నట్లు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. సోమవారం తన కార్యాలయంలో జరిగిన విద్యా శాఖ పనితీరును సమీక్షించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో ఢిల్లీ తరహా విధానాన్ని ఇక్కడ అమలు చేయబోతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల విశ్వాసం, మానసిక మరియు భావోద్వేగ శ్రేయస్సు సామాజిక నైపుణ్యాలు దెబ్బతినకుండా వారిలో మనోస్థైర్యం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లాకు ఒక పాఠశాల చొప్పున ఎంపిక చేసి ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. విద్యార్థుల్లో ప్రతికూల పరిస్థితులను, ఇబ్బందులను తొలగించి భవిష్యత్ పట్ల ఆశావాద దృక్పథాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం ఎంపిక చేసిన పాఠశాలల్లో ఇద్దరేసి ఉపాధ్యా యులకు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు మంత్రి తెలిపారు.

విద్యార్థి దశలోనే వ్యాపార ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వెల్లడించారు. మొదటి దశలో 8 జిల్లాల్లోని 24 మోడల్ స్కూళ్లను ఎంపిక చేసి 2500 మంది విద్యార్థులను వ్యాపార ఆవిష్కరణల పట్ల ప్రోత్సహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో మెరుగైన 1500 ఆవిష్కరణలను ప్రోత్సహించి ఒక్కో ఆవిష్కరణకు రెండు వేల రూపాయాలను అందజేసి ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు.

వీరితో ప్రత్యేక ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేసి, వీరిని భవిష్యత్‌లో ఉత్తమ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య సంచాలకులు శ్రీదేవసేన తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి మార్పు కోసం

# ఢిల్లీలో బిజెపి నేతలను కలిసిన మంత్రి కెటిఆర్

### టిపిసిసి అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని మార్చడం కోసమే ఢిల్లీలో బిజెపి నేతలను కెటిఆర్ కలిశారని టిపిసిసి అధికార ప్రతినిధి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ లో సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ ఢిల్లీలో మనిష్ సిసోడియాను అరెస్టుచేసినపుడు ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం లేదంటేనే బిజెపి-బిఆర్ఎస్ రహస్య మైత్రికి దర్పం పడుతుందని ఆరోపించారు. వచ్చె ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన జోస్యం చెప్పారు. వ్యవసాయం గురించి తనకు మాత్రమే తెలిసినట్లు కెటిఆర్ మాట్లాడుతున్నారని కెసిఆర్ కుటుంబానికి రాజకీయ బిక్షపెట్టింది కాంగ్రెస్ పార్టీఅని ఆయన గుర్తుచేశారు. హరీష్‌రావును ఎమ్మెల్యేగా ఎన్నిక కాకపోయినా మంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. రేవంత్‌రెడ్డిని టిడిపి అంటగట్టేప్రయత్నం చేస్తున్నా రని బషీర్‌బాగ్ కాల్పులుజరిగే సమయంలో రేవంత్‌రెడ్డి టిడిపిలో లేరనిఆయన చెప్పారు.ఆరోజులలో కెసిఆర్ టిడిపిలోఉన్నారన్నారు. రైతు వేదికల చర్చలో గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలని ఆయన కోరారు.తెలంగాణలో బిఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు.

# రైతు రుణాలమాఫీపై పూటకో మాట.. రోజుకో వేషం

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** రైతులకు సంబంధించిన రుణమాఫీపై దొరగారిది పూటకో మాట, రోజుకోవేషం అంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. నమ్మిఓటేస్తే పథకానికే పంగనామాలు పెట్టి, రైతులకు ఎగనామం పెట్టిన మోసగాడు కెసిఆర్ అన్నారు. లక్ష మాఫీకి నాలుగు ఏళ్లుగా లక్ష మాటలు చెప్పించే తప్ప లక్ష్యం మాత్రం నెరవేర్చలే అన్నారు. మాట తప్పం, మడమ తిప్పం, ఆరు నూరైనా నూరు ఆరైనా మాట ఇస్తే తల నరుక్కుంటం అంటూ రుణమాఫీపై చేసిన వాగ్దానాలు అన్నారు. దొర గడప దాటలే, రైతులకు రుణాలు మాఫీ కాలే, కెసిఆర్ బూటకపు హామిని నమ్మి ఓటేసిన పాపానికి రైతన్న బ్యాంకుల దగ్గర దోషిల నిలబడ్డారు. దేశ చరిత్రంలో అన్న పెట్టే రైతున్నకు డిఫాల్టర్ అనే ముద్ర వేసిన పాపం ద్రోహి కెసిఆర్‌కే దక్కిందన్నారు. రుణాలు చెల్లించాలని బ్యాంకర్లు రైతుల ఇండ్ల మీద పడుతున్నారు. రైతు బంధు పైసలను వడ్డీల కింద జమ చేసుకుంటున్నారన్నారు. కాళేశ్వరం కట్టడానికి లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయ్, అప్పులు తెచ్చిన ఐదు లక్షల కోట్లు ఎక్కడికిపోయాయన్నారు. వివలాసాలకు, కొత్త భవనాలకు వందల కోట్లు ఎక్కడియ్? 35వేల ఎకరాలు అమ్మిన సొమ్మును ఎక్కడ పెట్టినట్లు అంటూ ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో అయితే బిఆర్ఎస్ అకౌంట్‌లో 12 వందల కోట్లు ఎట్లొచ్చాయన్నారు. పథకాలకు నిధుల ఊసు ఉండదు కానీ, దేశ రాజకీయాలకు ఫండింగ్ చేసేంత సొమ్ము కెసిఆర్ దగ్గర ఉంటుందన్నారు. మాట మీద నిలబడే దమ్ము కెసిఆర్ కుంటే తక్షణం 31 లక్షల మంది రైతులకు లక్షలోపు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

**Ref.C/158//2022, dated 17-07-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రొజెక్ట్, రాజమహేంద్రవరం

**ఫారమ్ నెం. VI (A)**

(2013 వ సంవత్సరం 30 వ చట్టం భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

**ప్రాథమిక ప్రకటన**

ఈ దిగువ షెడ్యూల్ లో చూపబడిన పశ్చిమగోదావరి జిల్లా వేలేరుపాడు మండలం, తూర్పుమెట్ట H/o నార్లవరం గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.5 అఫ్ పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం భూమి కావలయునని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించి నందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయవరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలనుసరించి ఈ విషయము గురించి ఇందుకు సంబందించిన యావన్మందికి యెరుక నిమిత్తం ఇందుమూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టుకు సంబంధించిన పర్యావరణ ప్రభావ మధింపు క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వశాఖ వారి లేఖ నెం.జె 12011/74/2005-A1, తేది.25.10.2005 ప్రకారం జారీచేయబడినది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు చట్టంలోని విభాగం 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుదురు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, యూనిట్-2, ఏలూరు వారికి, వారి సిబ్బందికి, పనివారికి ఇందుములముగా అధికారం ఇవ్వబడినది. పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, కుడి ప్రధాన, కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ విక్రయములు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్నయెడల సంబధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉప కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోవచ్చును.

**షెడ్యూల్**

జిల్లా : ఏలూరు  మండలం : వేలేరుపాడు  గ్రామం : తూర్పు మెట్ట H/o నార్లవరం

| క్ర.సం. | రైతుపేరు | వర్గీకరణ | సర్వే నెం. | విస్తీర్ణం (ఎ.సెం) | క్షేత్రములు యొక్క వివరములు, మరియు ఇతరములు | కట్టడములు యొక్క వివరములు, మరియు ఇతరములు |
|---|---|---|---|---|---|---|
| 1 | కవులూరు సీతమ్మ భర్త చిన్న జగ్గి | పుంజ | 25 | 3.45 | — | — |
| | మొత్తం | | | 3.45 | | |

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (LA)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

# ఓటమితో జకోవిచ్ కన్నీటి పర్యంతం

**వింబుల్డన్:** వింబుల్డన్ పురుషుల సింగిల్స్‌లో ఏడుసార్లు టైటిల్ సాధించిన 36 ఏళ్ల నొవాక్ జొకోవిచ్‌పై 20 ఏళ్ల అల్కరాస్ గెలుపుసాధించి వింబుల్డన్ టైటిల్ ముద్దాడాడు. 4గంటల 42 నిమిషాలపాటు సాగిన ఈ ఫైనల్‌మ్యాచ్ అత్యంత ఉత్కంఠగా సాగిన సంగతి తెలిసిందే. జకోవిచ్‌ఓటమి ఆతనితోపాటు కోట్లాదిమంది అభిమానులను కంటతడిపెట్టించింది. తాను మ్యాచ్ ఓడినా అభిమానుల్లో ఉన్న కుమారుడు నవ్వుతూ కనిపించడం సంతోషాన్నిచ్చిందని జకోవిచ్ కన్నీరు పెట్టాడు. ఇది నారోజు కాదు అల్కరాజ్‌రోజు అని మొదటి టైటిల్ గెలిచిన అల్కరాజ్‌కు అభినందనలు, అద్భుతంగా సర్వ్‌లు, ప్లేస్‌లుచేసాడు. మ్యాచ్ ఓడిపోవడం నాకుకూడా చాలాబాధగా ఉంది. రెండుమూడు, ఫైనల్స్‌లో పరాజయం చెందాను. కానీ ఈమ్యాచ్ మరింత బాధగా ఉందన్నాడు. నా చరిత్రలో ఎన్నో అద్భుతగేమ్‌లు ఆడానని, ఈమ్యాచ్‌కూడా అందులోచేరుతుందన్నాడు. 2022లో యుఎస్ ఓపెన్ నెగ్గిన కార్లోస్ అల్కరాస్‌కు ఇది రెండో గ్రాండ్‌స్లామ్ టైటిల్. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్‌లు గెలిచి జోరుమీదున్న జొకోవిచ్ విబుల్డన్ ఫైనల్‌లో ఓటమిపాలు కావడం జీర్ణించుకోలేకపోయాడు.చ 2018నుంచి వరుసగా నాలుగుసార్లు వింబుల్డన్‌టైటిల్ సాధించిన జకోవిచ్‌కు ఈసారి చిన్నకుర్రాడు షాక్ ఇచ్చాడు. వింబుల్డన్ టైటిల్ గెలిచిన అల్కరాస్‌కు 23 లక్షల 50 వేల పౌండ్లు లభించాయి. మన కరెన్సీలో 25.29 కోట్ల నగదు దక్కింది. రన్నరప్‌గా నిలిచిన జకోవిచ్‌కు 12.64 కోట్లు వచ్చాయి. జకోవిచ్‌పై అల్కరాస్ 1-6, 7-6, 6-1, 3-6, 6-4 తేడాతో ఓడించి టైటిల్ సాధించాడు. 20 ఏళ్లుగా పురుషుల టెన్నిస్‌లో రోజర్ ఫెదరర్, రాఫెల్ నాదల్, నొవాక్ జకోవిచ్‌ల హవానడిచింది. ఇపుడు కొత్తగా చిన్నవాడయిన అల్కరాస్ హవా ప్రారంభం అయింది.

## భారత్ రెజ్లింగ్‌సమాఖ్య ఎన్నికల్లో వీడని జాప్యం



**గువాహతి:** భారత రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలు మరింత జాప్యం జరిగేసూచనలున్నాయి. గువాహతి హైకోర్టు ఈనెల 28వ తేదీ ఎన్నికల పిటిషన్‌పై విచారణచేస్తామని వెల్లడించడంతో ఈనెలలో జరగాల్సి న ఎన్నికలు కచ్చితంగా వాయిదాకు వెళతాయి. ఈనెల 11వ తేదీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా గువాహతి హైకోర్టు ఈ ఎన్నికలపై స్టే విధించింది. అస్సాం రెజ్లింగ్ సంఘం దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించేక్రమంలో ఎన్నికల ప్రక్రియను నిలిపివేసింది. భారత సమాఖ్యలో తమకు సభ్యత్వం హక్కు ఉందని అస్సాం సంఘం వాదిస్తోంది. అయితే జాతీయ సమాఖ్య ఈ సంఘానికి వోటింగ్ హక్కులను తిరస్కరించింది. అంతేకాకుండా గుర్తింపునివ్వలేదు. అస్సాం సంఘం న్యాయవాది దేవ్‌జిత్ సైకియా మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ విచారణకు ఈ కేసు వాయిదాపడిందనిఅన్నారు. జాతీయ సమాఖ్యతరపున న్యాయవాది కోర్టుకు రాలేదు. క్రీడామంత్రిత్వశాఖ ప్రతినిధి హాజరయి వారంరోజులపాటు వ్యవధిఇవ్వాలని అఫిడవిట్ దాఖలుచేస్తామని చెప్పారు. అయితే కోర్టు క్రీడాశాఖను ఈనెల 26వ తేదీలోపు దాఖలుచేయాలని ఆదేశించింది. ఐఒసి తాత్కాలిక కమిటీ ప్రతివాదిగా ఉన్నప్పటికీ కేసు విచారణలో తమ తరపు న్యాయవాది ఎవ్వరూ రాలేదు.

## ధోనీ ముందు నానోరు మూతపడిపోతుంది

### -స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్



**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ అంటే తనకు మాటలు రావని, ఆతని ముందు నిలుచుంటే మాట్లాడలేకపోయేవాడినని సీనియర్‌క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్‌అన్నాడు. వాస్తవానికి ధోనీ టీమ్‌లో ఎంతకూల్‌గా ఉంటాడో సహచర ఆటగాళ్లతోనూ అంతే సరదాగా ఉంటాడు. అందుకేజట్టులోని ఇతర ఆటగాళ్లుకూడా ఆతడిని ఆరాధిస్తూ ఉంటారు. ఇక ఛాన్స్ దొరికితే ధోనీ వారికి ఆటలో సూచనలు,మెళకువలు చెపుతాడు. మహీ కెప్టెన్సీలోనే ఎదిగిన స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్ ఆతడితో తన అనుబంధాన్ని ఒక ఇంటర్వ్యూలో స్పష్టంచేసాడు. ఆన్‌ఫీల్డ్, ఆఫ్‌పీల్డ్‌లో తనచేష్టలతో ఆటపట్టించే చాహల్ ధోనీ ఎదురుపడితేమాత్రం సైలెంట్ అయిపోతాడట. తనే స్వయంగా చెప్పాడు. ధోనీముందు మాత్రమేనేను సైలెంట్‌గా ఉంటాను. ఆతడు నాముందుకువచ్చేసరికి నానోరు ఆటోమేటిక్‌గా మూతపడుతుంది. అనవసర విషయాలు మాట్లాడను. మహీభాయ్‌ముందు కూర్చుని అతడు అడిగిన వాటికి మాత్రమే సమాధానమిస్తానని లేకపోతే నిశ్శబ్దంగ్గా ఉంటానని చాహల్ వివరించాడు. దక్షిణాఫ్రికా టి20 సిరీస్‌లో ధోనీ తనభుజం తట్టిమరీ ప్రోత్సహించిన అంశాన్ని ఛాహల్ గుర్తుచేసాడు. ధారాళంగా పరుగులు ఇస్తుండటంతో ధోనీ తనవద్దకు వచ్చి ఈరోజు నీదికాదు అయినా పర్లేదు అంటూ భుజం తట్టివెళ్లాడని అదే తనకు ధైర్యాన్ని పెంచిందని చెప్పాడు. చాహల్ ఇప్పటి వరకూ 72వన్డేలు ఆడి 121వికెట్లు తీసాడు.75 టి20లు ఆడి91 వికెట్లు సాధించాడు. ఐపిఎల్‌లో కూడా అద్భుతంగా రాణిస్తున్నాడు.



ఆట

# ధోనీ రికార్డు కోహ్లీ బ్రేక్!

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ అరుదైన రికార్డు సొంతంచేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లుకలిపి టీమిండియా తరపున అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన రెండోప్లేయర్‌గా నిలిచాడు. టీమిండియా దిగ్గజం మహేంద్రసింగ్‌ధోనీ రికార్డును అధిగమించాడు. ప్రస్తుతం వెస్టిండీస్ పర్యటనలో ఉన్న విరాట్‌కోహ్లీ తొలి టెస్టులో అర్ధసెంచరీతో రాణించాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా 141 పరుగుల తేడాతో గెలిచింది. దాంతో అంతర్జాతీయ క్రికెట్‌లో కోహ్లీ 296వ విజయం అందుకున్నాడు. ఈజాబితాలో సచిన్ టెండూల్కర్ 307 విజయాలతో టాప్‌లో ఉంటే ధోనీ 2195 విజయాలతో మూడోస్థానంలో ఉన్నాడు. మరో 12 విజయాలుసాధిస్తే కోహ్లీ టెండూల్కర్ రికార్డును కూడా అధిగమించే వీలుంటుంది. డొమినికావేదికగా జరిగిన తొలిటెస్ట్‌లో టీమిండియా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఇపుడు ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా అగ్రస్థానంలో ఉంది.

# రెండోటెస్ట్‌మ్యాచ్‌కు టీమిండియా రెడీ




**పోర్టాఫ్ స్పెయిన్:** వెస్టిండీస్ పర్యటనలో రెండో జట్టుకు టీమిండియా మార్పులుచేర్పులతో సిద్ధం అవుతోంది. విండీస్ రాజధాని వేదికగాజరిగే రెండో టెస్టులో అతిథ్య వెస్టిండీస్‌పై గెలిచి తీరాలన్న పట్టుతో ఉంది. కనీస పోటీకూడా ఇవ్వలేక అభాసుపాలైన వెస్టిండీస్ రెండో టెస్టులోనైనా మెరుగైన ప్రదర్శన చేయాలని భావిస్తోంది. భారత ఆటగాళ్ల రికార్డులు కొల్లగొడుతున్నారు. సెంచరీలమోత మోగిస్తున్నారు. తొలిటెస్ట్‌లో అరంగేట్ర ప్లేయర్ యశస్విజైస్వాల్‌తోపాటు రోహిత్‌శర్మ సెంచరీలతో సత్తా చాటారు. విరాట్‌కోహ్లీ తృటిలో శతకంచేజార్చుకున్నాడు. 20న జరిగే రెండో టెస్ట్‌మ్యాచ్‌లో ఎలాంటి మార్పులు లేకుండానే దిగాలనిచూస్తోంది. బెంచ్ ఆటగాళ్లకు ఛాన్స్ స్తే సీనియర్లకు రెస్ట్ ఇస్తారు. రుతురాజ్ గైక్వాడ్‌కు ఛాన్స్ ఇవ్వాలని భావిస్తే రోహిత్‌శర్మ, కోహ్లీల్లో ఒకరు బెంచ్‌కేపరిమితం అవుతారు. రోహిత్‌కెప్టెన్ అయినందున కోహ్లీకే రెస్ట్ ఇస్తారని చెపుతున్నారు. 99శాతం టీమ్ కాంబినేషన్‌లో ఎలాంటిమ ఆర్పులు ఉండనవ తెలుస్తోంది.ఎక్స్‌ట్రా స్పిన్నర్‌గా అక్షర్‌పటేల్‌ను ఆడించాలనుకుంటే జయదేవ్ ఉనద్కట్‌బెంచ్‌కుపరిమితం అవుతాడు. ఇక వెస్టిండీస్‌తో రెండోజట్టుఅంచనాగా యశస్విజైస్వాల్, రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్, విరాట్‌కోహ్లీ, అజింక్యారహానే, రవీంద్రజడేజా, ఇషాన్‌కిషన్,రవిచంద్రన్ అశ్విన్, శార్దూల్‌ఠాకూర్, జయదేవ్‌ఉనద్కట్/అక్షర్‌పటేల్, మహ్మద్ సిరాజ్‌లుంటారని అంచనా.

# ఆర్సీబీలో ఆ ఇద్దరికీ ఇక చెక్!



**బెంగళూరు:** ఐపిఎల్ 2023లో ప్లేఆఫ్స్ చేరలేకపోయిన రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు శిబిరంలో ప్రక్షాళన సాగుతోంది. ఆ ఫ్రాంచైజీ కోచింగ్ స్టాఫ్‌ను మార్చేస్తోంది. క్రికెట్ ఆపరేషన్స్ డైరెక్టర్ మైక్ హసన్, హెడ్‌కోచ్ సంజయ్ బంగర్‌ల కాంట్రాక్టుపొడిగించే ఉద్దేశ్యంలో ఆర్సీబీ లేదని స్పష్టం అయింది.వీరికాంట్రాక్టులు డిసెంబరులోముగుస్తాయి. కానీఫ్రాంచైజీలు సాధారణంగా ఇప్పటినుంచి సెప్టెంబమరులోగా కాంట్రాక్టులు రెన్యువల్‌చేస్తాయి. కానీ ఇద్దరి కాంట్రాక్టు పొడిగించే యోచనలో ఆర్సీబీలేదని చెపుతున్నారు. కివీస్‌కు హెడ్‌కోచ్‌గా పనిచేసిన మైక్ హెసన్ 2019లో బెంగలూరు ఫ్రాంచైజీలో చేరాడు. చసైమన్ కటిచ్‌రాజీనామా తర్వాత 2022 సీజన్‌కు ముందు ఆర్సీబీ సంజయ్‌బంగర్‌ను హెడ్‌కోచ్‌గా ప్రమోట్‌చేసింది. ఇద్దరి కాంట్రాక్టులు రివ్యూచేస్తున్నామని ఎవరినీ తప్పించడంలేదని ఆర్సీబీహెడ్ రాజేశ్‌మీనన్ చెపుతున్నారు. కానీ ఇద్దరినీ వదులుకునేందుకు ఆర్సీబీ సిద్ధం అయిందని సమాచారం. గతసీజన్‌లో ప్లేఆఫ్స్ చేరలేకపోవడం, ఇప్పటివరకూ ఐపిఎల్ ట్రోఫీ నెగ్గలేకపోవడంతో బంగర్, హెసన్‌ను ఆర్సీబీ తప్పిస్తున్నట్లు భావిస్తున్నారు. టాప్4లో నిలిచేందుకు చివరి లీగ్‌మ్యాచ్‌వరకూ పోరాడినా ఫలితం లేకపోయింది. మిడిలార్డర్ బలహీనంగా ఉండటం బౌలర్ల ప్రదర్శన అంతంతమాత్రంగా ఉండటంతో ఆజట్టు కీలక మ్యాచ్‌ల్లో తడబడింది. బంగర్‌స్థానంలో విదేశీ హెడ్‌కోచ్‌ను తీసుకుంటారా లేకభారత్‌నుంచే తీసుకుంటారాఅన్నది స్పష్టత రావాల్సి ఉంది. మహిళా లీగ్‌లో జట్టు ఇన్‌ఛార్జిగా కూడా హెసన్‌పనిచేసాడు. తొలిసీజన్‌లో 5జట్లు డబ్ల్యుపిఎల్‌బరిలోకి దిగితే స్మృతిమంధాన నేతృత్వంలోని బెంగళూరు నాలుగోస్థానంలోనిలిచింది.

## వైఫైని తలదన్నే లైఫై ఎంట్రీ !

**న్యూఢిల్లీ, జులై 17:** మొబైల్ వినియోగం విపరీతంగా పెరగడంతో ఇంటర్నెట్ లేనిదే రోజు గడవడం లేదు. స్పీడ్ విషయంలో వైర్డ్ నెట్‌వర్క్స్‌తో పోలిస్తే వైర్ లెస్ కొంత వెనకబడిందని చెప్పవచ్చు. పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా స్పీడ్ పెంచడానికి, మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలను విస్తరించడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. అతిత్వరలో అందుబాటులోకి రానున్న లైఫై టెక్నాలజీని గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న వైఫై స్పీడ్ చూసి మనం థ్రిల్ అవుతున్నాం. ఒకవేళ దానికి 100 రెట్లు వేగంతో ఇంటర్నెట్ వినియోగించుకోగలిగితే, ఇది త్వరలోనే సాకారం కానుంది. 802.11 వైఫై స్పీడును ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్ (ఐఇఇఇ) అప్‌డేట్ చేస్తోంది. లైట్ ఫిడిలిటీ (లైఫ్)గా పిలుచుకుని 802.11బిబి అనే కొత్త సాంకేతికతను అభివృద్ధి చేస్తోంది. వైఫైలో సాధారణంగా వినియోగించే రేడియో ఫ్రీక్వెన్సీ బదులు లైఫైలో కాంతి ద్వారా డేటాను ప్రసారం చేస్తారు. తద్వారా దాదాపు కాంతి వేగంతో ఇంటర్నెట్ అందుకునే అవకాశం లభిస్తుంది. ఈ సాంకేతికత ద్వారా 224 జిబి స్పీడ్ సాధించవచ్చని చెబుతున్నారు. దీనికోసం మోడెమ్స్, రూటర్స్, రిసీవర్స్ వంటి ఇతర పరికరాల అవసరం కూడా ఉండదు. ఇంట్లో వీధి లైట్లలో ఉపయోగించే లెడ్ బల్బులకు లైఫై టెక్నాలజీని కనెక్ట్ చేయవచ్చు. తద్వారా అదనపు విద్యుత్ వినియోగం ఖర్చు కూడా ఉండదు. ఈ సాంకేతికతను ఉపయోగించి దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ కనెక్టివిటీని అందించవచ్చు. అతి త్వరలోనే ఈ టెక్నాలజీ ఇంటర్నెట్‌ను ఏలుతుందని అంచనా.




# స్టాక్ సూచీల్లో లాభాల జోరు

**ముంబై, జులై 17:** దేశీయ స్టాక్ మార్కెట్ల సూచీలు కొత్త రికార్డులు సృష్టించాయి. కొన్ని రోజులుగా వరుస లాభాలతో దూసుకు పోతున్న సూచీలు కొత్త జీవితకాల గరిష్టాల ను తాకినట్లు స్పష్టం అవుతోంది. అంచనాలకు తక్కువగా చైనా వృద్ధి గణాంకాలు వెలువడటంతో ఆసియా మార్కెట్లు ప్రతికూలంగా స్పందించినప్పటికీ మన మార్కెట్లు రాణించడం విశేషం. ముఖ్యంగా ఆర్థిక రంగ షేర్లలో కొనుగోళ్లు పెరిగాయి. హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లలో కొనుగోళ్లు సూచీలకు కలిసొచ్చాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ 19.700 ఎగువన ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 82.05గా ఉంది. ఉదయం 66,148 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 66,256 వద్ద గరిష్టం చూసిన సూచి చివరికి 529.03 పాయింట్ల లాభంతో 66,589.93 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 146.95 పాయింట్లు లాభాలతో 19,711.45 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో భారతీయ స్టేట్ బ్యాంకు, విప్రో, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు రాణించాయి. టాటా మోటార్స్ భారతీ ఎయిర్‌టెల్, టైటాన్, జెఎస్‌డబ్ల్యుస్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టాలు చవిచూసాయి. ఆటో మినహా మిగిలిన రంగాల్లో షేర్లు లాభాల్లోనే ముగిసాయి. ఏంజెల్‌వన్‌కు ఎన్ఎస్ఇ జరిమానా విధించింది. నిబంధనలు పాటించలేదని బ్రోకరేజి సంస్థ ఏంజెల్ వన్ లిమిటెడ్‌కు ఎన్ఎస్ఇ 1.67 కోట్ల జరిమానా విధించింది. ఆరునెలలపాటు అథరైజ్డ్ వ్యక్తులను నియ మించవద్దని సూచించింది. ఈ పరిణామంతో ఏంజెల్‌వన్ స్టాక్ ఇంట్రాడేలో ఏడుశాతం నష్టపోయింది. ప్రస్తుత వ్యాపారంపై ఈ జరిమానా ప్రభావం ఎక్కడా ఉండదని ఏంజెల్‌వన్ ప్రకటించింది.



## భారీగా తగ్గిన పెట్రోడీజిల్ విక్రయాలు!



**న్యూఢిల్లీ, జులై 17:** దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా ఈ నెలలో ఇప్పటి వరకు పెట్రోల్, డీజిల్ అమ్మకాలు గణనీయంగా క్షీణించాయని గణాంకాలు తెలిపాయి. జూన్ నెలలో మొదటి పక్షం రోజులతో పోలిస్తే ఈ నెలలో ప్రయాణాలకు డిమాండ్ తగ్గడం వల్ల ఇంధన విక్రయాలు కూడా దెబ్బతిన్నాయి. జులై 1 నుంచి 16వ తేదీల మధ్య రోజువారీ డీజిల్ అమ్మకాలు 19.7శాతం తగ్గి 29.6 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకున్నాయని గణాంకాలు వెల్లడించాయి. సాధారణంగా వర్షాకాలంలో వినియోగం పడిపోతుంది. వ్యవసాయ రంగం నుంచి కూడా గిరాకీ చాలా తక్కువగా ఉంటుంది. అయితే ఈ సారి ప్రైవేట్ రిఫైనరీ కంపెనీలు ప్రభుత్వ రంగ సంస్థల కంటే కొంత తక్కువకే ఇంధనాన్ని విక్రయిస్తుండడంతో డీజిల్ అమ్మకాలు ప్రభావితమయ్యాయి. ప్రభుత్వ రిటైలర్లు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం రోజువారీ పెట్రోల్ అమ్మకాలు 10.8శాతం క్షీణించి 12.6లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకున్నాయని డేటా పేర్కొంది. ఇక విమానాలకు వాడే జెట్ ఇంధనం డిమాండ్ 6.1శాతం పెరిగి 3,01,800 టన్నులకు చేరుకుంది.

# అంబానీకి రూ.70వేల కోట్ల రాబడి

**ముంబై, జులై 17:** ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ సామ్రాజ్యం తన పెట్టుబడిదారులకు భారీ పెట్టుబడి అవకాశాన్ని కల్పించింది. జులై 20న రిలయన్స్ ఇండస్ట్రీస్ రెండోసారి ఇండియన్ స్టాక్ ఎక్ఛేంజ్‌లో లిస్ట్ కానుండడంతో గతవారం రోజులుగా రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు భారీ ర్యాలీని నమోదు చేశాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్‌కు చెందిన ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆర్మ్ రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ జులై 20న డీమెర్జ్ చేయబడి ముంబై స్టాక్‌ఎక్ఛేంజీలో లిస్ట్ చేయబడుతోంది. రిలయన్స్ షేర్లను కలిగి ఉన్న పెట్టుబడిదారులందరికీ స్పిన్-ఆఫ్ కారణంగా రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 1:1 షేర్లు పొందుతారు. అంటే రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లను కలిగి ఉన్న ఇన్వెస్టర్లకు అదే సంఖ్యలో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు ఇవ్వబడతాయి. దాదాపుగా ఐపిఒ తరహా పెట్టుబడి అవకాశం కావడంతో రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి ప్రైవేట్ ఈక్విటీ ఇన్వెస్టర్ల వరకు రిలయన్స్ షేర్లలోకి భారీ మొత్తాలను కుమ్మరిస్తున్నారు. అంబానీల వ్యాపారంపై నమ్మకం ఉన్న చాలా మంది ఇన్వెస్టర్లు తమ సొమ్మును పెట్టుబడి పెట్టేందుకు అస్సలు వెనకాడడం లేదు. దీంతో ఒక్కసారిగా రిలయన్స్ షేర్లకు డిమాండ్ భారీగా పెరిగిపోయింది. ఈ కారణంగా గడచిన వారం 5రోజుల్లోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్ మార్కెట్ విలువ రూ.69,990.57 కోట్లు పెరిగి మొత్తం మార్కెట్ విలువ 18.53 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంది.



## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు లాభం రూ.12,370.38 కోట్లు

**ముంబై, జులై 17:** ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆకర్షణీయ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.12,3709.38 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే నికర లాభం 29.13శాతం పెరగడం విశేషం. గతేడాది రూ.9,579.11 కోట్ల నికర లాభాన్ని కంపెనీ ప్రకటించగా, మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.12,594.47 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. నికర వడ్డీ ఆదాయం రెండు శాతం పెరిగి రూ.23,599 కోట్లుగా నమోదుచేసింది. సమీక్షా త్రైమాసికంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆదాయం 62,021 కోట్ల రూపాయలకు పెరిగింది. గతేడాది ఆదాయం రూ.44,202 కోట్లు మాత్రమే. నిర్వహణ వ్యయాలు రూ.11,355 కోట్ల




నుంచి రూ.15,177 కోట్లకు పెరిగినట్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. గతేడాది 1.28 శాతంగా ఉన్న స్థూల నిరర్థక ఆస్తులు 1.17శాతానికి తగ్గినట్లు బ్యాంకు తెలిపింది. బ్యాంకు మొత్తం డిపాజిట్లు 19శాతం పెరిగి 19.13 లక్షల కోట్లకు చేరినట్లు వెల్లడించింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో హెచ్‌డిఎఫ్‌సి విలీనం అనంతరం వెలువడిన తొలి ఫలితాలు ఇవే కావడం విశేషం.

# వాణిజ్యం

## ఐపిఒకు ‘ఫ్లెయిర్’ పెన్నుల కంపెనీ !

**ముంబై, జులై 17:** ప్రముఖ పెన్నుల తయారీ సంస్థ ఫ్లెయిర్ రైటింగ్‌ఇండస్ట్రీస్ త్వరలో ఐపిఒకు రానుంది. ఈపబ్లిక్ ఆఫర్ ద్వారా కంపెనీ రూ.745 కోట్ల మేర నిధులను సమీకరించాలని భావిస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ప్రాథమిక పత్రాలను దాఖలు చేసింది. కంపెనీ అందచేసిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టర్ (డిఆర్‌హెచ్‌పి) ప్రకారం, ఐపిఒ మొత్తం రూ.365 కోట్ల వరకు ఈక్విటీ షేర్లను, ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ ఎంటిటిల నుంచి రూ.380 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. ప్రస్తుతం కంపెనీలో 100శాతం వాటాను ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ సంస్థలు కలిగి ఉన్నాయి. ఐపిఒ ద్వారా వచ్చే నిధులను కంపెనీ తన పెన్నుల తయారీ ప్లాంట్ ఏర్పాటుతో పాటు మూలధన అవసరాలకు, ఇతర కార్యక్రమాల కోసం ఉపయోగించుకున్నట్లు తెలిపింది. ఫ్లెయిర్ బ్రాండుతో దేశీయ మార్కెట్లో ఆదారణ కంపెనీ 45 యేళ్లుగా పెన్నుల తయారీ రంగంలో మొదటి మూడు సంస్థల్లో ఒకటిగా ఉంది. కంపెనీ పేన్నులతో పాటు స్టేషనరీ ఉత్పత్తులు, కాలిక్యులేటర్ సహా ఇతర రైటిన్ పరికరాలను తయారు చేస్తుంది. అలాగే గృహోపకరణాలు, స్టీల్ బాటిళ్ల తయారీలోనూ విస్తరించింది.

## ఆఫ్‌లైన్ సేల్స్‌పై షావోమీ ఫోకస్

**న్యూఢిల్లీ, జులై 17:** భారత్ మార్కెట్లో రిటైల్ ఔట్‌లెట్ల నుంచి అమ్మకాలను పెంచే దానిపై దృష్టిసారించనున్నట్లు చైనాకు చెందిన స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ షావోమీ ఇండియా వెల్లడించింది. తొలి నుంచి ఆన్‌లైన్ అమ్మకాల నుంచి గణనీయమైన వృద్ధిని సాధిస్తున్న షావోమీ కంపెనీ ఇక మీదట రిటైల్ ఔట్‌లెట్ల నుంచి అమ్మకాలను పెంచాలని భావిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా పెరుగుతున్న స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా ఉన్న భారత్‌లో 44 శాతం స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా జరుగుతున్నాయి. అయితే ఇటీవల శాంసంగ్ నుంచి పెరిగిన పోటీని తట్టుకునేందుకు షావోమీసంస్థ ఆన్‌లైన్ అమ్మకాలకే పరిమితం కాకుండా రిటైల్ ఔట్‌లెట్ల నుంచి వ్యాపారాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ఉంది. ఆఫ్‌లైన్ మార్కెట్లో తమ అమ్మకాలు ఆన్‌లైన్‌లో కంటే చాలా తక్కువగాఉన్నాయని షావోమీ ఇండియా హెడ్ తెలిపారు. ఆఫ్‌లైన్‌మార్కెట్లో ఇతరస్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు బలమైన పట్టు కలిగి ఉన్నాయి. ఈ యేడాది తమ మొత్తం అమ్మకాల్లో ఆఫ్‌లైన్ నుంచి కేవలం 34 శాతమే జరిగాయి. ప్రస్తుతం కంపెనీకి దేశవ్యాప్తంగా 18 వేల స్టోర్లున్నాయి. దీన్ని రానున్న రోజుల్లో గణనీయంగా విస్తరించే పనిలో ఉన్నామని పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14